# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

LGTV








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 191, | పేజీలు -12 | సోమవారం - 19 - మే - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


### ఉక్రెయిన్ తో యుద్ధం వేళ...

## రష్యా గోల్ ఏంటో చెప్పిన పుతిన్

ఉక్రెయిన్ యుద్ధానికి దారితీసిన మూల కారణాలను తొలగించడమే లక్ష్యమన్న పుతిన్



రష్యా భద్రతకు భరోసా కల్పిస్తామని ఉద్ఘాటన

మరోవైపు, ఉక్రెయిన్‌పై రికార్డు స్థాయిలో రష్యా డ్రోన్ల దాడి, ఒకరి మృతి

### గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు

## నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ ఓల్డ్ సిటీ గుల్జార్‌హౌజ్‌లో ఘోర అగ్ని ప్రమాదం

ప్రమాదంలో 17 మంది మృతి పట్ల సీఎం తీవ్ర విచారం



2లో

విచారణకు ఆదేశం, కారణాలపై ఆరా

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

## సుప్రీంను రాష్ట్రపతి ప్రశ్నించడాన్ని వ్యతిరేకించండి: స్టాలిన్

దీనిపై సమన్వయ, వ్యూహాత్మక న్యాయపోరాటం సాగించాలని 8 రాష్ట్రాల సీఎంలకు లేఖ



2లో

ఈ తీర్పును అస్థిరపరచడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నది

ఇందులో భాగంగానే రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకు ప్రశ్నలు సంధించింది




- చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్‌లో ఎగిసిపడ్డ మంటలు
- మంటల్లో చిక్కుకున్న నాలుగు కుటుంబాలు
- పాతబస్తీ ప్రమాదంపై మోదీ ఆరా.. బాధితులకు రెండు లక్షల పరిహారం
- సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..
- అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి

**(లోకల్ గైడ్):** హైదరాబాద్: నగరంలోని చార్మినార్ పరిధిలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చార్మినార్‌కు అత్యంత సమీపంలోని గుల్జార్ హౌస్ వద్ద ఉన్న ఓ జీ౦2 భవనంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 17 మంది మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంతో భవనంలో ఉన్న పలువురు ఊపిరి ఆడక స్పృహ కోల్పోయారు. దీంతో వారిని ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించారు. కొందరు ఘటనాస్థలంలో.. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మృతిచెందారు.

షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, పోలీసు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఉన్న మరికొందరిని బయటకు తీసుకొచ్చారు. 10 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. గుల్జార్ హౌస్ పరిసరాల్లో దట్టంగా పొగ కమ్ముకోవడంతో శ్వాస తీసుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

మృతుల్లో 8 మంది చిన్నారులే..

ప్రహ్లాద్ (70), మున్నీ (70), రాజేందర్ మోదీ (65), సుమిత్ర (60), హమేయ్(7), అభిషేక్ (31), శీతల్ (35), ప్రియాంశ్ (4), ఇరాజ్ (2), ఆరుషి (3), రిషభ్ (4), ప్రథమ్ (ఏడాదిన్నర), అనుయాన్ (3), వర్ష (35), పంకజ్ (36), రజినీ (32), ఇద్దు (4),




### సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..



అగ్ని ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 17 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబసభ్యులతో రేవంత్ ఫోన్‌లో మాట్లాడి ఓదార్చారు. మరోవైపు ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, అగ్నిమాపకశాఖ డీజీ నాగిరెడ్డి తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మిగతా.. 2లో

### భారత సైన్యానికి కీలక అధికారాలు

## అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

- త్రివిధ దళాలకు అత్యవసర ఆయుధ కొనుగోలు అధికారాల మంజూరు
- సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
- ఆయుధ నిల్వల భర్తీ, ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం
- పాక్‌తో ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ లో వ్యూహాత్మక విరామం నేపథ్యంలో ఈ నిర్ణయం
- 40 రోజుల్లో ఒప్పందాలు ఖరారు, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి



**(లోకల్ గైడ్):** ఢిల్లీ: పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ – ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు మిగతా.. 2లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన భేటీ

తన ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' ఆవిష్కరణకు ఆహ్వానం

హైదరాబాద్‌లో జరగనున్న తెలుగు పుస్తకావిష్కరణ కార్యక్రమం



ఇటీవలే ఢిల్లీలో హిందీ ఆత్మకథ 'జనతా కీ కహానీ, మేరీ ఆత్మకథా' విడుదల

## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు



ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న ప్రధాని మోదీ

మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటన

అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని వెల్లడి మిగతా.. 2లో

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన అత్యంత బాధాకరం

హైదరాబాద్ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి, పలువురికి గాయాలు

ఘటనపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తీవ్ర విచారం



సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన ఖర్గే

బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష మిగతా.. 2లో

### మంత్రివర్గ విస్తరణ

## ముహూర్తం ప్రకటన..!!

రేవంత్ ఏడాది పాలన పూర్తి చేసుకు న్న సమయంలోనే మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు

మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర

కొత్తగా అవకాశం ఇవ్వాల్సిన పేర్లు ఖరారు

ప్రస్తుత మంత్రివర్గంలో ఒకరిని తప్పించే అవకాశం

పలువురి శాఖల్లో మార్పులు



హైదరాబాద్: తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. రేవంత్ ఏడాది పాలన పూర్తి చేసుకు న్న సమయంలోనే మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరిగింది. అయితే, సమీకరణాలు.. ఎంపిక విషయంలో స్పష్టత లేకపోవటంతో వాయిదా పడింది. అప్పట్లోనే మంత్రులుగా పేర్లు ఖరారైనట్లు ప్రచారం సాగింది. ఇక, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర వేసింది. కొత్తగా అవకాశం ఇవ్వాల్సిన పేర్లను ఖరారు చేసింది. ప్రస్తుత మంత్రివర్గంలో ఒకరిని తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. పలువురి శాఖల్లో మాత్రం మార్పులు జరగనున్నాయి. మిగతా.. 2లో



## తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను: జగన్

- క్షీణించిన శాంతిభద్రతలకు ఈ ఘటనే నిదర్శనమన్న జగన్
- రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన
- పోలీసులపై అధికార పార్టీ నేతల తీవ్ర ఒత్తిడి: జగన్ ఆరోపణ
- ఫిర్యాదుదారులపైనే ఎదురు కేసులు బనాయిస్తున్నారన్న జగన్
- దాడి ఘటన నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ మిగతా.. 2లో

## ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే

# పుట్టాలని కోరుకుంటా

- కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవం
- హాజరైన సీఎం చంద్రబాబు
- కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శమని వెల్లడి
- 400 ఛానళ్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్ ఎదిగిందని కితాబు




**(లోకల్ గైడ్):** అమరావతి: ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్‌లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నాడు కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

రవిశంకర్ పట్టుదల ఆదర్శం

"తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్‌తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి కృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి మిగతా.. 2లో

## దేశానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం దక్కింది

మనదేశంపై పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టడానికి ఏర్పాటుచేసిన అఖిలపక్ష బృందంలో తనకు చోటు దక్కడం ఆనందంగా ఉంది

2లో



ఉగ్రవాదులను ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు, పౌరులకు నివాళులు అర్పించడానికి ఇదొక చిన్న మార్గం

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



## సుప్రీంను రాష్ట్రపతి ప్రశ్నించడాన్ని వ్యతిరేకించండి: స్టాలిన్

చెన్నై: బిల్లుల ఆమోదం విషయంలో తనకు, గవర్నర్లకు గడువు విధించడంపై సుప్రీంకోర్టుకు ప్రశ్నలు సంధిస్తూ రాష్ట్రపతి న్యాయ సలహా కోరడాన్ని వ్యతిరేకించాలని బీజేపీ యేతర రాష్ట్రాల సీఎంలను తమిళనాడు సీఎం స్టాలిన్ కోరారు. దీనిపై సమన్వయ, వ్యూహాత్మక న్యాయపోరాటం సాగించాలని 8 రాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు. తమ రాష్ట్ర గవర్నర్ బిల్లుల ఆమోదంపై జాప్యం చేసిన కేసులో సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు రాజ్యాంగ నైతికతతో వ్యవహరించాలన్నారు. ఈ తీర్పును అస్థిరపరచడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని, ఇందులో భాగంగానే రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకు ప్రశ్నలు సంధించిందన్నారు.

### గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు

## నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సహాయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించాలని, బాధితులకు అన్ని విధాలా అండగా నిలవాలని సూచించారు. కొందరు బాధితుల కుటుంబ సభ్యులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి, వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది చూపిన ధైర్యసాహసాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రాణాలకు తెగించి మంటల్లో చిక్కుకున్న సుమారు 40 మందిని వారు సురక్షితంగా కాపాడగలిగారని తెలిపారు. వారి సకాల స్పందన వల్ల మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అన్నారు. ప్రభుత్వం బాధితులందరికీ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

### ఉక్రెయిన్ తో యుద్ధం వేళ...

## రష్యా గోల్ ఏంటో చెప్పిన పుతిన్

రష్యా : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తమ గోల్ ఏంటో చెప్పారు. యుద్ధానికి దారితీసిన మూల కారణాలను పూర్తిగా తొలగించి, రష్యా భద్రతకు భరోసా కల్పించడమే తమ దేశ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రకటన వెలువడిన తరుణంలోనే రష్యా ఉక్రెయిన్‌పై రికార్డు స్థాయిలో డ్రోన్లతో విరుచుకుపడటం, ఈ దాడిలో ఒకరు మరణించడం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. రష్యా ప్రభుత్వ టెలివిజన్‌కు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ, ప్రస్తుత సంక్షోభానికి దారితీసిన మూలకారణాలను నిర్మూలించడం, శాశ్వత శాంతికి అనువైన పరిస్థితులు సృష్టించడం, అలాగే రష్యా భద్రతకు హామీ ఇవ్వడం మాస్కో యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఉక్రెయిన్‌లోని సుమారు 20 శాతం భూభాగాన్ని తమ నియంత్రణలో ఉంచుకున్న రష్యా బలగాలకు, ఈ లక్ష్యాలను సాధించడానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసిన సమయంలోనే, రష్యా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఉక్రెయిన్‌పై భారీ ఎత్తున డ్రోన్ల దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఒక మహిళ మృతి చెందిందని కీవ్ ప్రాంతీయ గవర్నర్ మైకోలా కలాష్నిక్ ధ్రువీకరించారు. ఉక్రెయిన్ వాయు రక్షణ విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, రష్యా "273 షాహెద్ అటాక్ డ్రోన్లు, వివిధ రకాల ఇమిటేటర్ డ్రోన్లను" ప్రయోగించింది. వీటిలో 88 డ్రోన్లను విజయవంతంగా అడ్డుకోగా, 128 డ్రోన్లు ఎలాంటి నష్టం కలిగించకుండానే లక్ష్యాలను చేరుకోలేకపోయాయని పేర్కొంది. ఇది మునుపెన్నడూ చూడని స్థాయిలో జరిగిన డ్రోన్ల దాడి అని, రష్యా ఉద్దేశపూర్వకంగా పౌరులనే లక్ష్యంగా చేసుకుంటోందని ఉక్రెయిన్ ఉప ప్రధాని యులియా స్విరిడెంకో ఆరోపించారు. మరోవైపు, రష్యా సైనిక అధికారులు మాత్రం ఆదివారం రాత్రి, ఉదయం సమయంలో తమ భూభాగంపైకి దూసుకొచ్చిన 25 ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డగించినట్లు ప్రకటించారు.

## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై

## స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

ఢిల్లీ: ఆదివారం ఉదయం చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో సంభవించిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురి కలిచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రధాని... క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని తెలిపారు. కాగా, గుల్జార్‌హౌస్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఇప్పటివరకు 17 మంది మృతిచెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు ఉన్నారు. ఉదయం భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. దీంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది కాపాడి యశోద (మలక్‌పేట), ఉస్మానియా, డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రులకు తరలించారు.

సీఎం చంద్రబాబు సంతాపం

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి... మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన అత్యంత బాధాకరం

హైదరాబాద్: చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో అగ్నిప్రమాద ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో పలువురు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డికి మల్లికార్జున ఖర్గే ఫోన్

సీఎం రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఫోన్ చేశారు. గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును సీఎం ఆయనకు వివరించారు. ఎప్పటికప్పుడు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఘటనాస్థలికి మంత్రులు వెళ్లినట్లు చెప్పారు. గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆసుపత్రులకు తరలించారు. విద్యుదాఘాతం వల్లే భవనంలో మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు.

### తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను: జగన్

అమరావతి: తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, దళితులు, బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "తిరుపతిలో ఇంజినీరింగ్ దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. చంద్రబాబు, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడంవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమేకాదు, ఫిర్యాదుదారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదునుకూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

### విజయనగరంలో విషాదం..

## కారులో ఊపిరి ఆడక నలుగురు చిన్నారుల మృతి

### సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత..

### లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి

విజయనగరం రూరల్: విజయనగరం కంటోన్మెంట్ పరిధిలోని ద్వారపూడి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కారు లాక్ పడటంలో అందులో చిక్కుకున్న నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. ఎంతసేపైనా తిరిగి రాలేదు. వారి తల్లిదండ్రులు వెతికినా కనిపించలేదు. చివరికి స్థానిక మహిళా మండలి కార్యాలయం వద్ద ఆగి ఉన్న కారులో నలుగురు చిన్నారుల మృతదేహాలను అక్కడున్నవారు గుర్తించారు. సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత.. లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను ఉదయ్ (8), చారుమతి (8), చరిష్మా (6), మనస్విగా గుర్తించారు.వీరిలో చారుమతి, చరిష్మా అక్కాచెల్లెళ్లు. ఒకేసారి నలుగురు పిల్లలు కన్నుమూయడంతో ద్వారపూడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతదేహాలను పట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు రోధించడం ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది.

# ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా

మొదటి పేజి తరువాయి



నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివృద్ధిలో విజన్ రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది... కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్‌కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్‌కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్, సబ్‌స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియోలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది. కంఠంనేని రవిశంకర్ అమరావతి రాజధానిపైనా సినిమా కూడా తీశారు. నాడు భయపెట్టే పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా న్యాయం, ధర్మం అమరావతికి అన్యాయం జరిగిందని చెప్పి సినిమా తీశారు. సెన్సార్ పేరుతో విడుదల కానివ్వకుండా చేస్తే యూట్యూబ్‌లో వదిలారు. 2000 మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలుపుతున్నాను. తెలుగు వన్ స్ఫూర్తి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను. నేను అరెస్టైన సమయంలో హైదరాబాద్‌లో మీరు పోరాడిన విధానం నా జీవితంలో మర్చిపోలేను. మనం మంచిపని చేస్తే ప్రజలు మర్చిపోతారు అని అంటుంటారు... కానీ ఏ విధంగా ప్రజలు స్పందిస్తారనేది అరెస్టు సమయంలో చూశాను. ఆగస్టు సంక్షోభం వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా సీఎం పదవి నుంచి దించేశారు. ఆ సమయంలో ఈనాడు దినపత్రిక చూపిన చొరవతో 30 రోజుల్లోనే తిరిగి ఎన్టీఆర్ మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పీ4 ద్వారా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కింద స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే మనతో సమానంగా పైకి వస్తారు. ఎన్టీఆర్ కూడా సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన ఆత్మవిశ్వాసంతో పైకొచ్చారు. మళ్లీ ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు రారు..ఆయనతో పోల్చుకోవాలంటే మళ్లీ ఆయనే జన్మించాలి.

అగ్రభాగాన తెలుగువారే ఉంటారు

1995-96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు..కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు...స్మార్ట్‌గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను...ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం..ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది

క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్‌ను అప్పట్లో అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అదృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.

వ్యక్తిత్వ హననంతో సమాజానికి హాని

ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసరం. ఎన్జీవో, మీడియాకు విశ్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.




మొదటి పేజి తరువాయి

### అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి

అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగిందని చెప్పారు. సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. చిన్న ప్రమాదమే అయినా.. ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు. అగ్నిమాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన పరికరాలు, శిక్షణ అందించాల్సి ఉందని చెప్పారు. అగ్నిమాపక శాఖ సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు కేంద్రం తరఫున సాయం అందిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### పాతబస్తీ అగ్నిప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

పాతబస్తీ అగ్నిప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటన అత్యంత బాధాకారం. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్ జగన్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. చార్మినార్ గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 6.15గంటలకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎనిమిది మంది చిన్నారులతో సహా మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో పలువురు వేసవి సెలవుల కోసం ఇక్కడికి వచ్చినట్లు సమాచారం మరోవైపు, ప్రమాదంపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాల్ని వివరించారు. ప్రమాదం జరిగిన బిల్డింగ్ ఎంట్రన్స్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. ఇటీవల ఇంటిని చెక్క ప్యానెళ్లను ఏర్పాటు చేశారు. షార్ట్‌సర్క్యూట్ వల్ల చెలరేగిన మంటలకు చెక్క మొత్తం కాలి మంటలు వ్యాపించాయి. భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగిందని నాగిరెడ్డి తెలిపారు.

### భారత సైన్యానికి కీలక అధికారాలు

## అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి



కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లఢఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్‌లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది. ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్కైస్ట్రైకర్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్సాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్‌టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్‌ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్‌తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



హైదరాబాద్: హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా, త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన ఆత్మకథ తెలుగు అనువాదం 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా దత్తాత్రేయ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. సీనియర్ రాజకీయ నాయకుడైన బండారు దత్తాత్రేయ తన రాజకీయ, వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలను వివరిస్తూ ఈ ఆత్మకథను రచించారు. ఈ పుస్తకం ఇప్పటికే హిందీలో 'జనతా కీ కహానీ, మేరీ ఆత్మకథా' పేరుతో విడుదలైంది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఈ హిందీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇప్పుడు తెలుగు పాఠకుల కోసం 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దీనిని తీసుకువస్తున్నారు. హైదరాబాద్‌లో జరగబోయే ఈ తెలుగు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ స్వయంగా కలిసి ఆహ్వానించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## మంత్రివర్గ విస్తరణ ముహూర్తం ప్రకటన..!!

మొదటి పేజి తరువాయి



టీపీసీసీ చీఫ్ వెల్లడి

మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని స్పష్టం చేసారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

టీపీసీసీ కొత్త కార్యవర్గం

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరిం చారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇక, మంత్రివర్గ విస్తరణ పైన హైకమాండ్ వద్ద ఇప్పటికే చర్చలు జరిగాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు పైన రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. కాగా, రాజగోపాల్ తో పాటుగా వివేక్ కు పార్టీలో చేరే సమయంలోనే హామీ ఇచ్చిన విషయాన్నినేతలు గుర్తు చేసారు.

వారికి చాన్స్

నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి పేరు ఖాయంగా కనిపిస్తోంది.అదిలాబాద్ నుంచి గడ్డం వినోద్ కు మంత్రి పదవి ఇస్తారనే ప్రచారం సాగుతోంది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సైతం మంత్రి పదవి పైన ఆశలు పెట్టుకున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండటంతో.. రాజ గోపాల్ కు ఇప్పడే ఛాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి. రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలో ఒకరికి మంత్రి పదవి ఖాయమని చెబుతున్నారు. ముదిరాజ్ వర్గానికి మంత్ రివర్గంలో అవకాశం ఇస్తే మహబూబ్ నగర్ కు చెందిన శ్రీహరి పేరు రేసులో ఉంది. ఇక..సీఎం వద్ద పలు కీలక శాఖలు ఉన్నాయి. విద్య, హోం, గనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. దీంతో..కొత్తగా వచ్చే వారికి ఈ శాఖలు కేటాయిస్తారనే అంచనాలు ఉన్నా...ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొందరి శాఖల సర్దుబాటు ఉంటుందనే వాదన కాంగ్రెస్ నేతల్లో వినిపిస్తోంది.

## దేశానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం దక్కింది

దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి వచ్చిన అరుదైన అవకాశంగా, గౌరవంగా భావిస్తున్నా

రాజమహేంద్రవరం: ఉగ్రవాదులకు అండగా నిలబడుతూ భారత్‌పై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ కుతంత్రాలను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన బృందాల్లో ఏపీ భాజపా అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరికి చోటు కల్పించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచదేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 33 దేశాల రాజధానులకు వెళ్లేందుకు వివిధ పార్టీలకు చెందిన మొత్తం 59 మందితో ఏడు అఖిలపక్ష బృందాలను కేంద్రం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా యుకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించే ఎనిమిది మంది సభ్యుల బృందంలో ఎంపీ పురందేశ్వరి ఉన్నారు. ఈ బృందానికి భాజపా సీనియర్ నేత, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నాయకత్వం వహిస్తారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం, అందుకు ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్', పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదం గురించి వారు వివరిస్తారు. అనేక సంవత్సరాలుగా భారతదేశాన్ని దెబ్బతీసేందుకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్ బుద్ధిని ప్రపంచం ముందు బయటపెట్టడానికి, మనదేశంపై పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టడానికి ఏర్పాటుచేసిన అఖిలపక్ష బృందంలో తనకు చోటు దక్కడం ఆనందంగా ఉందని ఎంపీ పురందేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగ్రవాదులను ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు, పౌరులకు నివాళులు అర్పించడానికి ఇదొక చిన్న మార్గమని ఆమె పేర్కొన్నారు. దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి వచ్చిన అరుదైన అవకాశంగా, గౌరవంగా భావిస్తున్నానని ఆమె చెప్పారు.

## మిర్చి కల్లాల యజమాన్యంపై చర్యలు తీసుకోండి

- ఏనుమాముల సిఐ కి నాయకుల వినతి



వరంగల్ **(లోకల్ గైడ్ ) :** మిర్చి కల్లాల వద్ద తొడిమెలను తగులబెడుతూ ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్న మిర్చి కొల్లాల యజమాన్యంపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం ఏనుమాముల సీఐ రాఘవేందర్ ను కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ మిర్చి కల్లాల యజమాన్యం కూలీలతో తొడిమెలు తీయించుకున్న అనంతరం అట్టి తొడిమెలను కల్లాల వద్ద తగలబెట్టడం వల్ల ప్రజలు శ్వాసకోశ, దగ్గు దమ్ము టీవీ, ఆస్తమా వ్యాధులతో పాటు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇట్టి సమస్యపై తాము గతంలో అనేకసార్లు మున్సిపల్, వ్యవసాయ మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇటీవల లాలా ట్రేడర్స్ వారు మిర్చి తోడిమెలను తగలబెట్టడం వల్ల భారీ ఎత్తున మంటలు లేవడంతో తాము పోలీసుల సహకారంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చామన్నారు. అయినప్పటికీ ఫైర్ ఇంజన్ కు మంటలు అదుపు కాకపోవడంతో జెసిబి డోజర్ లతో సుమారు మూడు గంటల పటు ఫైర్ సిబ్బంది పోలీసులు తాము అతి కష్టం మీద మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఇట్టి సమస్యపై తాము మిర్చి కల్లాల యాజమాన్యాన్ని అడుగగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పకుండానే బెదిరింపు ధోరణికి పాల్పడుతుండడంతో తాము ఏనుమాముల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. తమ ఫిర్యాదుపై స్పందించిన సీఐ రాఘవేందర్ మిర్చి కల్లాల యజమాని పిలిపించి మాట్లాడడంతో పాటు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముడుసు నరసింహ, ఈర్ల రాజేందర్, మచ్చర్ల స్టాలిన్, పిట్ట నగేష్, ల్యాగల బిక్షపతి, ఓర్సు అంజయ్య, ఉబిది సారంగం, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజ్ కి డెడ్ బాడీని ఫ్రీగా ఇచ్చారు నీలోఫర్ సూపరిండెండెంట్ డాక్టర్ రవికుమార్



ఇలా అన్నారు హైదరాబాద్ (లోకల్ గైడ్)మే 18: నాకంటే ముందు మా ప్రొఫెసర్ డాక్టర్ విక్రమ్జీత్ సింగ్ వాసు (అండ్ ఆయన ఫ్యామిలీ ఉపేందర్ కౌర్) నీలోఫర్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ గా పని చేశారు ఆయన మామ మరణించినారు ఆయన మామ డెడ్ బాడీని ఉస్మానియా మెడికల్ కాలేజీ ఏనాటి మీ డిపార్ట్మెంట్కు వైద్య విద్యార్థుల కొరకు వాళ్ళ చదువుల కోసం ఫ్రీగా ఇచ్చేశారు

## పాత బస్తిని సందర్శించిన శాసనమండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి



హైదరాబాద్(లోకల్ గైడ్) మే 18: హైదరాబాద్? పాత బస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు . మృతులలో చిన్న పిల్లలు, మహిళలు ఉండటం చాలా బాధాకరమని అన్నారు . గాయాలైన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆయన సూచించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆయన ప్రార్థించారు.

## మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుల్జర్ హౌస్ లో ఎగిసి పడుతున్న మంటలు



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 18: హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం.. 9 మంది మృతి.. మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుల్జార్ హౌస్ లో ఎగిసిపడుతున్న మంటలు.. మంటల్లో చిక్కుకున్న వారిని రెస్క్యూ చేసి కాపాడిన ఫైర్ సిబ్బంది..ఘటనా స్థలంలో ముగ్గురు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరుగురు మృతి.. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులు.. మరో ఇద్దరి పరిస్థితి విషమం.. మృతులు అభిషేక్ మోడీ (30), ఆరుషి జైన్ (17), హర్షాలీ గుప్తా (7), శీతల్ జైన్ (37), రాజేందర్ కుమార్ (67), సుమిత్ర (65), మున్నీబాయ్ (72), ఇరాజ్ (2).. మూడు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు.. ఘటనాస్థలిని పరిశీలించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి..

# రియల్.. ఢమాల్....!



- పడిపోయిన రియల్ ఎస్టేట్
- ఏడాదిగా నిలిచిన భూముల కొనుగోలు, అమ్మకాలు
- రిజిస్ట్రేషన్ శాఖకు భారీగా తగ్గిన ఆదాయం
- ఏడాది కాలంగా తగ్గిన ప్లాట్లు. అపార్ట్మెంట్ల అమ్మకాలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం డమాల్



లోకల్ గైడ్ మెదక్ తెలంగాణ రాష్ట్రంలో భూముల క్రయ విక్రయాలు తగ్గడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఢమాల్ అయింది. సంవత్సరం కాలంగా ప్లాట్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాల అమ్మకాలు తగ్గడంతో ఎక్కువగా రిజిస్ట్రేషన్లు కావడం లేదు. ఒకేసారి రియల్ ఎస్టేట్ పడిపోవడంతో స్థలాలు కొనేందుకు ఎక్కువ మంది ముందుకు రావడం లేదు. అపార్ట్మెంట్ల నుంచి ఇళ్ల వరకు అమ్మకాలు జరగడం లేదు. వెంచర్లు వేసినా కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ రియల్ ఎస్టేట్ పై గత కొన్నేళ్లుగా పెట్టుబడులు పెట్టిన వారు ఒకేసారి తగ్గిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్లాట్ల అమ్మకాలు జరగక ఇబ్బందులు పడుతున్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడం వల్ల స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై ఆ ప్రభావం ఎక్కువగా పడింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది గణనీయంగా పడిపోయింది. ప్రభుత్వం గత సంవత్సరం కంటే 10 శాతం పెంచి టార్గెట్ ఇవ్వడంతో అధికారులు రిజిస్ట్రేషన్లపై దృష్టిపెట్టి పనిచేస్తు న్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా పడిపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో భూముల క్రయ విక్రయాలు తగ్గడంతో రియల్ ఎస్టే ట్ వ్యాపారం ఢమాల్ అయింది. సంవ త్సరం కాలంగా ప్లాట్లు,



ఇళ్లు ఇళ్ల స్థలాల అమ్మకాలు తగ్గడంతో ఎక్కువగా రిజిస్ట్రే షన్లు కావడం లేదు. ఒకేసారి రియల్ ఎస్టేట్ పడిపోవడంతో స్థలాలు కొనేందు కు ఎక్కువ మంది ముందుకు రావడం లేదు. ఆపార్ట్ మెంట్ల నుంచి ఇళ్ల వరకు అమ్మకాలు జరగడం లేదు. వెంచర్లు వేసి నా కొనేందుకు ఎవరూ ముందుకు రావ డం లేదు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఎక్కు వ రియల్ ఎస్టేట్ పై గత కొన్నేళ్లుగా పెట్టు బదులు పెట్టిన వారు ఒకేసారి తగ్గి పోవడంతో ఆందోళన చెందు తున్నారు. ప్లాట్ల అమ్మకాలు జరగక ఇబ్బందులు. పడుతున్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడం వల్ల స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై ప్రభావం ఎక్కువగా పడింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం గణనీయంగా పడిపోయింది.. ప్రభు త్వం గత సంవత్సరం కంటే 10 శాతం పెంచి టార్గెట్ ఇవ్వడంతో అధికారులు రిజిస్ట్రేషన్లపై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా పడిపోయింది.

### ఏడాదిగా నిలిచిన క్రయవిక్రయాలు

తెలంగాణ ప్రతి జిల్లాలలో గడిచిన సంవత్సరం కాలంగా ఇళ్లస్థలాలు, ఓపెన్ ప్లాట్లు ఎక్కు వగా అమ్మకాలు జరగడం లేదు. ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీ లతో పాటు మండల పరిదిలో రియల్ ఎస్టేట్, జిల్లా పరిధిలో ఆపార్ట్మెంట్ల నిర్మా ణం కూడా పెరిగింది. ఓపెన్ ప్లాట్లతో పాటు ఆపార్ట్ మెంట్ల కొనుగోలుకు ఎక్కు మంది మొగ్గు చూపక పోవడం వల్ల అమ్మకాలు జరగడం లేదు. రెండు సంవ త్సరాల కిందతో పోలిస్తే క్రయ విక్ర యాలుభారీగా నిలిచిపోయాయి. ఓపెన్ ప్లాట్లతో పాటు ఆపార్ట్మెంట్ల అమ్మకాలు తగ్గడం వల్ల ఆ ప్రభావం. రిజిస్ట్రేషన్లపై పడింది. గతంలో వెంచర్లు చేసిన ఆపా ర్మెంట్ల నిర్మాణం చేపట్టిన మొదలు పెట్టినప్పటి నుంచి అమ్మకాలు జరిగేవి, కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తు న్నారు. బఫర్ జోన్, నాలా కన్వర్షన్తో పాటు ఇతర అంశాలు పరిశీలించిన మీద టనే కొనుగోలు చేస్తు న్నారు. గతంలో వెంచర్లు చేసిన వారు నాలా కన్వర్షన్లు చేయకపోవడం చెరువు శివాల్లో వెంచర్లు చేసిన కొనుగోలు చేశారు. ప్రస్తుతం కూల గొట్టే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది ముందుకు రావడంలేదు. రిజిస్ట్రే షన్లు తగ్గడం వల్లనే ఆ శాఖకు భారీగా ఈ సంవత్సరం ఆదాయం తగ్గిపోయింది.

### గజాల చొప్పున అమ్మకం..

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. వీటిపై పెట్టుబడి పెట్టిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సంవ త్సరం కాలంగా మాత్రం క్రయ విక్ర యాలు పెరగడం లేదు. ఇండిపెండెంట్ల ఇళ్ల అమ్మకాలు కూడా తగ్గాయి ఇండిపెం డెంట్ ఇళ్లు, అపార్ట్మెంట్ నిర్మాణం చేస్తు న్న బిల్డర్లు బ్యాంక్ రుణాలు ఇంక్ రుణాలు ఇప్పిస్తున్న కొనుగోలు చేసేందుకు మాత్రం ఎక్కువ నుంది ముందుకు రావడం లేదు. ఉమ్మ డి జిల్లా పరిధిలో హైడ్రా ఎఫెక్ట్ కూడా కనిపిస్తుంది. హైదరాబాద్ బహుళ అంత స్తుల భవనాలను కూడా కూల్చివేస్తుం డటంతో అన్ని పరిశీలించిన తర్వాతనే రియల్ ఎస్టేట్ వ్యాపారం వ సాగింది. పెద్ద ఎత్తు కొనుగోళ్ళు జరగడం వా సాటిగా మారింది.

### జనాల్లో ఆర్థిక మాంద్యం

రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్థితి ఒక్క జిల్లాలలో గ్రామీణ ప్రాంతాల్లో ఎకరాల కొద్ది భూములను విక్రయిస్తూ వచ్చిన వారం దరూ గడిచిన పదేళ్ళ కాలంలో ఒక్కసా రిగా రూట్ మార్చారు. వ్యవసాయ భూ ములను గుంటలుగా.. గజాలుగా మారీ ర్చి వ్యవసాయ భూములను అమ్మకానికి పెట్టారు. అయినా కూడా విపరీతమైన డిమాండ్ పెరిగింది. పట్టణాలకు దూరం గా ఉండే ప్రాంతాల్లో పది గుంటల స్థలా ల చొప్పున ప్లాట్లుగా మార్చి పాం ల్యాండ్.. రిసార్ట్స్ పేరిట విక్రయాలు జరి పారు. ఏదో రకంగా భూములను కొనడం.. అమ్మడం అనేది ఒక నిరంతర ప్రక్రియగా మారింది. స్థలాలు కొనడం.. తిరిగి అమ్మడం.. ఇలా చేతులు మారు తూ ధరలు ఒకటికి నాలుగింతలు పెరిగినా కొనుగోలు చేసే వారు వెనుకడ కపోవడం గమనార్హం. మెదక్ జిల్లా కేంద్రం పరిసరాల్లో ఎక్కడ చూసినా గుంట స్థలం 10 లక్షల రూపాయలకు పైనే ఉండటం పరిస్థితికి అద్దం పడు తోంది. గడిచిన ఐదారేళ్ళు జిల్లాలో రియ సారిగా మారిపోయింది. ప్రజల్లో కొను గోలు శక్తి పడి పోయింది. ప్లాట్లు, సాగు భూములు కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్లాట్లు అమ్మకానికి పదుల సంఖ్య లో ఉంటుంటే కొనుగోలు చేసే వారు ఒకరిద్దరు కూడా ముందుకు రాక పోవడం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడు తోంది. అత్యవసరాల కోసం ప్లాట్లు అమ్ముకుందామని ముందుకు వచ్చినా కొనుగోలు చేసేందుకు ఎవరూ రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో చుక్కనీళ్లు రాక ఎడారిని తలపించిన భూములకు రైతు బంధు, పుష్కలంగా నీళ్లు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో రైతులు సం టలు బాగా పండించారు. గతంలో ని త్యంవందకుపైగా డాక్యుమెంట్లు వచ్చిన రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సిబ్బంది. ఖాళీగా ఉంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం మీద ఆధారపడి జీవనం సాగి స్తున్న వేలాది మంది ఏజెంట్లకు ఉపాధి కరువైంది. ఆయా కుటుంబాలు ఆర్థికం గా చిన్నాభిన్నమయ్యాయి. భూములు, స్థలాలు ఉన్న వారు కేవలం తాకట్టు పెట్టు కోవడానికి తప్ప మరెందుకు అవి పనికి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నా రు. మార్కెట్ కు పూర్వ వైభవం వస్తే రాష్ట్రంలో జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో అన్ని రంగాలు గతంలో మాదిరిగా పుంజుకోవని అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు.

## తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేకపై పంచాయతీరాజ్ మంత్రి సీతక్క స్పందన.

**తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కను కోరిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి.**



నల్లగొండ. లోకల్ గైడ్. : తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లోను వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేకపై తెలంగాణ పంచాయతీరాజ్ మంత్రి సీతక్క స్పందించి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కకు పలుసార్లు విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు. ఆదివారం మునగాల మండలం కలకోవ లో నిర్వహించిన సంఘం మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి తెలంగాణలో 30 లక్షల మంది వికలాంగులు పడుతున్న బాధలు కనిపించకుండా పోవడం బాధాకరమని అన్నారు.తెలంగాణ వికలాంగులు పడుతున్న బాధలు చూసి తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించి వికలాంగులకు పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డికి లేఖ రాయడంతోనే తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు పట్టించుకోని అసమర్థ ముఖ్యమంత్రిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రకు ఎక్కాడని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు రాసిన లేఖను చూసైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని కాంగ్రెస్ పార్టీ ఏ ఐ సి సి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించాలని, రాష్ట్రంలో వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయని ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మునగాల మండలం సంఘం అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు ,సంఘం సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ సంఘ మహిళా నాయకురాలు పాల బిందెల శ్వేత, తూర్పాటి చిన్న వెంకన్న, పెద్ద వెంకన్న, భువనగిరి భద్రయ్య, బండారు నాగరాజు ,మద్దెల గోపయ్య తదితరులు పాల్గొన్నారు

## అరణ్యాలపై గొడ్డలి కాటు మానవాళి భవితకు పూడ్చలేని వేటు.

**33% విస్తీర్ణంలో అడవుల కోసం కృషి జరగడం లేదంటే అతిశయోక్తి కాదు.**

**ప్రజా సమూహం తో పాటు పాలకులు కూడా తగిన శ్రద్ధ తీసుకోవాలి.**

**అశ్రద్ధ బారెడు అభివృద్ధి మూరడు. - వడ్డేపల్లి మల్లేశం 9014206412**

**(లోకల్ గైడ్ ) :**మానవాలి భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే క్రమములో కూడా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం, దొంగ చాటుగా అడవుల నరికివేతకు పరోక్షంగా ప్రోత్సహించడం, 33 శాతం విస్తీర్ణంలో అడవుల ర్యాంకును చేరుకోవడానికి దశాబ్దాలు పట్టడం నిజంగా ఆందోళనకరం కాదు అది పాలకుల యొక్క అశ్రద్ధ.. అందుకే ఆశ బారెడు ఉంటె అభివృద్ధి మూరెడు తోనే సరిపెట్టుకోవాల్సి వస్తున్నది .వాస్తవంగా పచ్చదనముతో కూడుకున్న అడవులు శీతోష్ణ స్థితిగతులను క్రమబద్ధీకరించడమే కాకుండా జల ప్రవాహాల ఉధృతిని నియంత్రించడంతోపాటు వాతావరణ మార్పుల వలన కలిగే దుష్పరిణామాలను కట్టడి చేయడంలో ఎంతో తోడ్పడతాయి. 2021 సంవత్సరంతో పోల్చుకున్నప్పుడు20 24 సంవత్సరా0తం వరకు అటవీ విస్తీర్ణం %శ్రీ% 1445 చదరపు కిలోమీటర్ల పెరిగినట్లు తెలుస్తూ ఉంటే మొత్తం విస్తీర్ణంలో అటవీ శాతం 25.17 గా నమోదైనట్టు తెలుస్తున్నది. 33 శాతం విస్తీర్ణం లో అడవులు ఉండాలనే అటవీ విధాన%శీ% మేరకు ఇంకా 8 శాతం తక్కువనే ఉంటే దశాబ్దాలు గడిచిన ఆ ర్యాంకును చేరుకోకపోవడం నిజంగా సిగ్గుచేటు అనిపిస్తున్నది. దీనికి పాలకులతో పాటు ప్రజలకు కూడా బాధ్యత ఉన్నదనడంలో సందేహం లేదు కూడా. అయితే ఒకవైపు వనాల యొక్క విధ్వంసం కొనసాగుతూ ఉన్నప్పటికీ అటవీ విస్తీర్ణం కొద్దో గొప్పో పెరిగినట్లుగా ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి అంటే ఇందులో ఏదో మతలకు ఉండి ఉంటుంది.అంటే అసలైన అరణ్యాల కంటే బయటి పచ్చదనం ఎక్కువగా నమోదు కావడం అరణ్యాల ఉధృతికి ప్రమాణం కాదు. ఇటీవల తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలలో అటవీస్తీర్ణం క్రమంగా తగ్గిపోతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి మరొకవైపు జీవవైవిద్యానికి ఆనవాళ్ళు అయిన పశ్చిమ కనుమలు ఈశాన్య భారతంలోని అడవులు క్రమంగా కనుమరుగవుతూ ఉంటే తుఫాన్లు వరదల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు ప్రజల జీవన ఉపాధికి కీలకమైన మడ అడవులు కూడా నాశనం కావడం మరింత ఆందోళన కలిగించే అంశం.

కొన్ని గణాంకాలను పరిశీలిస్తే :

లిలిలిలు-లిలిలిలిలిప్రపంచవ్యాప్తంగా నిర్దేశించినటువంటి 33 శాతం విస్తీర్ణంలో అడవులు ఉండాలి అనే నిబంధన భారతదేశంలో చేరుకోకపోవడంతో అనేక రకాలైనటువంటి దుష్పరిణామాలు సంభవిస్తున్నట్లు పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలు, ఆనకట్టలు, రహదారుల నిర్మాణం, రైల్వే లైన్లు, గ నుల తవ్వకాలు, విమానాశ్రయాల వంటి నిర్మాణ రంగాల కోసం అటవీ భూముల మళ్లింపు పెద్ద ఎత్తున జరుగుతుండడంతో అనివార్యంగా దట్టమైన అడవుల పైన గొడ్డలి వేటు తప్పడం లేదు. ఈ రకంగానే గత15 సంవత్సరాలలో గనుక పరిశీలిస్తే 3 లక్షల హెక్టాలలో అడవులు అదృశ్యమైనట్టుగా తెలుస్తున్నది. అభివృద్ధి ఒకవైపు అవసరమే కానీ అడవుల విస్తీర్ణాన్ని అడ్డుకోవడం కూడా సరైనది కాదు అంటే ఈ సంఘర్షణను నివారించడానికి సమతుల్యతను పాటించాల్సిన అవసరం ఎంతగానో ఉన్నది. అయితే ఇటీవలి కాలంలో సామాజిక అడవులు లేదా ఇతరత్రా కృత్రిమంగా పెంచుతున్నటువంటి తోటలను ,వనాలను అడవుల స్థానంలో లెక్కించడం పైన అటవీ నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. దట్టమైనటువంటి అడవులు మాత్రమే 33 శాతానికి ప్రాతిపదిక కానీ కృత్రిమంగా పెంచే తోటలు చెట్లు వనాలు దానికి సరిపోవని తేలిపోతున్నది. మరొకవైపు దట్టమైనటువంటి అడవుల స్థానంలో ప్రత్యామ్నాయంగా వనాల పెంపకానికి ఉద్దేశించినటువంటి కంపా నిధుల విడుదల లో కూడా తీవ్ర జాప్యం జరుగుతున్న కారణంగా దట్టమైన కృత్రిమ అడవులను సా కారం చేసుకోవడం మరి ఆలస్యం అవుతున్నది. ఇది కూడా 33 శాతం చేరుకోలేకపోవడానికి ప్రధాన కారణం.అరణ్యాలు పలుచబడి తమ ఉనికికి ప్రశ్నార్థకమైన సందర్భంలో ఇటీవలి కాలంలో వన్యప్రాణులు ముఖ్యంగా కోతులు ,కొండెంగలు ఇతర పక్షులు, పశువులు మృగాలు కూడా తరచుగా జనావాసాలలోకి రావడం వలన ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒక అంచనా ప్రకారం గా దేశవ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో అటవీ జంతువుల దాడులలో దాదాపుగా 500 మందికి పైగా అభాగ్యులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది. ఇది కూడా అడవులను రక్షించడంలో మన వైఫల్యానికి ప్రతీకారమని చెప్పుకోవచ్చు. మరొకవైపు వన్యప్రాణులు క్రూర మృగాలు, ఇతర జంతువులు పశుపక్షాదుల కారణంగా కూడా పండించిన పంటలకు భారీగా నష్టం వాటిలినట్టు తెలుస్తుంది. ఈ పరిస్థితులలో అడవులను దట్టమైన స్థాయిలో పెరగనివ్వాలి, వాటి ఉధృతికి మనము చేతనైన సాయం చేయాలి, అది మన మానవాళి కనీసమైన బాధ్యత. ఇక పాలకులు కూడా అంతే స్థాయిలో ప్రణాళికలు రచించడంతోపాటు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వ భూములలో కృత్రిమ దట్టమైన అడవులను పెంచడానికి ప్రణాళికలు రచించాల్సిన అవసరం ఉంది . ఇప్పటికే వాహనాలతో పాటు ఇతర పరిశ్రమలు వ్యర్థ పదార్థాలను వెదజల్లుతున్నటువంటి సంస్థల కారణంగా కర్బన ఉద్గారాలతో వాతావరణం విధ్వంసమై ఎండలు మండిపోతు కుండపోత వర్షాలతో మరొకవైపు వికృత పద్ధతిలో అతి శీతల గాలులతో ప్రజలు జీవించడం గగనం అవుతున్నది. మరొకవైపు ఈ దుస్థితి వర్షాభావ పరిస్థితులతో పాటు కరువు కాటకాలకు కారణమవుతున్న సందర్భాలను కూడా గమనించాలి. కారణాలు ఏమైనా ప్రకృతిని మానవుడు తన వశం చేసుకోవడానికి చూపుతున్న అత్యాశ కారణంగా రాబోయే కాలంలో ప్రకృతి వైపరీత్యాలు మరిన్ని పెరిగే ప్రమాదం ఉన్నది. తద్వారా మానవాళి భవిష్యత్తు ఆగవ్య గోచరము కాకముందే అడవుల శాతాన్ని గణనీయంగా పెంచుకోవడం పైన దృష్టి సారించడంతోపాటు ఎక్కడికక్కడ కృత్రిమ వనాలను కూడా పెంచుకోవాలి. ఆ వైపుగా ప్రజలకు వ్యవసాయదారులకు భూమి ఉన్న వాళ్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలి ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములలో పెద్ద ఎత్తున అడవులను పెంచడానికి తగిన చర్యలు చేపట్టి కొందరికి ఉపాధి కల్పించవచ్చు కూడా .అడవుల ప్రాధాన్యత పైన ప్రభుత్వం తనను తాను చైతన్య పరచుకోవడంతోపాటు ప్రజలను చైతన్యం చేయాలి ఇది ఒక ఉద్యమంలా సాగాల్సినటువంటి అవసరం కూడా ఉన్నది. మరొకవైపు అడవుల నరికివేత తగ్గించాలంటే పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచుకోవడం, చెట్లకు ప్రత్యామ్నాయమైనటువంటి సౌకర్యాలను వీలైన మేరకు కల్పించుకోవడం వంటి చర్యలతో మానవాళి భవితపైన గొడ్డలి వేటు పడకుండా కాపాడుకునే అవకాశం ఉన్నది. అంతిమంగా అది పాలకుల యొక్క నిబద్ధత నిజాయితీ పైన ఆధారపడి ఉంది అనడంలో అతిశయోక్తి లేదు .

(ఈ వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు అరసం రాష్ట్ర కమిటీ సభ్యులు (చౌటపల్లి )హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ )



వడ్డేపల్లి మల్లేశం 9014206412
29...04...2025

## మండల మహిళా సమైక్య అటెండర్స్ కు వేతనాలు పెంచాలి



**(లోకల్ గైడ్ ) :** మండల మహిళా సమైక్య లో అటెండర్స్ గా 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం 18వేలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల మహిళా సమైక్య అటెండర్స్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు పులకరం నారాయణ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల మహిళ సమైక్య లు ఏర్పడిన నాటి నుండి 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనేక రకాల పనులు చేస్తున్నారు. జిల్లాలో అటెండర్స్ కి 2వేలు నుండి 6వేలు వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఈ వేతనాలు సరిపోక వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న వీరికి గుర్తింపు కార్డులు, పిఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా,యూనిఫాం, క్యాజువల్ సెలవులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే వీరి వేతనాలు పెంచే విధంగా ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల అటెండర్స్ అందరూ పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కూరెళ్ల యాదగిరి, జిల్లా నాయకులు ఉల్లెందుల సైదులు,గుండు సైదమ్మ, బి మణమ్మ,పి మణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా జిల్లా యంత్రాంగం

**జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): జిల్లా యంత్రాంగమంతా రైతులకు అండగా ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని తొర్రూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, లతో కలిసి (ప్రెస్ మీట్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ మూడింతల దిగుబడి పెరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని, కానీ రైతులు కొంత మంది స్వార్థపరుల, వ్యక్తిగత రాజకీయాల వదంతులను నమ్మి ధర్నాలకు ఉపక్రమిస్తున్నారన్నారని, దీని వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు. తొర్రూరు మండలం ఔతాపురం, తొర్రూరు, అమ్మాపురంలలో రైతులు ధర్నా చేపట్టారని, ఈ సెంటర్లో ప్రతి రోజు లారీలు పెట్టినప్పటికీ రైతులు అదనపు లారీలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా లారీలను కూడా ఎప్పటికప్పుడు సమకూరుస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని, కేంద్రానికి వచ్చే ప్రతి గింజ కొనడం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారన్నారు. కాగా, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 25889 మంది రైతుల నుంచి సన్న ధాన్యం లక్షా 7 వేలు మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 26475 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 173 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఇదే సీజన్ లో గత ఏడు 2023-24 సంవత్సరంలో 33850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2024-25 సంవత్సరంలో ఇప్పటివరకు చూసుకుంటే గణనీయంగా లక్షా 27 వేల 224 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇంకా తేమ శాతం రాని ధాన్యం కేంద్రాల్లో ఉందని, వాటికి సంబంధించిన కొనుగోళ్ల ప్రక్రియ కూడా పూర్తయితే కొనుగోలులో మరింత వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించారు. అధికార యంత్రాంగం ఈ దిశగా రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామని, ధాన్యం కూడా ఎక్కడ తడవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, దానికి అనుగుణంగా 56 వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందని, గోనె సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అందుబాటులో ఉన్నాయని, కావున రైతులు ఎలాంటి చెందాల్సిన అవసరం లేదని, కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని, అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటి మీద దర్యాప్తు చేసి బాధ్యులపై ఖచ్చితంగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

అందుబాటులో ఉండి::సేవలందించాలి కలెక్టర్

ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు వినియోగించుకోవాలిలి

వార్డులు, గదుల పరిశీలన

అందిస్తున్న సేవలపై ఆరా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




లోకల్ గైడ్ మెదక్ : జిల్లాలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ఆదివారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీ కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని? గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కాలం నాటి నక్షాలకు మోక్షం

**వచ్చే వారం నుండి ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలలో రీ సర్వే**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్, (లోకల్ గైడ్)మే 18 : తెలంగాణ రాష్ట్రం లో నిజాం కాలం నుంచి ఉన్న నక్షాలకు మోక్షం కల్పించబోతున్నామని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో తర తరాలుగా నిజాం కాలం నుండి సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయని గత పది సంవత్సరాలలో ఈ సమస్యకు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందుకు గాను 413 గ్రామాల్లోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహించి దానిలో వచ్చే ఫీడ్ బ్యాక్ ను బట్టి మిగిలిన గ్రామాల్లో కూడా చేపడతామని తెలిపారు.

**పైలెట్ గ్రామాలు :**

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగూరు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ రెండు పద్ధతులలో విస్తృత సర్వే జరుగుతుందని, ఏరియల్/ డ్రోన్ సర్వే పద్ధతి, ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ పద్ధతుల్లో సర్వే చేసి జియో రిఫరెన్స్, క్యాడస్ట్రల్ మ్యాపులు, హక్కుల నమోదు పత్రాలను తయారుచేస్తారని తెలిపారు. ఈ నూతన విధానాల వలన భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుంది, ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ రీ సర్వే కోసం వివిధ రాష్ట్రాలలో రీ సర్వే లో అనుభవం కలిగిన ఆర్వీ అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసి టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ సంస్థలను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. పైలట్ గ్రామాల్లో ఈ సంస్థలు రీ సర్వే చేస్తాయని, సర్వే ఫలితాల ఆధారంగా మిగిలిన గ్రామాలకు విస్తరిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.ఆధునిక యంత్రాలు, టెక్నాలజీని వాడుకుని శాశ్వతంగా భూ సమస్యలను పరిష్కరించే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను గడువులోగా పూర్తి చేయండి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

సంబంధిత శాఖల అధికారులతో పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్.



వరంగల్ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులైన హాస్పిటల్ బ్లాక్లు, యుటిలిటి బ్లాక్, ధర్మశాల, కిచెన్, డైనింగ్, సెక్యూరిటి, లాండ్రి, ఎక్విప్మెంట్, తదితర పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. స్ట్రక్చర్ నిర్మాణ పనులు,స్ట్రామ్ డ్రైన్ పనులు పూర్తయ్యాయని, మాసోనరీ పనులు 86 శాతం , మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ పనులు 78 శాతం పూర్తయ్యాయని, అధికారులు కలెక్టర్ కు వివరించగా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనుల్లో మరింత వేగం పెంచి ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ మెడికల్ విభాగాలను ఏర్పాటు చేయుటకు అవసరగు స్థలం మరియు మెడికల్ పరికరాలు ఎక్కడ అమర్చాలో సంబంధిత మెడికల్ విభాగాల అధిపతులు క్షేత్ర స్థాయిలో భవనంలో పరిశీలించి ఖరారు చేయాలని ఎంజిఎం పర్యవేక్షకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు కిషోర్, రాంకుమార్ రెడ్డి, టిజిఎంఎస్ ఐడిసి ఈఈ ప్రసాద్, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఎల్ అండ్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం




శాయంపేట (లోకల్ గైడ్): హాసన్ పర్తి మండల కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా 2వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం అన్నారు. శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో సిపిఐ పార్టీ నాయకులు సిపిఐ జిల్లా మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం మాట్లాడుతూ.. పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ తప్ప మరెవరు న్యాయం చేయలేరని, కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పేదల సమస్యలు, ముఖ్యంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు, సాగుభూములు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నడుపుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశంలో పాలకులు మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విడదీస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా 2వ మహాసభలు జరగబోతున్నాయని, జిల్లాలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఎండీ అంకుషావలి, జోడు రాజేందర్, లక్ష్మీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి నీరా'జనం'

**- కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి శ్రీనివాస రెడ్డి పర్యటన**

**- ఘనస్వాగతం పలికిన అభిమానులు - పలు శుభకార్యక్రమాలకు హాజరు**



లోకల్ గైడ్: ఖమ్మం: కోదాడ/ పాలేరు / మధిర / ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం గొల్లగూడెంలో జరిగిన బత్తుల నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హోమ్స్ లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

## పాతబస్తీలోని అగ్ని ప్రమాద స్థలం సందర్శించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ రెడ్డి




హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 18: పాత బస్తీ లోని అగ్నిప్రమాద స్థలం సందర్శించిన బి సి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ పాత బస్తీ లోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదం లో సుమారు 17 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరము. ఈ ఘటనలో మహిళలు, వృద్ధుల నుండి చిన్నారుల వరకు అగ్నికి బలి కావడము హృదయాన్ని కలిచి వేస్తుంది. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. మరణించిన వారిలో ఎంతో మంది అక్కడికక్కడే చనిపోయారు. ఈ ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉండాలి. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

## రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు.....

బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను పరిశీలించిన తాండూర్ ఎస్ఐ..



లోకల్ గైడ్ మంచిర్యాల : రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ల ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్,తాండూర్ సిఐ కుమారస్వామి పర్యవేక్షణలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను శనివారం రాత్రి ఎస్ఐ కిరణ్ కమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే నేషనల్ హైవే అథారిటీ అధికారులు అజయ్ సునీల్ తో కలిసి బోయపల్లి నుండి రేపల్లె వాడ వరకు ఉన్న బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను పరిశీలించినట్లు తెలిపారు.జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు,సూచిక బోర్డులను,రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు,ప్రమాదాల నివారణకు సంబంధించిన వాటి గూర్చి హైవే అధికారులకు తెలిపేందుకు బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను పరిశీలించి వారికి తెలియజేసినట్లు తెలిపారు.సంబంధిత హైవే అధికారులు సానుకూలంగా స్పందించి అతిత్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని,రైతులు వారి పశువులను రోడ్లపైకి విడిచిపెడుతు ప్రమాదాలకు కారణం కాకూడదని సూచించారు.ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు,సూచనలు పాటిస్తు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ కోరారు.

## అదే తీరుతో వ్యవహరిస్తున్న రాఘవేంద్ర ఉడిపి హోటల్

***దోషలో బొద్దింక... వినియోగదారుడికి వాంతులు విరోచనాలు***



షాద్ నగర్, లోకల్ గైడ్: -గత కొంతకాలంగా షాద్ నగర్ బస్టాండ్ ఆవరణలో ఉన్న రాఘవేంద్ర ఉడిపి హోటల్లో బొద్దింకలో అన్నంలో వెంట్రుకలు వస్తున్నాయని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కానీ నేడు ఒక వినియోగదారుడు దోష ఆర్డర్ చేయగా సగం తిన్న తర్వాత దోశలో బొద్దింక ఉందని గమనించి వాంతింగ్ కు చేసుకున్నారు. దీంతో హోటల్ యజమాన్యాన్ని ప్రశ్నించగా పొంతన లేని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇడ్లీలో బొద్దింక వచ్చిందని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి.

**ఫుడ్ ఇన్స్పెక్టర్ల తనిఖీలపై నిర్లక్ష్యం ఎందుకు.?**

ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పటికీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంతవరకు ఏ విధమైన కఠినమైన చర్యలు తీసుకోకపోవడం ప్రజలలో ఆగ్రహాన్ని పెంచింది. హోటల్ యజమానులు తమ తప్పును అంగీకరించకుండా, వినియోగదారుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది ఆరోగ్య ప్రమాదాలను మరింత పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లపై ఉక్కు పాదం మోపాలని వినియోగదారులు కోరుతున్నారు. ఇలాంటి పునరుత్వం కాకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## వెలిజర్లలో వైభవోపేతంగా దేవాలయ ప్రారంభోత్సవాలు

### ధ్వజస్తంభ పూజలతో మార్మోగిన శివ రామాలయ ప్రాంగణం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్త జనం



షాద్ నగర్, లోకల్ గైడ్:%- ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలో ఇటీవల నిర్మితమైన శ్రీ శివాలయం, శ్రీరామాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధ్వజస్తంభ పూజ, నవగ్రహాల అభిషేకం, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి, కాంగ్రెస్ సీనియర్ నేత జాంగారి జంగయ్య ప్రత్యేక ఆకర్షణగా పాల్గొని దేవతల దర్శిని దర్శించుకున్నారు. పునర్నిర్మిత దేవాలయాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో హర్షాతిరేకాలు నెలకొన్నాయి. కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కావాలి నర్సింహులు, సభ్యులు అనిమి గణేష్ గౌడ్, కటికెల తిరుపతి యాదవ్, మట్ట వెంకటేష్ గౌడ్, దొడల శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం గ్రామస్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గ్రామ దేవాలయాల అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పౌర సమితి నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ నేతలు కావాలి జగన్, కందురి ముఖుంద్ గౌడ్, సత్యం రెడ్డి, తుప్పరి శేఖర్, కావాలి జంగయ్య, కావాలి బాల నర్సింహులు, వట్టెల మహేష్ యాదవ్, దొడల శ్రీనివాస్ యాదవ్, మట్ట సురేష్, నరేష్, తమ్మలీ బుచ్చయ్య, వేముల నర్వ రాఘవేందర్ తదితరులు హాజరయ్యారు.

## ఆత్మహత్య ఎప్పుడూ పరిష్కారం కాదు...

### సీసీఐ నేతలు యువతకు హెచ్చరిక

### డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రేడ్డి



షాద్ నగర్,లోకల్ గైడ్: - ప్రముఖ సామాజికవేత్త డా. కొమ్ము వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర ప్రతిధ్వనులను కలిగించింది. ఈ దుఃఖదాయక సందర్భంగా కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నేతలు ఆదివారం డా. వెంకన్న బాబు నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్రెడ్డి నేతృత్వంలోని టీం కుటుంబానికి దుఃఖానుభూతి తెలిపారు. ఒక్క క్షణం ఆవేశంలో తీసుకున్న నిర్ణయం ఒక కుటుంబాన్ని చితికాద్చేసింది. తండ్రిగా ఎదుర్కొంటున్న బాధను మాటలతో వర్ణించలేమని భీమ్రెడ్డి భావోద్వేగంతో పేర్కొన్నారు. యువకులు ఏ పరిస్థితిలోనైనా ధైర్యంగా నిలవాలి. ఆత్మహత్య ఎప్పుడూ పరిష్కారం కాదని ఉపాధ్యక్షుడు ఏ.వీ రావ్ హితవు చెప్పారు. సీసీఐ జాతీయ నాయకురాలు హరిప్రియ ప్రత్యేకంగా యువతను ఉద్దేశించి, సామాజిక ఒత్తిడులు, వ్యక్తిగత సమస్యలు ఎల్లవేళలా ఉంటాయి. కానీ వాటిని ఎదుర్కోవడానికి మానసిక బలం, సమర్థవంతమైన మార్గదర్శకత్వం అవసరమని నొక్కి చెప్పారు. సీసీఐ నేతలు ఈ సంఘటనను ప్రధానంగా తీసుకుని ప్రభుత్వానికి రెండు ముఖ్యమైన డిమాండ్లు విధించారు. మానసిక ఆరోగ్య విద్యను పాఠ్యాంశాల్లో చేర్చాలి. అన్ని ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్లలో కౌన్సిలింగ్ సెల్లులు ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వానికి సూచన చేశారు. రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ ఆత్మహత్యలు అరికట్టడానికి యువతలో మానసిక ఆరోగ్య అవగాహనను పెంచే కార్యక్రమాలు తప్పనిసరని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ సత్యనారాయణ రెడ్డి, సహాయరాష్ట్ర కార్యదర్శి నరసింహారెడ్డి, స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు మాదారం యాదిరెడ్డి, బెంజుసరియా పేపర్ మిల్ ఉద్యోగి రమణయ్య, రామ్ చందర్ తదితరులు పాల్గొని వెంకన్న బాబు కుటుంబాన్ని ఓదార్చారు..

## హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా బచ్చురాము

### -జాతీయ అధ్యక్షుడు శ్రీ సొపర్నిక వాజేంద్రపురి,

### -రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్ జ్యోతి రమణ ఆధ్వర్యంలో

### -హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్రానికి జనరల్ సెక్రెటరీగా బచ్చు రాము నియమించిన,



వనపర్తి లోకల్ గైడ్ : హిందూ రాష్ట్ర సభ కు వనపర్తి మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రానికి జనరల్ సెక్రెటరీగా బచ్చు రాము కు నియమించారు. హిందూ రాష్ట్ర సభ జాతీయ అధ్యక్షులు శ్రీ సొపర్నిక వాజేంద్రపురి హిందూ రాష్ట్ర సభ తెలంగాణ అధ్యక్షురాలు నారాయణ దాసు జ్యోతి రమణ హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా బచ్చురాము ని నియమించారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ బిజెపి పార్టీని బలోపేతం చేయాలని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బాధ్యత వహించారు. బాధ్యత తీసుకున్నప్పటి నుండి ఎన్నో రకాలుగా ప్రజల దృష్టికి తీసుకు వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం పీఎం విశ్వకర్మ మహిళలకు ఆర్టీసీ సులబ్ కాంప్లెక్స్ ను ఆర్టీసీని పాత బస్టాండ్ ను వెలుగులోకి తేవాలని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కు వినతిపత్రం సమర్పించారు. దాని నుండి బస్టాండు క్లీన్ చేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షుడు అయినప్పటి నుండి పార్టీని బలోపేతం చేయడం మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తిలో కాంగ్రెస్ కంటే దాదాపు 2000 నుంచి 3000 వరకు బిజెపి కి ఓట్లు మెజార్టీ ఓట్లు వేశారు. మరి అదే విధంగా దాదాపు వనపర్తి పీఎం విష్మ కర్మ లోన్స్ 3500 వరకు దరఖాస్తులు చేయించాను. దాదాపు 1,000 మందికి లోన్స్ మంజూరు చేయించాను. ఈ విధంగా పార్టీని బలోపేతం చేయడం తన వంతు చేయడం జరిగింది తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు శ్రీ సొపర్నిక వాజేంద్రపురి రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్ జ్యోతి రమణ కి ధన్యవాదాలు తెలియజేశాను.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 18: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు కార్తీక్ శేషసాయి -నిధిలను ఆశీర్వదించారు. డాక్టర్ ధర్మపురి ప్రకాష్-వనజ దంపతుల ఏకైక కుమారుడు కార్తీక్ సాయి పెళ్లి మల్లం రమేష్ -శ్రీలక్ష్మీ దంపతుల ఏకైక కూతురు నిధితో హైదరాబాద్ కొంపెల్లిలోని హైంధవ గౌరిక్ కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మహంకాళి రాజశేఖర్ తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు కార్తీక్ శేషసాయి -నిధిలకు ఆశీస్సులు అందజేశారు. వారి తల్లిదండ్రులు ప్రకాష్ -వనజ, రమేష్ -శ్రీలక్ష్మీ, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చర్యలు

### ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి





శంకరపట్నం,,, లోకల్ గైడ్,, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజయ్ కుమార్ మనసున్న మహారాజుగా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు గద్దర్ గ్రామంలో హనుమాన్ దీక్షపరుల కోరిక మేరకు హనుమాన్ దేవాలయం ఎదుట బోరు బావి నిర్మాణమునకు ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం జరిగిందన్నారు, అంతేకాకుండా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్షలాది రూపాయల నిధులు కేటాయించి రికార్డు సృష్టించడం జరిగిందన్నారు, సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయుటకు కీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు సమ్మిరెడ్డి వెంట జంగ జైపాల్ రెడ్డి రమణారెడ్డి సతీష్ సుమన్ గోపాల్ మల్లారెడ్డి భాస్కరాచారి హనుమాన్ దీక్షపరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 18: మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందడం పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం అగ్నిప్రమాదం సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా మార్చురీ వద్ద మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హైదరాబాద్? పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లా మధిర నుంచి హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని అగ్నిప్రమాదంపై మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజా నరసింహాతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. వారి కుటుంబాలకు మనోధైర్యం భగవంతుడు కల్పించాలని ప్రార్థించారు. ప్రమాద సంఘటన సంబంధించిన వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ వై నాగిరెడ్డి తో ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ గేటు వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో ఈరోజు ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్తు మంత్రిమండలి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందని తెలిపారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగంగా స్పందించి మంత్రులు, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని మినీ టు మినిట్ పర్యవేక్షణ చేశారని చెప్పారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని వైద్య బృందంతో సమీక్షించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూశారని చెప్పారు. ఈరోజు మధిర నియోజకవర్గం పర్యటనలో ఉండగా నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి తక్షణమే ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించాలని సూచించడంతో హుటాహుటిన మధిర నుంచి ఉస్మానియా ఆసుపత్రికి చేరుకోవడం జరిగిందని వివరించారు. అప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్ జిహెచ్ఎంసి పోలీస్ రెవిన్యూ హెల్త్ అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొని పర్యవేక్షించడంతో పాటు బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడి పరామర్శించినట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ఈ అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని అధికారులు చెప్పారు. ఉదయం 6 గంటల 16 నిమిషాలకు అగ్ని ప్రమాదం జరిగిన పరిసర ప్రాంతం నుంచి అగ్నిమాపక శాఖకు ఫోన్ రావడంతో ఉదయం 6 గంటల 17నిమిషాలకు మొగల్ పురా నుంచి ఫైర్ ఇంజన్ బయలుదేరి ఉదయం 6గంటల 20 నిమిషాలకు సంఘటన స్థలానికి చేరుకొని ఆపరేషన్ ప్రారంభించినట్లు వెల్లడించారు. అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న 17 మందిని అగ్నిమాపక శాఖ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారని చెప్పారు. ఈ అగ్ని ప్రమాదం నివారించడానికి మొత్తం 12 వాహనాలు ఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయని తెలిపారు 11 ఫైర్ ఇంజన్లు, 01 ఫైర్ ఫైటింగ్ రోబోట్, 17 అగ్నిమాపక అధికారులు, 70 మంది సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొని మంటలను వ్యాప్తి చెందకుండా అరికట్టారని తెలిపారు. గతంలో జరిగిన ఇలాంటి అగ్ని ప్రమాదాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని పునరావృతం కాకుండా తీసుకోవలసిన అన్ని చర్యలపై రాష్ట్ర క్యాబినెట్లో రెండు మూడుసార్లు సమీక్షించినట్లు చెప్పారు.

## ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం..

### రాజ్యాంగ పరిరక్షణ కోసం వేదికయ్యై.. చేయి చేయి కలుపుదాం...

### ఆర్. పి. వి. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..




లోకల్ గైడ్: ఖమ్మం: భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు... ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడారు.. (ఆర్ పి వి) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు... ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు.. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు ? లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.. అదేవిధంగా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించిన యెడల మహాత్మా గాంధీజీ చూపిన గాందేయవాదంతో ముందుకు సాగుతూ.. సమస్యలను పరిష్కరింప చేసుకుంటూ వెళ్ళడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థకు చెందిన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయన్నారు. అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ.. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ ఆలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.. శాంతియుత మార్గంలో నిర్వహించే కార్యక్రమాలు సంతోషదాయాకమని ఇతర ఆర్గనైజేషన్లు కూడా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకునే రోజు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈద్గా మైదానంలో మొక్కను నాటారు..ముస్లిం మైనార్టీల ఐక్యతకు నిదర్శనంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశం విజయవంతమైంది.. ఈసమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు..

### కూసుమంచి మండల, గ్రామ శాఖల కమిటీల నియామకాల వివరాలు...

కూసుమంచి మండల శాఖ అధ్యక్షులుగా: మహమ్మద్ సాజిద్ పాష కలీం, ప్రధాన కార్యదర్శిగా మౌలానా తల్హ రాషిద్ మస్బాది, కూసుమంచి మండలం గౌరవ సలహాదారులుగా మహమ్మద్ ఆసిఫ్ పాషా, కూసుమంచి గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా: మహమ్మద్ ఏజాస్, పాలేరు గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా: హుస్సేన్ పాషా, నాయకన్ గూడెం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా జహంగీర్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా: షేక్ యూసుఫ్, ఈశ్వర్ మాధవరం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ అబ్దుల్ జబ్బర్, ప్రధాన కార్యదర్శి: జాఫర్, రాజుపేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ మీరా, ప్రధాన కార్యదర్శిగా షేక్ బుజ్జే మియా, పెరక సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా: నాగుల్ మీరా, ప్రధాన కార్యదర్శి: అన్వర్ పాషా, గట్టు సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా: షేక్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి: షేక్ అలీ, చేగుమ్మ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ బాబు, ప్రధాన కార్యదర్శి: షేక్ ఇబ్రహీం,జిజుల్ రావు పేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి: షేక్ మధార్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

## బసవన్న గడ్డ లో 31 వార్డులో ఉన్న రేషన్ షాపు,32 వార్డుకు మార్చిన డీలర్

### -ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని

### -జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

### నేడు ప్రజావాణిలో కలెక్టర్లకు డీలర్ పై ఫిర్యాదు చేస్తున్న

### ఒకటే వార్డులో రెండు రేషన్ షాపులు

### -31 వార్డులో ప్రజలకు అందుబాటులో లేని రేషన్ షాపులు,

### వృద్ధులు,వికలాంగులు ఇబ్బందిపడుతున్న

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ జహంగీర్








వనపర్తి లోకల్ గైడ్, : వనపర్తి పట్టణ మున్సిపాలిటీ లోని 31 వార్డులో ప్రజలకు అందుబాటులో రేషన్ షాపులు లేకపోవడం మూలంగా ప్రతినెల రేషన్ సరుకులు తీసుకోవడానికి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులు వికలాంగులు ప్రమాదవశాత్తు దూరం వెళ్లలేక కిందపడి పోతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ జాంగిర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలం నుంచి మున్సిపాలిటీలోని 31వ వార్డులో ఉండవలసిన 15,16 నెంబర్ గల రేషన్ షాపులు నివాస ప్రాంతాలకు దూరంగా అందుబాటులో లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు. 31 వ వార్డు ప్రజలు జీవిస్తున్న అత్యధిక జనాభా కలిగిన ప్రాంతంలో 15 వ 16వ రేషన్ షాపులు కేటీఆర్ నగర్ లోని పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్నాయని అక్కడ 31 వ వార్డు ప్రజలు చాలా తక్కువ ఉన్నారని అత్యధికంగా 31 వ వార్డు ప్రజలు బసవన్న గడ్డ ప్రాంతంలో నివసిస్తున్నారని అందులో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అత్యధికంగా ఉన్నారని ఈ విషయం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి దృష్టికి ఎన్నోసార్లు విన్నవించినా కూడా ఫలితం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 31 వ వార్డు ఏరియా ప్రాంతం లో ఉండవలసిన రేషన్ షాపులు పక్కనే ఉన్న మరొక మున్సిపల్ వార్డుకు సమీపంలో ఉన్నాయని దానివల్ల 31 వార్డు ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. రేషన్ షాపుల కోసం వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులు దూరం వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోలేకపోతున్నారని కొంత మంది కిందపడి ప్రమాదాలకు గురైన సంఘటన కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 31 వ వార్డు ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపును బసవన్నగడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని 15 లేదా 16 రేషన్ షాపులను ఏదైనా ఒక షాపును బసవన్న గడ్డ ప్రాంతంలో ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ జహంగీర్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తానని అన్నారు.

## శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు హాజరవ్వాలి.

- ఎఫ్ఎల్ఎన్ శిక్షణ బిల్డింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
- ఈ నెల 20వ తేదీ నుండి నిర్వహించబోయే శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు తప్పకుండా హాజరు కావాలి.
- పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు.



లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 20వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించబోయే శిక్షణ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తప్పకుండా హాజరుకావాలని మండల విద్యాధికారి నర్సింగ్ రావు ఆదేశించారు. ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:40 నిమిషాల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం.. ఎఫ్ఎల్ఎన్ పైన శిక్షణ పొంది, తర్వాత విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఈ శిక్షణ తోడ్పడుతుందని ఆయన తెలిపారు.

## చిన్న రాములు కుటుంబానికి ఆర్థిక సాయం

### - అంత్య క్రియలనిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ వ్యాపారి.



లోకల్ గైడ్/తాండూర్: గాదె చిన్న రాములు కుటుంబానికి ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆర్థిక సహాయం అందించారు. కందనెల్లి గ్రామానికి చెందిన గాదె చిన్నరాములు అకాల మరణాన్ని తెలుసుకొని,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మొగ్దూంపూర్ అశోక్ కుమార్ (కుంచవారం), అంత్యక్రియల నిమిత్తం రాములు కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయల ఆర్థిక చేయూతను అందించారు. ఈ నేపథ్యంలో చనిపోయిన రాములు పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాములు అకాల మరణం చాలా బాధాకరమని,రాముల కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ వెంట కుల పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పల్లె జనార్ధన్, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు నైతిక బలం

## కొత్తూరు మండలంలో ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు



కొత్తూరు,లోకల్ గైడ్: షాద్‌నగర్ నియోజకవర్గంలో పేదల స్వప్నమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ వైయంథాండా, ఎస్‌బీ పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారమే ప్రభుత్వం పేదల కోసం మద్దతుగా నిలుస్తోంది. సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు మార్గం సుగమమైంది. మొదటిగా సొంత భూమి కలిగిన వారికే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.సిద్ధాపూర్ గ్రామంలో 23 ఇండ్లు, ఏనుగుమడుగు తాండాలో 6 ఇండ్లు, ఎస్‌బీ పల్లిలో 17 ఇండ్లు తొలి దశలో మంజూరయ్యాయి. మొత్తం నియోజకవర్గానికి 3500 ఇండ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే తెలిపారు.గత పాలనలో డబుల్ బెడ్‌రూమ్ పథకం రాజకీయ ప్రేరణతో నడిచిందని, నిజంగా అవసరమైన వారికి అందకపోయిందని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అంతటి తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోందని తెలిపారు.

మహిళల అభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే

కార్యక్రమాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యే శంకర్‌కు మంగళహారతులు, తిలకాలు, ఆటపాటలతో ఘనస్వాగతం పలికారు. 'రావయ్య శంకరయ్య' అంటూ మహిళలు అభిమానాన్ని వ్యక్తం చేశారు. తమకు సొంతింటి కల నెరవేరుస్తున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళలు స్వాగత సభలు ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ విగ్రహాల నిర్మాణానికై పోలిశెట్టి గూడెంలో పోస్టర్ ఆవిష్కరణ



లోకల్ గైడ్: ఖమ్మం: రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామంలో, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కై ,అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున జన సమూహమై మహనీయుడు ఆశయ సాధన కోసమై, పేదల ఆశాజ్యోతి బడుగు,బలహీన, వర్గాల పాలిట పెద్ద దిక్సూచిగా, ఉన్నటువంటి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని ఊరు ప్రజలంతా కలిసి తమ ఊర్లో ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నారు, దాని గాను ఈరోజు దిక్సూచిగా ఉన్నటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లేకున్నట్లయితే పూర్వం మన ధర్మ శాస్త్రంలో ఏ విధంగా అయితే మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టుకొని ,తమ తమ కుల వృత్తులు లో ఉన్న ఎట్టి షాకిరి బాపన రాజులకు చేయాల్సిందే, కాబట్టి అలాంటి చాకిరి నుండి విముక్తి పొంది, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్, హక్కులు, కల్పించడం ద్వారా శ్రీ పురుషు, సమాజానికి అంటరానితనానికి అణిచివేతకు అనేక మార్గాలకు విముక్తి కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈరోజు సూటు బూటు వేసుకుంటున్నమంటే కారణం, నలుగురిలో సగర్వంగా, తల ఎత్తుకొని తిరుగుతున్న మంటే కారణం భారత రాజ్యాంగం, అని ఊరు ప్రజలు వాపోహించారు, కాబట్టి అటువంటి మహనీయుడిని విగ్రహం తమ ఊర్లో పెట్టుకోవడం చాలా ఆనందకరమని అని అన్నారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రైట్ ఛాయిస్ వర్కింగ్ పీపుల్స్ అంబేద్కర్ యూత్ కొట్టే ఎంకన్న ,బచ్చలకూరి బాలరాజు, కొట్టే సుధాకర్ ,శ్రీకాంత్ వెంకన్న, నరసయ్య, సురేష్ ,సీతారాములు, లాలు, ఉపేందర్,జానీ, సైదులు, మస్తాన్ ,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## హెచ్ బి కాలనీలో... కె ఎస్ ఎన్ అయ్యంగార్ భవన్ హోటల్ ను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



లోకల్ గైడ్ : కాప్రా , హెచ్ బి కాలనీ కృష్ణానగర్ లో... కొత్తగా ఏర్పాటుచేసిన కె ఎస్ ఎన్ అయ్యంగార్ భవన్ హోటల్ ను ఆదివారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హోటల్ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. శుచి, శుభ్రత పాటిస్తూ రుచికరమైన భోజనాన్ని అందజేస్తే హోటల్ వ్యాపారం వృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు కె ఎస్ నారాయణ, ఎన్ కృష్ణ కుమార్, కే గోవింద్ నారాయన్, సుకన్య మాట్లాడుతూ... కార్పొరేట్ స్థాయిలో 20వేల మందికి శాకాహార భోజనాలను క్యాటరింగ్ చేయగల స్థాయిలో హోటల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2011లో ప్రారంభమైన తమ హోటల్లు హైదరాబాద్ నగరంలో కొత్తగా ప్రారంభించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా మరిన్ని శాఖలను త్వరలో తెరుస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జయంత్, సంతోష్, వర్మ, కృష్ణానగర్ కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు పాదయాత్రగా హనుమాన్ స్వాములు



జనగామ. లోకల్ గైడ్: జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవస్థానం నుంచి హనుమాన్ స్వాములు కొండగట్టుకి పాదయాత్రగా నేడు సాయంకాలం బయలుదేరడం జరిగింది. నేడు ప్రారంభమైన ఈ పాదయాత్ర 21 వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు చేరుకోవడం జరుగుతుంది. ఈనెల 22 హనుమాన్ జయంతి రోజున హనుమంతుడికి మొక్కులు చెల్లించుకుని, మాలవిరమణ చేసి స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించి రావడం జరుగుతుంది. బాధ యాత్రగా వెళుతున్న స్వాములకు అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు మంతెన మణికుమార్, పండుగ నరేష్ పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ పాదయాత్రలో హనుమాన్ మాలవేసిన స్వాములు. సందీప్, సాయి, నరేష్, అరవింద్, శ్రీను, నరేష్.

# కాప్రా సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

### -చైన్ మెన్ ల అండదండల తోనే అక్రమ నిర్మాణాలు

### -చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ -పట్టించుకోని ఉన్నతాధికారులు



లోకల్ గైడ్ : కాప్రా: కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల జోరుగా కొనసాగుతున్నాయి. వెంకటేశ్వర కాలనీ, కృష్ణానగర్ కాలనీ లలో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. కాలనీలో ఓ ఇంటి యజమాని అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టాడు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్



అధికారులకు సిబ్బందికి తెలిసినా చూసిచూ డనట్లుగా వ్యవహరిస్తున్నారని పలు వురు ఆరోపి స్తున్నారు. పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో ఎటు చూసినా అక్రమ నిర్మాణాలే కనిపిస్తున్నాయి. సంబంధిత జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వీటి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ అండ దండలతో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయని స్థాని కంగా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా వెంకటేశ్వర నగర్ కాలనీ, లలో అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా. భవన యజమాని నిర్మాణాలను చేపట్టే ముందు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సర్కిల్ అధికారులతో అనుమతులు తీసుకోవాలి, కానీ విరుద్ధంగా ఒకటి, రెండు అంతస్తులకు నామమాత్రపు అనుమతులు తీసుకొని ఆపై మూడు, నాలుగు, పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారు లకు,చైన్ మెన్ లకు ముడుపులు ముట్టడం వల్లనే వారు మౌనంగా ఉంటున్నా రనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధి కారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థాని కులు కోరుకుంటున్నారు...

# భూమిని బినామీల పేర్లపై మార్పిడి చేసి సబ్సిడీ లోన్స్ పొందిన మాజీ మంత్రి

-భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా సస్పెండ్ చేస్తారా,

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై కెసిఆర్ కేటీఆర్ లు వెంటనే చర్యలు తీసుకోవాలి

భూ కబ్జాలు నిజమేనని నిరూపించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

-విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే




వనపర్తి లోకల్ గైడ్ : భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,మనోపాడు మండలం, చందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్ల పై పై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసు లు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు. భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 లక్షల కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై మొసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడగలను ఆయన సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల హితుడు సంజీవ్ నాయక్

నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేసిన నాయకుడు.

టీచర్లు,నిరుద్యోగుల సమస్యలపై,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం.

భూక్యా సంజీవ్ నాయక్.



మహబూబాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): నిరుపేద కుటుంబంలో పుట్టి, నిరుపేదల బాధలను చూసిన వారి కన్నీళ్లు తుడుస్తూ జీవనం కొనసాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఉద్యోగ జేఏసిలో కీలక పాత్ర పోషించిన సంజీవ్ నాయక్ జనం కోసం నేనున్నా అంటూ నేటికీ నిత్యం నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా సేవలను అందిస్తూ, వారి సమస్యల పట్ల పోరాటాలు చేస్తున్నారు సంజీవ్ నాయక్. 2014 సం,,లో తెలంగాణ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో విలీనమైనటువంటి ఏడు మండలాల్లో ఉన్న 1648 ఉద్యోగులను,అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, మాజీ విద్యా శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డితో మాట్లాడి ఆ ఉద్యోగులందరినీ స్వరాష్టానికి తెప్పించడంలో భూక్య సంజీవ నాయక్ ముఖ్యపాత్ర పోషించారు. అదేవిదంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 సం,,లో కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాలకు సెలక్ట్ అయినా అభ్యర్థులకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాలలో 22 జిల్లాలలో ఉన్న ఉద్యోగార్థులకు జనవరి నెలలో నియామక పత్రాలు అందించారు. కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఏజెన్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ విషయంలో ఏర్పడ్డ సమస్యను అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తో,సెంట్రల్ మినిస్టర్ పోరిక బలరాం నాయక్ తో చర్చించి ఏజెన్సీ అభ్యర్థులకు 2 నెలల్లోనే 275 మందికి నియామక పత్రాలు అందించేందుకు కృషి చేశారు. 2012 సం,,లో ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి (భద్రాచలం) లో కూడా ఏజెన్సీ సర్టిఫికెట్ల విషయంలో ఐటీడీఏ ఉన్నతాధికారులతో మాట్లాడి ఏ సమస్య లేకుండా చేసి 375 మంది ఏజెన్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు సంజీవ నాయక్ కృషి చేశారు. 2015 సం,,లోపిఆర్సి నందు ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడినటువంటి ఉద్యోగులకు అడిషనల్ హెచ్ఆర్ఏ ను అందించేందుకు కృషి చేశారు. టిఆర్టి 2017 సం,,లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా మిగిలిపోయినటువంటి ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండబడిన,ఎస్టీ వికలాంగుల అభ్యర్థులకు,అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో,విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, సీనియర్ ఐఏఎస్ సందీప్ సుల్తానియాతో చర్చించి వికలాంగుల అభ్యర్థుల సమస్యకు పరిష్కారం చూపించి 151 మందికి ఉద్యోగాలు రావడం కోసం కృషి చేశారు. డీఎస్సీ 2008 లో టిటిసి,బిఈడి 70:30 లో నష్టపోయినటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉండబడిన 64 మంది ఏజెన్సీ అభ్యర్థులకు అప్పటి ప్రభుత్వ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో మాట్లాడి నియామక పత్రాలు అందించడంలో ప్రముఖ భూమిక పోషించిన పోషించారు. సంజీవ్ నాయక్ కృషి వల్ల లబ్ది పొంది ఉద్యోగాలు చేస్తున్న బాలకృష్ణ చౌహాన్,భూక్య బాబూలాల్, నునావత్ బిక్షం, హీరాలాల్, మోతిలాల్ ఉద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ నిరుద్యోగులు,ఉద్యోగార్థుల కోసం కృషి చేస్తున్న సంజీవ్ నాయక్ లాంటి నాయకులు ప్రస్తుత సమాజంలో అరుదుగా ఉంటారనీ వారు తెలిపారు.

# హిందు ఏక్తా యాత్రకు ప్రత్యేక చర్యలు

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర




శంకరపట్నం,,, లోకల్ గైడ్, : హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందువుల సంఘటితశక్తి చాటి చెప్పేల నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈనెల 22 కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా ఏక్తా యాత్ర ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున హిందువుల సంఘటితశక్తి , స్వాభిమానాన్ని చాటేందుకు కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ లో సాంప్రదాయంగా , వైభవంగా హిందూ ఏక్తా యాత్రను బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, . కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరుకావాలని కోరారు. శంకరపట్నం మండలం బిజెపి శ్రేణులందరూ హిందూ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. అనంతరం బిజెపి శ్రేణులు హిందూ ఏక్తా పోస్టర్లను , స్టిక్కర్లను ఆవిష్కరించి , పలు వాహనాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనుకం సాగర్, బిజిలి సారయ్య, నిమ్మశెట్టి సంపత్, పోతునూరి రాజు, బొజ్జ సాయిప్రాకాష్, వడ్లకొండ రాజేందర్, గూళ్ళ రాజు, అనిల్, దాసారపు తిరుపతి, పొద్దుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





వనపర్తి లోకల్ గైడ్ : వనపర్తి పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు శాసనసభ్యులు తూ డి మేఘారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఆర్ జి గార్డెన్ లో నిర్వహించిన రామచంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన ఆంజనేయ చారి కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కావలి భాస్కర్ కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో పాటు ఫోటోలు సందడి చేశారు. నాగవరం గ్రామంలో నిర్వహించిన దినేష్ భానుప్రియ ల వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



వరంగల్ టౌన్ (లోకల్ గైడ్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ దూపకుంటకు చెందిన మండ నిర్మల-క్రిష్టయ్య కుమారుడు శ్రవణ్ కుమార్ గౌడ్-సౌమ్య ల వివాహ వేడుక మరియు ఆదర్శ నగర్ కు చెందిన పిన్నింటి స్వరూప-మహేందర్ ల కుమార్తె వెన్నెల-రాజేష్ వివాహ వేడుక మరియు స్తంభంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు జయంతి-వినోద్ వివాహ వేడుకలో ఆదివారం కార్పొరేటర్ గద్దె బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్,గజ్జి రాజు,గుండేటి బాబు,మారపాక నాగరాజు,అవునూరి యాదగిరి, పెద్దపెల్లి సత్యం,ఊరుగొండ రాజయ్య,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి లోకల్ గైడ్, : వనపర్తి పట్టణం 12వ వార్డు రాజనగరంకు చెందిన మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి నక్కరాజు అమ్మమ్మగారైన నక్క బుచ్చమ్మ ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన బుచ్చమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ
RIN NO.:APBIL/2013/50718
జనరల్ న్యూస్
సోమవారం - 19 - మే - 2025

## పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యం ఏర్పాటు

### ఆర్యవైశ్య హాస్టల్లో వసతికి ఏర్పాట్లు

### కొత్తగూడెంలో ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక ఏర్పాటు.




కొత్తగూడెం లోకల్ గైడ్ : ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్య ఓటర్లకు ఇచ్చిన హామీ ప్రకారం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు మహాసభ అధ్యక్షులు ధారా రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు పట్నంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండప ఆవరణలో ఇల్లందు మండల కమిటీ అధ్యక్షులు పొద్దుటూరు నాగేశ్వరరావు, అరవపల్లి రాధాకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నరేంద్ర అను బాబు, అధ్యక్ష వర్గంగా ఏర్పాటు అయిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఎన్నికల సందర్భంగా తను మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అన్ని కార్యక్రమాలను చేపడుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే జిల్లా ఆర్యవైశ్య మహాసభ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇల్లందు ప్రాంతానికి సంబంధించిన రాష్ట్ర మహాసభ శాశ్వత సభ్యత్వాలను ఇప్పటికంటే మరింతగా పెంచాలని సూచించారు. ఎన్నికల సమయంలో తాను చెప్పిన విధంగా మహాసభ శాశ్వత సభ్యత్వాలు మొత్తం ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. త్వరలో కొత్తగూడెంలో ఆర్యవైశ్య కులానికి సంబంధించిన యువతి యువకుల వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాదులోని ఆర్యవైశ్య హాస్టల్ నందు ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే ఇల్లందులో వారణాసి భరత్ గోపి సాయి కుమార్ అనే విద్యార్థికి కాచిగూడ లోని ఆర్యవైశ్య హాస్టల్ లో సీటు కేటాయించాలని అధ్యక్షులకు లేఖ రాయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొలిటికల్ కమిటీ చైర్మన్ కోదుమూరి కోటేశ్వరరావు , జిల్లా సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్,జిల్లా జాయింట్ సెక్రటరీ మైలవరపు బసవయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పసుమర్తి కిషోర్ ,జిల్లా యువజన సంఘం ప్రధాన కార్య దర్శి తల్లాడ సాయికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దారా ధీరజ్ , జిల్లా లీగల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ తాటిపల్లి సుబ్బారావు, జిల్లా నియోజక వర్గ కో చైర్మన్ దివ్వెల నాగేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు లగడపాటి సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడి శంకర,జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్లూరి జగన్ ,,జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు గౌరిశెట్టి నగేష్, జిల్లా ఉపా ధ్యక్షులు పుల్లఖండం సుబ్బారావు, ఇల్లందు ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు గౌరిశెట్టి పురుషోత్తం, చందా వీర భద్రం తెలం గాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పసుమర్తి వాసు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రత్యేక ఆహ్వా నితులు కటకం బాలకృష్ణ, నరేంద్రుల అమర్ గుప్తా,తాటిపల్లి సుబ్బారావు,గ్రంధసిరి నరేందర్, మహాసభ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సాయి ఫైనాన్స్ పేరుతో పేదల సొమ్మును కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని

### బాధితులకు అండగా ఉంటా స్పందించిన -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ : రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయి ఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధితులకు భరోసా కల్పించారు.ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో 32 బాధితులు ఎమ్మెల్యే ని కలిసి సమస్యను వివరించారు.32మందికి సంబంధించి 1కోటి 32 లక్షల రూపాయలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మార్చుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్సు పేరా నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు. ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.నిరుపేదలను మోసం చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాళ్ల లక్ష్మయ్య, నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, పబ్బతి మల్లేష్ బాలచంద్రయ్య, కాళ్ల సాయమ్మ, కాళ్ళ శివుడు, గోపాల బుద్దయ్య, బైని కుర్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బ్యాట్ పట్టిన ఎంపీ బౌలింగ్ వేసిన సీఎం సలహాదారు

### నాయిని టీ-10 క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు

### డాక్టర్ కడియం కావ్య , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): హన్మకొండ ఆర్ట్స్ %ఽ% సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయిని టీ-10 క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా .కడియం కావ్య మ్యాచ్ను ప్రారంభించి క్రీడా కారులతో సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , కె. ఆర్ నాగరాజు , రాంచందర్‌నాయక్ , మేయర్ గుండు సుధారాణి , ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి...

## నలుగురి అరెస్టు ముగ్గురు పరారీ..



లోకల్ గైడ్ మంచిర్యాల. : మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పేకాట ఆడుతున్న మొత్తం ఏడుగురు వ్యక్తులలో నలుగురు వ్యక్తులు మోతే రాజయ్య, తుంగపిండి వినోద్,గరికే అశోక్ కుమార్, పంచమట్ల శ్రీకాంత్ లను అదుపులోకి తీసుకోగా ముగ్గురు వ్యక్తులు పారి పోయారు. వారి వద్ద నుండి15వేల150 రూపాయలు,4 మొబైల్ ఫోన్ లు,4 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు మందమర్రి ఎస్ఐ తెలిపారు.పారిపోయిన వారిలో పైడి పవన్,పాస్తం గోపాల్,పూల కోటేష్ లు ఉన్నారని ఎస్ఐ తెలిపారు.ఈ దాడిలో ఏఎస్ఐ మిలింద్ కుమార్,కానిస్టేబుళ్ళు గోపాల్,రాకేష్,విశ్వనాథ్,కృష్ణ, హెూం గార్డు రవి లు పాల్గొన్నారు.

## ఇందిరా జెల్ గిరి వికాస్ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### -ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించే -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ : చెంచు,లంబాడా, గిరిజన తెగల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ. 12100 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా జెల్ గిరి వికాస్" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు 19/05/25 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ లో ప్రారంభించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.కావున ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గిరిజన,లంబాడ సోదరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు,మాజీ జెడ్పిటీసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, ఎన్ఎస్ యుఐ సంఘం నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి అన్నారు.

## ఫలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కృషి..

### వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయాలని గతంలో కేంద్రాన్ని కోరిన ఎంపీ.

### రైల్వే మంత్రిని పలు మార్లు స్వయంగా కలసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ.

హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసిన కేంద్ర ప్రభుత్వం వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్ ల అభివృద్ధి విషయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవ ఫలించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోడీ మే 22 వర్చువల్ గా ప్రారంభిస్తున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొనే ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ప్రత్యేక ఆహ్వానం అందింది. పలు విడతల వినతి పత్రాలు సమర్పించి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చూపెడుతున్న ప్రత్యేక చొరవకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అమృత్ భారత్ పనులకు అవరోధాలు ఏర్పడతాయని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి ఎంపీ తన చొరవతో తెరదించింది. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి కొరకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంకల్పించారు.



రైల్వేస్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ లో భాగంగా వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ తెలియజేసారు. మొదట 25.41 కోట్లతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ ద్వార ప్రస్తుతం వరంగల్ రైల్వేస్టేషన్ ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా రైల్వేస్టేషన్ ను ప్రారంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు.ప్రస్తుతం వరంగల్ రైల్వే స్టేషన్ అత్యాధునిక వసతులతో పునఃప్రారంభానికి సిద్ధమైందని ఎంపీ తెలియజేసారు. కాకతీయుల కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మాణం ఉందన్నారు. ఎలివేషన్, విశాలమైన ఫుటవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్ట, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, వెయిటింగ్ హాల్స్ లాంటి అత్యాధునిక వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ పనులు 40 శాతం పూర్తయ్యాయని వివరించారు. మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని మరో సారి కలసి కోరనున్నట్లు వెల్లడించారు. విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవతో త్వరితగతిన పూర్తయినందుకు వరంగల్ ప్రజలు ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లాలో పలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి లోకల్ గైడ్ : జే పీ యల్ కన్వెన్షన్ చెవ్వెళ్ళ రోడ్డు హిమాయత్ నగర్ హైదరాబాద్ లో జరిగిన ఆలూరి రజిత, జయపాల్ రెడ్డి కుమార్తె ఆశా రెడ్డి %ఽ% దినేష్ రెడ్డి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు.హైదరాబాద్ కేఎల్ సి కన్వెన్షన్ లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలియజేశారు. ఖిల్లా ఘనపూర్ మండలం లో పుట్టు చీర కార్యక్ర మానికి హాజరైన మాజీ మంత్రిఖిల్లా ఘనపూర్ మండలం పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన అప్పారెడ్డి పల్లి సత్యం గౌడ్ కుమార్తెలు తులసి %ఽ% పల్లవి పుట్టు చీర కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి





నిరంజన్ రెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు.మాజీ మంత్రి వెంట మాజీ చైర్మెన్ మార్కెట్ లక్ష్మా రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ళ కృష్ణయ్య, అప్పా రెడ్డిపల్లి నాగన్న తదితరులు పాల్గొన్నారు.వనపర్తి పట్టణం అర్ జి గార్డెన్స్ లో,జరిగిన,పెబ్బేరు మండలం సుగుర గ్రామానికి చెందిన అస్మమ్, శేఖర్ సాగర్ భవిష్య భాస్కర్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు



తెలియజేశారు.కొత్తకోట రాయల్ ప్యాలెస్ లో జరిగిన ఇందు %ఽ% అనుదీప్ రెడ్డి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తకోట మండలం, విలియం కొండ గ్రామానికి చెందిన అఖిల్ రెడ్డి %ఽ% నిమిత వివాహానికి హాజరైన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ మండల చైర్మెన్ రామన్ గౌడ్, చెన్న కేశవ రెడ్డి, వాసు రెడ్డి, ప్రశాంత్ , నాయకులు పరశురామ్, శ్రీను, మక్బూల్, బాలరాజు గౌడ్, చాకలి నరసింహ, విజయ్ తదితరులు పాల్గొన్నారు. పాన్ గల్ మండలం లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పాన్ గల్ మండలం కేంద్రంలో జరిగిన గింది విజయ భాస్కర్ %ఽ% విజయ గార్ల కుమారుడు విజయ్ భాస్కర్ రెడ్డి , హార్దికల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్



రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. గోపాల్ పెట్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ,కార్యకర్త వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి గోపాల్ పేట్ మండలం బుద్దారం గ్రామంలో జరిగిన పానుగంటి రేవతమ్మ %ఽ% కుర్మయ్య గార్ల కుమారుడు బీఆర్ యస్ పార్టీ యువ కార్యకర్త దేవదాసు భర్త భవ్య వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీమంత్రి వెంట బిళ్ళకంటి రాజు, శ్రావణ్ కుమార్, ఆర్.వెంకటయ్య,హర్యా నాయక్,పానుగంటి ఓంకార్, కుర్మయ్య, వాల్ దాసు లచ్చ గౌడ్,చిక్కొంద్ర లక్ష్మయ్య, రాముడు,శివాజీ, సురేందర్, అనిల్ భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిగి బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటీ



లోకల్ గైడ్ దోమ : దోమ మండల కేంద్రంలో శ్రీ గణేష్ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా మహిళా మోర్చా నాయకురాలు వాణి సోదరుని కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు మంచంపల్లి నరసింహులు, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నరసింహులు, మాజీ మండల అధ్యక్షులు కురువ కృష్ణ, బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి యువ నాయకులు జైశ్రీరామ్ గుప్తా, కాశీనాథ్, జైవర్ధన్ రెడ్డి, సాయి మహారాజు, అజయ్ గుప్తా, హరి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ లో పోమల్ గ్రామ యువకుల పాత్ర





నవా పేట్, లోకల్ గైడ్: - భారతదేశం, పాకిస్తాన్పై ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టి ప్రతిస్పందన చూపింది. ఈ ఆపరేషన్లో తెలంగాణ రాష్ట్రం, నవాపేట్ జిల్లా పోమల్ గ్రామ సైనికులు కీలక పాత్ర పోషించారు. పహెల్గాం ఘాటుకాన్ దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఈ కార్యాచరణలో పాల్గొన్న యువకులు తమ గర్వాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. సరిహద్దు విధుల్లో పోమల్ యువకులు రాజస్థాన్ సరిహద్దు (జైసల్మేర్): పి. విజయ్ కుమార్,జమ్ము సరిహద్దు (ఉధంపూర్, అఖ్నూర్): కె. రమేష్,కె. సురేష్,పంజాబ్ సరిహద్దు (పఠాన్కోట్, ఫిరోజ్పూర్) వి. లింగం కె. రవి,ఈ యువకులు సరిహద్దు ప్రాంతాల్లో తమ విధులను నిర్వర్తిస్తూ, ఆపరేషన్ సిందూర్లో భాగస్వామ్యం చేయడాన్ని తమ జీవితంలోని గొప్ప అవకాశంగా భావించారు.దేశ రక్షణకు తోడ్పడినందుకు గర్విస్తున్నామని వారు తెలిపారు. దేశసేవలో పోమల్ గ్రామం నవాపేట్ జిల్లాలోని పోమల్ గ్రామం అనేక సైనికోద్యోగాలను అందించింది. ఈసారి ఆపరేషన్ సిందూర్ ద్వారా మళ్లీ ఆ గ్రామం దేశసేవకు దోహదపడింది. సైనికుల కుటుంబాలు, గ్రామస్థులు వారి విజయానికి ఆనందం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన సైన్య శక్తిని ప్రపంచానికి చాటింది. ఈ విజయంలో పోమల్ గ్రామ యువకుల త్యాగం, సేవా భావన అభినందనీయం అంటూ ప్రశంసించారు.



## త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర




కొత్తగూడెం లోకల్ గైడ్ : దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి పట్టణంలోని రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్ర ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు తో పాటు మాజీ అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ తదితరులు పాల్గన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెహాల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత %-% ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని బైరెడ్డి తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జీవీకే మనోహర్ మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. లక్ష్మీదేపల్లి మార్కెట్ యార్డ్ నుంచి సూపర్ బజార్ రైల్వే స్టేషన్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. ఇరాలిలో పాల్గొన్న వాళ్లు లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. పట్టణ అధ్యక్షుడు సాగర్. వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 100 మంది మృతి



జెరూసలేం: గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ ఆర్మీ భీకర వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో గత 24 గంటల వ్యవధిలో మహిళలు, చిన్నారులు సహా 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. దాడుల్లో వందలాదిగా గాయపడ్డారని పేర్కొంది. గురువారం నుంచి కొనసాగుతున్న భీకర దాడుల్లో మొత్తం 250 మంది మృత్యువాతపడ్డారని ఆరోగ్య విభాగం వివరించింది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానిక దాడులు జరపడంతో ఖాన్‌యూనిస్, ఉత్తర గాజా, జబాలియాలోని శరణార్థి శిబిరంలో మొత్తం 100 మంది మృతి చెందినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 100 మందిలో ఒకే కుటుంబానికి చెందిన 9 మంది ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు చిన్నారులు మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 7వ తేదీ నుంచి మొదలైన ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 53 వేల మందికి పైగా చనిపోయినట్లు ఆరోగ్య విభాగం వెల్లడించింది. వీరిలో అత్యధికులు మహిళలు, చిన్నారులేనని వివరించింది. క్షతగాత్రుల సంఖ్య లక్షల్లోనే ఉంటుందని పేర్కొంది. ఉత్తర, మధ్య గాజాలోని వారిని నివాసాలు, టెంట్లు విడిచిపెట్టి వెళ్లాలని హెచ్చరికలు చేస్తూ భీకర దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ఆర్మీ కీలకమైన మరో ఆపరేషన్‌కు తెరతీసింది. లక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకునే ఆపరేషన్ 'గిడియన్ చారియట్స్'ను తమ సైన్యం పూర్తి సామర్థ్యంతో కొనసాగిస్తుందని రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లోనే వేలాదిగా ఇజ్రాయెల్ బలగాలు గాజాలో ప్రవేశించి ఆపరేషన్ మొద లుపెట్టనున్నాయి. ఇజ్రాయెల్ మిలటరీ ఆపరేషన్ ప్రకటనతో హమాస్ కాస్తంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా అన్ని అంశాలపైనా చర్చలకు సిద్ధమని ప్రకటించింది. ఖతార్ రాజధాని దోహాలో ఇజ్రాయెల్‌తో చర్చలకు హాజరవుతామని తెలిపింది. అయితే, పాలస్తీనా ఖైదీల విడుదల, గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం సంపూర్ణ ఉపసంహారణ తమ కీలక డిమాండ్లని స్పష్టం చేసింది.

## వారికి నా కంటే అందగాడు కనిపించలేదేమో!

### నీ తల్లికి తూటా దింపిందెవరు?



హైదరాబాద్: ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న పోరులో భాగంగా తన వంతు పాత్రను సమర్ధవంతంగా పోషిస్తున్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. పాకిస్తాన్ ట్రోలర్స్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇస్లాంలో హింసకు తావులేదని పదే పదే చెబుతున్న అసదుద్దీన్ పై పాకిస్తాన్ కు చెందిన పలువురు ట్రోలింగ్‌కు దిగారు. దీనికి ఓవైసీ నవ్వుతూనే అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. ' పాకిస్తాన్ లో ఉన్న వారికి భారత్ లో ఉన్న నేను మాత్రమే కనిపిస్తున్నాను. నా కంటే అందగాడు వారికి కనిపించలేదేమో. అందుకే నా ప్రసంగాలు వింటూ ఉన్నారు. నా ప్రసంగాలు విని మీ మెదడులో ఉన్న చెత్తను తీసేయండి. అది అందరికీ మంచిది. మీ అజ్ఞానం కూడా అంతమవుతుంది' అని అసదుద్దీన్ తెలిపారు.' 'మీపై పాకిస్తాన్ ట్రోలింగ్ ఎక్కువైంది కదా" ? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఓవైసీ నవ్వుతూ స్పందించారు. వారికి తన కంటే అందగాడు భారత్ లో కనిపించలేదేమో. అందుకే నా ప్రసంగాలను ట్రోల్స్ చేస్తున్నారు' అంటూ చమత్కరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల్లో భాగంగా అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదంపై భారత్ సాగిస్తున్న పోరాటానికి ఓవైసీ సిద్ధమవుతున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, ఆపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు ముందు జరిగిన అఖిలపక్ష సమావేశానికి ఓవైసీకి ఆహ్వానం చివరి నిమిషంలో అందింది. తొలుత ఓవైసీకి ఆహ్వానం అప్పట్నుంచీ పా అందలేదనే వార్తల నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి ఓవైసీని అఖిలపక్ష సమావేశానికి రమ్మని ఆహ్వానించారు. కిస్తాన్ దుశ్చర్యలను ఎండగడుతూనే ఉన్నారు అసదుద్దీన్ ఓవైసీ. పాకిస్తాన్ ఓ ఉగ్రవాద దేశంగా మారిపోయిందని, ఆ దేశం అర్థ శతాబ్దం వెనక్కి పోయిందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇలా సమయం వచ్చినప్పుడల్లా పాకిస్తాన్ తీరుపై ధ్వజమెత్తుతూనే ఉన్నారు ఓవైసీ.

## భారత్‌కి వ్యతిరేకంగా యూనస్ మరో కుట్ర..

## రహస్యంగా చైనా అధికారుల పర్యటన..



**న్యూఢిల్లీ,:** భారత్ అంటేనే ద్వేషంతో రగిలిపోతున్నాడు బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ యూనస్. షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయిన తర్వాత ఇతను భారత్ వ్యతరేక ప్రచారాన్ని బంగ్లాదేశ్‌లో ముమ్మరం చేశాడు. భారత్ అంటే పడని జమాతే ఇస్లామీ, బీఎన్పీ పార్టీ నేతల్ని తన సలహాదారుగా ఎంపిక చేసుకున్నాడు. ఆ తర్వాత, భారత ప్రత్యర్థి పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరుచుకుంటున్నాడు. 1970లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ సైన్యం చేసిన దురాగతాలను మరిచిపోయి స్నేహ హస్తం అందిస్తున్నాడు. ఇదిలా ఉంటే, బంగ్లాదేశ్ భారత్‌కి వ్యతిరేకంగా కొత్త కుట్రకు తెర తీసింది. భారత వ్యూహాత్మక ప్రాంతమైన "సిలిగురి కారిడార్(చికెన్ నెక్)" కి సమీపంలో బంగ్లాదేశ్ భూభాగంలో లాల్మొనిర్హాట్ ప్రాంతంలో ఒక వైమానిక స్థావరాన్ని చైనాకు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇది చైనా చేతిలో ఉంటే, భారత్‌కి ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఎందుకంటే, ఈ సిలిగురి కారిడార్ భారత్ మిగతా ప్రాంతాలతో ఈశాన్య రాష్ట్రాలను కలిపే ఇరుకైన మార్గం కేవలం 20 కి.మీ వెడల్పు ఉండే ఈ ప్రాంతాన్ని కట్ చేస్తే, ఈశాన్య రాష్ట్రాలకు సంబంధాలు నిలిచిపోయే అవకాశం ఉంది. తాజాగా, చైనా అధికారులు రహస్యంగా బంగ్లాదేశ్‌లో పర్యటించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఈ లాల్మొనిర్హాట్ ఎయిర్ బేస్‌ని చైనా అధికార బృందం సందర్శించినట్లు తెలుస్తోంది. ఇదే కాకుండా భారత సరిహద్దు ప్రాంతంలోని చికెన్ నెక్ కారిడార్ సమీపంలో ఇతర ప్రాంతాలను కూడా సందర్శించినట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. రెండో ప్రపంచ యుద్ధం నాటి ఈ వైమానిక స్థావరాన్ని పునరుద్ధరించడానికి, భారత సరిహద్దు నుండి కేవలం 20 కి.మీ దూరంలో ఉన్న రంగ్‌పూర్ డివిజన్‌లో ఉన్న ప్రదేశంలో విమానాశ్రయాన్ని నిర్మించడానికి బంగ్లాదేశ్ చైనా నుండి సహాయం కోరుతున్నట్లు సమాచారం. భారత నిఘా ఏజెన్సీలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి. ఈ స్థలాన్ని ప్రభుత్వ విమానాశ్రయంగా అభివృద్ధి చేస్తున్నారా..? లేదా ఫైటర్ పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి, ఫైటర్ జెట్స్ ఉంచేలా ఎయిర్ బేస్ అభివృద్ధి చేస్తున్నారా అనే దాని గురించి మరింత సమాచారం రావాల్సి ఉంది. ఈ స్థావరాన్ని భారత్‌కి వ్యతిరేకంగా చైనా, పాకిస్తా ఉపయోగించేందుకు బంగ్లాదేశ్ అనుమతిస్తుందా..? అనే దానిని పరిశీలిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ సైన్యం, ఐఎస్ఐ అధికారులు కూడా చికెన్ నెక్ సమీపంలోని రంగ్‌పూర్ డివిజన్‌ని సందర్శించారు.

## గుల్జార్‌హౌస్ ఘటన..

## పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్: చార్మినార్ గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతులకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహాతో కలిసి ఆయన ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. "ఈ ఘటనపై అన్ని శాఖల అధికారులతో చర్చిస్తూ, ఎప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ ద్వారా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు చెబుతున్నారు. ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే 6.17కి మొగల్‌పుర ఫైర్ ఇంజిన్ సిబ్బంది బయలుదేరి 6.20గంటలకు ప్రమాదస్థలికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. ఈక్రమంలో మొత్తం 11 ఫైర్ ఇంజిన్లతోపాటు ఒక రోబోను ఉపయోగించారు. 70 మంది ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. దీంతో ప్రమాద తీవ్రత మరింత పెరగకుండా నియంత్రించగలిగారు. ఈ ఘటన జరగడం అత్యంత దురదృష్టకరం. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.

# మళ్లీ చైనా 'నామకరణోత్సవం'



కయ్యానికి కాలుదువ్వటం, గిల్లికజ్జాలకు దిగటం చైనాకు అలవాటైన విద్య. అందులో భాగంగానే మన అరుణాచల్‌ప్రదేశ్ ప్రాంతాలకు మాండరిన్ పేర్లు తగిలించి మళ్లీ పేచీకి దిగింది. తమ దేశంలో పేర్లు మార్చుకుంటే అది అంతర్గత వ్యవహారమవుతుంది. దాని వెనక ఏ సెంటిమెంటువున్నదో బయటివారికి అనవసరం. కానీ పొరుగు ప్రాంతాలకు కొత్త పేర్లు ఆలోచించే భారాన్ని ఎందుకు నెత్తినేసుకున్నట్టు? ఏదైనా ప్రాంతాన్ని సొంతం చేసుకునేముందు ఆ ప్రాంతానికి తమదైన పేరు తగిలిస్తే సరిపోతుందని చైనా నేతలు భావిస్తున్నట్టున్నారు. సంబంధాలు మెరుగుపడతాయనుకున్న ప్రతిసారీ కొత్త పేచీకి దిగటం చైనాకు రివాజైంది. 2020లో గల్వాన్ లోయలో అకారణంగా ఘర్షణ లకు దిగి మన జవాన్లు 20మందిని బలితీసుకుంది. తాను కూడా మన జవాన్ల చేతుల్లో భారీ నష్టం చవిచూసింది. చర్చోపచర్చల తర్వాత ఇప్పుడిప్పుడే సంబంధాలు మెరుగవుతు న్నాయి. మానస సరోవర యాత్రకు మన యాత్రికులను అనుమతిస్తామని నాలుగేళ్ల తర్వాత ఇటీ వలే చైనా ప్రకటించింది. ఈలోగానే హఠాత్తుగా ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చింది. అరుణాచల్‌పై ఏదోరకంగా ఆధిప త్యాన్ని చాటుకునే ప్రయత్నం చేయటం, దాన్ని 'వివాదాస్పద ప్రాంతం'గా అభివర్ణించటం చైనా ఎప్పుడూ మానుకోలేదు. ఇరు దేశాల మధ్యా సుహృద్భావ సంబంధాలు ఏర్పడి అయిదు దశాబ్దాల వుతోంది. శిఖరాగ్ర సమావేశాలు జరగటం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదరటం, ఇరువైపులా పౌరులు రాకపోకలు సాగించటం వంటివన్నీ కొనసాగుతున్నాయి. కానీ మన అధినేతలెవరైనా అరుణాచల్ వెళ్లినప్పుడల్లా మతిభ్రమించినట్టు గొడవకు దిగటం అలవాటైంది. గగనతలాన్ని అతిక్రమించి అరుణాచల్‌లోకి చైనా యుద్ధ విమానాలు చొచ్చుకురావటం కూడా షరా మామూలే. ఈ చిత్ర విచిత్ర విన్యాసాల్లో భాగమే అరుణాచల్‌లోని ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టడం. మొదటగా 2017లో దీన్ని ప్రారంభించింది. అటు తర్వాత 2021నుంచి వరసగా ఇదే పని చేస్తోంది. మళ్లీ తాజాగా మరోసారి తన పైత్యాన్ని ప్రదర్శించింది. 2017లో మొత్తం ఆరు ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టింది. ఇంచుమించు ఆ రాష్ట్రం నలుదిక్కులావున్న ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. 2021లో 15 జనావాస ప్రాంతాలూ, నాలుగు పర్వతాలూ, రెండు నదులూ, ఒక పర్వతప్రాంత మార్గమూ ఎంపిక చేసుకుని మాండరిన్ పేర్లు పెట్టింది. 2023లో 11, ఆ మరుసటేడాది 30 ప్రాంతాలు ఎంపిక చేసుకుని పేర్లు మార్చింది. తాజాగా 27 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టింది. ఇందులో రెండు భూభాగాలూ, రెండు జనావాస ప్రాంతాలూ, అయిదు పర్వత శిఖరాలూ, రెండు నదులతోసహా అనేకం ఉన్నాయి. ఈసారి అదనపు విశేషం ఏమంటే... వీటిని పాలనాపరమైన సబ్ డివిజన్లుగా విభజించి ఏవి ఏ పరిధిలోకొస్తాయో ఏకరువు పెట్టింది. పైకి చూడటానికి ఇదంతా తెలివితక్కువతనంగా, పనికిమాలిన చర్యగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్తులో ఆ ప్రాంతాలు తనవేనని దబాయించటానికే ఇంత శ్రమ తీసుకుంటున్నదని వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులంటారు. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో దీవులకు కూడా ముందు ఈ మాదిరిగానే పేర్లు తగిలించి, అటుతర్వాత అవి ఎప్పటినుంచో తమవని పేచీకి దిగింది. జపాన్‌తోనూ సెంకాకు దీవుల విషయంలో ఇదే మాదిరిగా గొడవ ప్రారంభించింది. అరుణాచల్‌లో దాదాపు 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని తనదిగా చెప్పుకోవటం చైనాకు ఎప్పటినుంచో అలవాటు. మన దేశం బ్రిటిష్ వలసపాలకుల ఏలుబడిలోవుండగా 1914లో సిమ్లాలో భారత్, టిబెట్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం కుదిరింది. దాని ఆధారంగా ఉనికిలోకొచ్చిన మెక్‌మెహన్ రేఖ రెండు ప్రాంతాలనూ విభజిస్తుంది. ఆ సమయంలో చర్చల్లో పాల్గొన్న చైనా ప్రతినిధి ఇందుకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించాడు. అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చు కునే స్వాతంత్ర్యం టిబెట్‌కు లేదని వాదించాడు. 1949లో అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకొచ్చాక వారు కూడా ఈ వాదననే తలకెత్తుకున్నారు. చారిత్రకంగా అరుణాచల్... టిబెట్‌లో అంతర్భాగమని చెబుతూ అందుకు తవాంగ్, లాసాల్లోని బౌద్ధారామాల మధ్య ఉన్న సంబంధాలను ఏకరువు పెడుతోంది. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా భావిస్తూ తనదైన మాండరిన్‌లో జంగ్నాన్ అనటం, అక్కడివారికి విడి వీసాలు జారీచేయటం కూడా పాత ధోరణే. ఒకపక్క వాస్తవాధీనరేఖ వద్ద అయిదేళ్ల క్రితం జరిగిన ఘర్షణలపై చర్చలు సాగుతూ, ఇప్పుడి ప్పుడే సాధారణ పరిస్థితులు ఏర్పడుతుండగా మళ్లీ పేర్ల జోలికి పోవటంలో మతలబువుంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చైనా అందించిన ఆయుధ సామగ్రి సంగతి వెల్లడైంది. అవి మన త్రివిధ దళాల శక్తిముందు సరిపోలేదు. మనతో చెలిమికి చిత్తశుద్ధితో ప్రయత్ని స్తున్నట్టు కనబడుతూనే ఈ వివాదంలో పాక్ పక్షం చేరింది. ఈ సమయంలో పేర్ల వివాదం రాజేస్తే దృష్టి మళ్లించటం సులభమవుతుందని చైనా అంచనా వేసుకున్నట్టు కనబడుతోంది. వ్యూహాత్మకంగా అరుణాచల్ మనకెంతో ముఖ్యమైనది. ఈశాన్య భారత్‌కు ఇది రక్షణకవచంగా ఉపయోగపడు తుంది. ఈ ప్రాంతాన్ని ఎలాగైనా సొంతం చేసుకుంటే ఆగ్నేయాసియా దేశాలతో సాన్నిహిత్యం మరింత పెరుగుతుందని చైనా ఆశిస్తోంది. అదీగాక ఇక్కడ సహజవనరులు పుష్కలంగావున్నాయి. జల విద్యుదుత్పత్తికి వీలుంటుంది. ఈ ప్రాంత నదుల్ని గుప్పెట్లో పెట్టుకుంటే భవిష్యత్తులో నీటిని ఆయుధంగా వాడుకోవచ్చు. ఇంత దురాలోచనతో చైనా వేస్తున్న ఎత్తుగడలను మొగ్గలోనే తుంచటం, పేర్లు మార్చినంతమాత్రాన భౌగోళిక వాస్తవికతలు తారుమారు కావని చెప్పటం అవసరం.

# 'సుప్రీం'కు న్యాయ మీమాంస



కూడిన ఇద్దరు న్యాయ మూర్తుల ధర్మాసనం ఈ సంచలన తీర్పు వెలువరించింది. అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లులు నెలల తరబడి, ఏళ్ల తరబడి గవర్నర్ల వద్ద పెండింగ్‌లో వుండిపోవటం తమిళనాడు సమస్య మాత్రమే కాదు... విపక్షాల ఏలుబడిలో వున్న కొన్ని ఇతర ప్రభుత్వాల పరిస్థితి సైతం ఇలాగేవుంది. భిన్న సందర్భాల్లో సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేస్తూనే వచ్చింది. విస్తృత ప్రజా ప్రయోజనాలు ఇమిడివున్న అంశాల్లో వివరణ కోరడానికీ లేదా సందేహ నివృత్తికీ, రాష్ట్రాలమధ్య తలెత్తే వివాదాల్లో అభిప్రాయం కోరడానికీ 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' రూపంలో కేంద్రప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం ముందు వ్యాజ్యం దాఖలు చేస్తుంది. రాజ్యాంగంలోని

శాసనసభలు ఆమోదించి పంపే బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్లు నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్ణ యాన్ని ప్రకటించాలనీ, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టుగా భావించవచ్చని గత నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి కోర్టు మెట్లెక్కింది. ఈ తీర్పుపై కేంద్రప్రభుత్వం తాజాగా రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరింది. నిజానికి, ఆ తీర్పు ఇటీవల రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సాక్షాత్తూ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ దానిపై విరుచుకు పడ్డారు. 'ఈమధ్య ఒక తీర్పు ఏకంగా రాష్ట్రపతికే ఆదేశాలు జారీచేసింది. జడ్జీలే సూపర్ పార్లమెంటుగా వ్యవహరిస్తు న్నారు. ప్రజాస్వామ్య శక్తులే లక్ష్యంగా దాడి జరుగుతోంది' అంటూ విమర్శించారు. కీలకాంశాలపై రాజ్యాంగ న్యాయస్థానాలు వెలువరించే అసాధారణ తీర్పులు ఒక్కోసారి అసాధారణ పరిణా మాలకు దారి తీస్తాయి. తమ శాసనసభ ఆమోదించి పంపిన బిల్లుల్ని గవర్నర్ ఆర్.ఎన్. రవి ఎటూ తేల్చకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో

143(1) అధికరణ కింద వున్న ఈ అధికారాన్ని అరుదైన సందర్భాల్లో మాత్రమే కేంద్రం వినియోగించుకుంటుంది. ఈ తీర్పుద్వారా సుప్రీంకోర్టు తన అధికార పరిధిని దాటిందన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ నివేదనలో 14 ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులు తమ పరిశీలన కొచ్చినప్పుడు రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఏం చేయాలో రాజ్యాంగంలోని 200, 201 అధికరణలు నిర్దేశిస్తున్నాయి. వాటిననుసరించి బిల్లుల్ని ఆమోదించే లేదా తోసిపుచ్చే అధికారం వుంటుంది. 200 అధికరణ ప్రకారం బిల్లు గవర్నర్ పరిశీలనకొచ్చినప్పుడు 'సాధ్యమైనంత త్వరగా' దానిపై అభిప్రా యాన్ని ప్రకటించాలంటున్నది. దాన్ని నిరాకరించాక తిరిగి అదే రూపంలో రెండోసారి బిల్లు వచ్చిన పుడు గవర్నర్ తన ఆమోదాన్ని పెండింగ్‌లో వుంచరాదని చెబుతోంది. రెండోసారి వచ్చిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపినపక్షంలో ఏం చేయాలో 201 అధికరణ సూచిస్తోంది. ఆమో దానికి లేదా తిరస్కారానికీ అందులో నిర్దిష్టమైన వ్యవధిని సూచించటం లేదన్నది 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' ప్రస్తావిస్తోంది. అలాంటప్పుడు గవర్నర్లయినా, రాష్ట్రపతైనా మూణ్ణెల్లలోగా బిల్లులపై తమ నిర్ణయం ప్రకటించాలని, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టే భావించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తుందని ప్రశ్నిస్తోంది. పైగా ఇలాంటి ఆదేశాలు రాజ్యాంగ ధర్మాసనం ఇవ్వాలి తప్ప ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇవ్వొచ్చునా అనే సందేహాన్నీ వ్యక్తం చేసింది. మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని ఒక దార్శనిక పత్రంగా రూపొందించారు తప్ప మనల్ని మనం ఎలా పరిపాలించుకోవాలో... దేన్ని ఏవిధంగా ఆచరించాలో సూచించే నిబంధనల పత్రంగా తయారుచేయలేదు. కనుకనే ఆచరణలో ఎదురయ్యే సమస్యల్ని దృష్టిలో వుంచుకుని దానికి భాష్యం చెప్పుకోవటం, సవరించుకోవటం తప్పటం లేదు. మన కార్యనిర్వాహక వ్యవస్థ ఈ 75 ఏళ్ల ప్రస్థానంలో రాజ్యాంగానికి వందకుపైగా సవరణలు తీసుకురావాల్సి వచ్చిందంటేనే ఆసంగతి తెలుస్తోంది. ఇక సర్వోన్నత న్యాయస్థానం భిన్న సందర్భాల్లో వెలువరించిన తీర్పుల ద్వారా వివిధ అధికరణల విస్తృతిని పెంచింది. వీటన్నిటికీ రాజ్యాంగస్ఫూర్తే గీటురాయి. మన దేశంలో పటి ష్ఠమైన సహకార సమాఖ్య వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం ఆశించింది. కేంద్ర ప్రతినిధులుగా రాష్ట్రాల్లో గవర్నర్లు ఏం చేయాలో, రాష్ట్రపతి ఎలా వ్యవహరించాలో రాజ్యాంగంలోని అధికరణలు చెబుతున్నాయి. తమ ఆచరణ దేశంలో సహకార సమాఖ్య వ్యవస్థ పరిఢవిల్లాలని చెప్పే రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉంటున్నదో లేదో పరిశీలించుకోవాల్సిన అవసరం గవర్నర్లకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యే ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ఒక చర్యకు ఉపక్రమించినప్పుడు దాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవటం ఏ రకంగా సబబవుతుంది?ఇందువల్ల కేవలం ఒక రాజకీయపక్షం ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని పనిచేయకుండా నిరోధించటం మాత్రమే కాదు... ప్రజలిచ్చిన రాజకీయ అధికారాన్ని గుర్తించ నిరాకరించటం కూడా! ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిధిని దాటి, మందబలంతో దేశ భద్రతకు ముప్పు కలిగించే నిర్ణయాలు తీసుకుంటే వాటిని ఆపడాన్ని ఎవరూ ప్రశ్నించరు. కానీ ప్రజాహితం, వారి సంక్షేమం, భద్రత కోరి చేసే బిల్లుల్ని కూడా పెండింగ్‌లో వుంచటం ఏం సబబు? గవర్నర్లు తమవద్దకొచ్చే బిల్లుల్ని అకార ణంగా పెండింగ్‌లో వుంచటం సారాంశంలో రాజకీయ సమస్య. కనీసం దీన్ని గవర్నర్లవరకూ పరి మితం చేసి రాష్ట్రపతి ప్రమేయాన్ని నివారించి వుంటే బాగుండేది. కానీ రాష్ట్రపతి దగ్గర సైతం బిల్లులు పెండింగ్‌లో పడటం వల్ల సమస్య మరింత జటిలమైంది. తాజా నివేదనను పరిశీలించబోయే రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో ఏం చెబుతుందో వేచిచూడాలి.

# 'రిశాట్-1బి,' దిక్సూచి



ఒకప్పుడు దట్టమైన మేఘాలు కమ్మేసినా, చిమ్మచీకట్లు అలుముకున్నా భూమిని చూడలేని నిస్సహాయత. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు స్పష్టమైన సమాచారం కోసం ఎదురుచూపులు. కానీ ఇప్పుడు కాలం మారింది. ఒక చారిత్రక ఘట్టం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అలుపెరగని కృషితో రూపుదిద్దుకున్న ఒక అద్భుత సాంకేతిక చక్షువు మన జాతికి అండగా నిలవడానికి సిద్ధమవుతోంది. అదే 'రిశాట్- 1బి' -రాడార్ ఇమేజింగ్ శాటిలైట్. దీనికి ఇఒఎస్-09 గా కూడా పిలుస్తారు. మే 18, 2025 ఆ రోజు కోసం ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఆ రోజు ఉదయం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంనుంచి భారత కాలమానం ప్రకారం ఉదయం 6.59 గంటలకు జరగనుంది. ఇస్రో నమ్మకమైన వాహక నౌక పిఎస్ఎల్వి-సి 61, రిశాట్-1బిని గుండెల్లో పెట్టుకుని గగనసీమ వైపు దూసుకెళ్లనుంది. ఆ క్షణం ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతున్నది. శాస్త్రసాంకేతిక రంగంలో మన దేశం సాధిస్తున్న ప్రగతికి అది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని రోజులకే వస్తున్న ఈ ప్రయోగం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇది పాకిస్తాన్, చైనా వెంట భారతదేశ సున్నితమైన సరిహద్దులను పర్యవేక్షించడంలో, దేశంలోని విస్తారమైన తీరప్రాంతాలను కాపాడటంలో రక్షణ దళాలకు కీలకమైన శక్తిని ఇస్తుంది. ఇది భవిష్యత్ పథంలో ఒక దిక్సూచి అవుతుంది. కక్ష్యలోకి చేరిన తర్వాత రిశాట్-1బి సుమారు పదేళ్లపాటు మనకు సేవలందిస్తుందని అంచనా. ఇది అందించే సమాచారం, చిత్రాలు మన దేశ భవిష్యత్ ప్రణాళికలకు దిక్సూచిగా మారతాయి. ఇస్రో ఇప్పటికే నాసాతో కలిసి 'నిసార్' అనే మరో అత్యాధునిక రాడార్ ఉపగ్రహాన్ని రూపొందిస్తోంది. రిశాట్-1బి విజయం ఆ భవిష్యత్ ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.

రిశాట్ ప్రస్థానం ఒక్క రోజులో మొదలైంది కాదు.

దశాబ్దాల శాస్త్రవేత్తల మేధోమథనం, అలుపెరగని పరిశోధనల ఫలం ఇది. సాధారణ ఉపగ్రహ కెమెరాలకు కొన్ని పరిమితులున్నాయి. అవి సూర్యరశ్మి ఉన్నప్పుడు, ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు మాత్రమే భూమిని స్పష్టంగా చూడగలవు. కానీ దేశరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక సమయాల్లో ప్రతిక్షణం సమాచారం అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన ఇస్రో, రాడార్ సాంకేతికత వైపు అడుగులు వేసింది. రాడార్ తరంగాలు మేఘాలను, చీకటిని ఛేదించుకుని ప్రయాణించి భూమిని స్పష్టంగా చిత్రీకరించగలవు ఇదే రిశాట్ శ్రేణికి పునాది. 2008 ముంబై దాడుల తర్వాత, దేశభద్రతకు నిరంతర నిఘా ఎంత అవసరమో యావత్ జాతికి తెలిసొచ్చింది. తక్షణ అవసరాలరీత్యా, 2009లో 'రిశాట్-2' (ఇజ్రాయెల్ సహకారంతో) అంతరిక్షంలోకి వెళ్లింది. అది ఎక్స్-బ్యాండ్ రాడార్‌తో మన సరిహద్దులకు ఒక కవచంలా నిలిచింది. ఆ తర్వాత పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సి-బ్యాండ్ రాడార్‌తో 'రిశాట్-1'ను 2012లో ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఇది ప్రధానంగా వ్యవసాయం, అటవీ సంపద, వరదల అంచనా వంటి పౌర సేవలకు అంకితమై, అన్నదాతలకు, ప్రకృతి పరిరక్షకులకు నేస్తమైంది. ఈ విజయాల స్ఫూర్తితో మరింత ఆధునిక పరిజ్ఞానంతో రిశాట్-2బి, రిశాట్-2బిఆర్1 వంటి ఉపగ్రహాలు మన రక్షణ, పర్యవేక్షణ సామర్థ్యాన్ని ఇనుమడింపజేశాయి. ఈ అద్భుత పరంపరలో మరో కలికితురాయిగా మునుపటి ఉపగ్రహాల అనుభవాన్ని ఆధునిక సాంకేతికతను రంగరించి 'రిశాట్-1బి' రూపుదిద్దుకుంది. ఇది కేవలం ఒక ఉపగ్రహం కాదు, అంతరిక్షంలో మన జాతికి అదనపు నేత్రం. దీనిలో అమర్చిన అత్యాధునిక సి-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ దీని ప్రత్యేకత. ఈ రాడార్‌కు ఒక విశిష్టశక్తి ఉంది %-% అది పగలు-రాత్రి, ఎండా-వాన, మంచు-పొగమంచు తేడా లేకుండా భూమిని అత్యంత స్పష్టంగా చూడగలదు. ఒకప్పుడు సైనికుడు సరిహద్దులో చిన్న కదలికను పసిగట్టాలన్నా, విపత్తు సమయంలో సహాయక బృందం మారుమూల గ్రామానికి దారి కనుక్కోవాలన్నా ఎన్నో సవాళు ్ల. కానీ రిశాట్-1బి తన ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లతో ఈ సవాళ్లను అధిగమించనుంది. ఒకవైపు అత్యంత సూక్ష్మమైన వస్తువులను కూడా గుర్తించగల 'సూపర్ ఫైన్' చిత్రాలను అందిస్తూనే మరోవైపు విశాలమైన ప్రాంతాలను వేగంగా స్కాన్ చేసి పరిస్థితిని అంచనా వేయగలదు. సుమారు 1710 కిలోల బరువుతో భూమికి 529 కిలోమీటర్ల ఎత్తులో తన కక్ష్యలో పరిభ్రమిస్తూ, నిరంతరాయంగా మన భూభాగాన్ని కాపలా కాయనుంది. రిశాట్-1బి కేవలం ఒక సాంకేతిక అద్భుతమే కాదు, అది మన జాతి ప్రగతికి, భద్రతకు ఒక రక్షా కవచం. దేశ రక్షణలో అభేద్యమైన కోటగా ఉండబోతుంది. మన సరిహద్దుల వెంబడి జరిగే అనుమానాస్పద కదలికలను, శత్రువుల కుయుక్తులను ఇది క్షణాల్లో పసిగట్టగలదు. ఉగ్రవాద శిబిరాలపై డేగ కన్ను వేసి, మన భద్రతా దళాలకు అమూల్యమైన సమాచారాన్ని అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో సహాయపడుతుంది. సముద్ర తీరంలో అక్రమ చొరబాట్లను, స్మగ్లింగ్‌ను అరికట్టడంలో దీని పాత్ర కీలకం. విపత్తుల సమయంలో ఆపద్బాంధవుడు అవుతుంది. వరదలు ముంచెత్తినప్పుడు, తుఫానులు విరుచుకుపడినప్పుడు, కొండచరియలు విరిగిపడినప్పుడు, దట్టమైన మేఘాల చాటున ఏం జరుగుతుందో తెలియక సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది. అప్పుడు రిశాట్-1బి తన రాడార్ చూపుతో ఆ చీకట్లను చీల్చి ప్రభావిత ప్రాంతాలను స్పష్టంగా చూపిస్తుంది. ఎక్కడ ఎంత నష్టం జరిగిందో ఎక్కడ ప్రజలు చిక్కుకుపోయారో కచ్చితంగా చెప్పి, సహాయక బృందాలు వేగంగా స్పందించడానికి మార్గం సుగమం చేస్తుంది. వ్యవసాయంలో కూడా రిశాట్-1బిది కీలక పాత్ర. ఏ పంట ఎంత విస్తీర్ణంలో ఉందో, పంటల ఆరోగ్యం ఎలా ఉందో, భూమిలో తేమ శాతం ఎంత ఉందో ఇది కచ్చితంగా అంచనా వేస్తుంది. దీనివల్ల ప్రభుత్వాలు ఆహార భద్రతకు ప్రణాళికలు రచించుకోవచ్చు, రైతులకు సరైన సలహాలు అందించి, అధిక దిగుబడులు సాధించడానికి తోడ్పడవచ్చు. ఈ విధంగా అన్నదాతకు ఆప్తమిత్రుడు కాబోతుంది. ప్రకృతి పరిరక్షణలో భాగస్వామిగా అడవుల నరికివేతను, కార్చిచ్చులను పసిగట్టడంలో మన అటవీ సంపదను కాపాడుకోవడంలో ఇది సహాయపడుతుంది. పట్టణ ప్రణాళికలో, జలవనరుల నిర్వహణలో దీని సేవలు అమూల్యం. రిశాట్-1బి ప్రయోగం కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాదు. అది స్వావలంబన దిశగా భారతదేశం వేస్తున్న మరో దృఢమైన అడుగు. మన శాస్త్రవేత్తల ప్రతిభకు, మన దేశపు ఆకాంక్షలకు అది నిదర్శనం. అంతరిక్షంలో మన అకుంఠిత నేత్రంగా మారి, ఈ దేశాన్ని సదా కాపాడుతూ, ప్రగతి పథంలో నడిపించాలని ఆశిద్దాం. ఈ ప్రస్థానం, భావి తరాలకు స్ఫూర్తినిస్తూ భారతదేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయడం ఖాయం. జై భారత్ !

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. భవనంలో చిక్కుకున్న 53 మంది!



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని మైలార్ దేవ్ పల్లెలో మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.. మూడంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భవనంలో 53 మంది చిక్కుకున్నారు. భవనం నుంచి బయటికి వెళ్లేందుకు ఉన్న మెట్ల దగ్గరే భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనంలోని వాళ్లంతా.. టెర్రస్ పైకి వెళ్లి ఆహాకారాలు చేశారు. సంఘటన స్థలానికి మూడు ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. లాడర్స్ ద్వారా టెర్రస్ పైన ఉన్న వాళ్ళని కిందికి దించారు. రెండవ అంతస్తు లో ఉన్న వాళ్ళందరిని మెట్ల ద్వారా కిందికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది మొత్తం 53 మందిని రక్షించారు. అందులో 20 మంది చిన్న పిల్లలు ఉన్నారు. సకాలంలో భవనం వద్ద చేరి మంటలార్పడంతో 53 మంది ప్రాణాలతో బయటపడ్డారు. కాగా.. హైదరాబాద్‌లోని పాతబస్తీ మీర్‌చౌక్‌లో ఈరోజు ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 17 మంది దుర్మరణం చెందారు. గుల్జార్‌హౌస్ సమీపంలోని ఒక భవనంలో ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మొత్తం నాలుగు కుంటుంబాల సభ్యులు మంటల్లో చిక్కుకున్నారు. భవనంలో మొత్తం 30 మంది సభ్యులు ఉండగా.. అందులో రెస్క్యూ సిబ్బంది 10 మందిని కాపాడారు. మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో 10 మంది స్పృహ తప్పి అక్కడే పడిపోయారు.ı

# ఓల్డ్ సిటీలో అగ్ని ప్రమాదం.. బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక ఆదేశం..



**హైదరాబాద్, :** హైదరాబాద్ అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఓల్డ్ సిటీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన వివరాలు తెలిసి అత్యంత షాక్‌కు, బాధకు గురయ్యానన్నారు. ఈ విషాద ఘటన హృదయవిదారకంగా ఉందని.. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ అగ్నిప్రమాదం త్వరగా అదుపులోకి రావాలని ఆశిస్తూ, ప్రార్థిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని క్షతగాత్రులకు మెరుగైన ఉచిత చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ అగ్నిప్రమాదం నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక ఆదేశాలిచ్చారు. పార్టీ శ్రేణులు ఈ సంక్షోభ సమయంలో అవసరమైన ఏ సహాయానికైనా అందుబాటులో ఉంటారన్నారు.. ఈ ఘటనలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పనిచేస్తారని చెప్పారు. స్థానిక బీఆర్ఎస్ నేతలకు ప్రమాద స్థలం వద్ద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ఈ అగ్నిప్రమాదానికి కారణాలను లోతుగా విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓల్డ్ సిటీతో పాటు హైదరాబాద్ నగరంలో అగ్ని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, అగ్నిమాపక శాఖ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ విషాద సమయంలో హైదరాబాద్ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి, బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# పవన్ రిక్వెస్ట్ కు సై- ఆ బెడదకు చెక్



**అమరావతి,:** ఏపీకి కర్ణాటక ప్రభుత్వం ఆరు కుంకీ ఏనుగులను బహూకరించనుంది. ఈ నెల 21వ తేదీన బెంగళూరులోని వాటిని ఏపీకి అప్పగించనుంది కర్ణాటక. దీనికోసం బెంగళూరులోని విధానసౌధ వద్ద ఓ భారీ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే హాజరుకానున్నారు. ఏపీ తరఫున అటవీ మంత్రిత్వ శాఖను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇందులో పాల్గొననున్నారు. ఆయన సమక్షంలో కర్ణాటక ప్రభుత్వం ఈ ఆరు ఏనుగులను అప్పగించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు మంత్రి ఈశ్వర్ ఖండ్రే వెల్లడించారు. రంజన్, దేవా, మాస్తి, కరుణ, కృష్ణ, అభిమన్యు అనే ఏనుగులు కర్ణాటక నుంచి ఏపీకి రానున్నాయి. రంజన్, దేవా, మాస్తి, కరుణ ఏనుగులను కొడగు జిల్లాలోని దుబారె ఎలిఫెంట్ క్యాంప్ నుంచి తరలించనున్నారు. కృష్ణ, అభిమన్యును శివమొగ్గ జిల్లాలోని సక్రెబైలు నుంచి తీసుకొస్తారు. తొలుత వాటిని చిత్తూరుకు తరలిస్తారు. ఇవన్నీ కూడా కుంకీ ఏనుగులు. అంటే- ఇతర ఏనుగుల గుంపును ఇవి నియంత్రించగలుగుతాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అటవీ ఏనుగులు తరచూ జనావాసాల్లోకి రావడం పంట పొలాలను ధ్వంసం చేస్తోన్న నేపథ్యంలో.. వాటిని నియంత్రించడానికి ఈ కుంకీ ఏనుగులను ఏపీ ప్రభుత్వం తీసుకుని రానుంది. ఈ ఏనుగులతో పాటు వాటి మావటులు ఏపీకి వస్తారు. కొద్దిరోజుల పాటు ఇక్కడే ఉంటారు. ఇక్కడి వాతావరణానికి అలవాటు పడటం, ఆ ఏనుగుల గురించి అటవీ సిబ్బంది, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన తరువాత వాళ్లు మళ్లీ స్వరాష్ట్రానికి తిరిగి వెళ్తారని తెలుస్తోంది. ఏనుగుల గుంపు జనావాసాలకు తరలిరావడం కర్ణాటకలో కూడా సర్వ సాధారణమే. చామరాజనగర, కొడగు, హాసన్, మైసూరు, చిక్ మగళూరు వంటి జిల్లాల్లో అవి తరచూ గ్రామాలు, పంటపొలాలపై దండెత్తుతుంటాయి. అలాంటి సమస్య ఇక్కడా ఉన్నప్పటికీ- కర్ణాటక ప్రభుత్వం కుంకీ ఏనుగులను ఏపీకి తరలించడం పట్ల విమర్శలు తలెత్తుతున్నాయి. గత ఏడాది ఆగస్టు 8వ తేదీన పవన్ కళ్యాణ్.. బెంగళూరులో సిద్ధరామయ్య, మంత్రి ఈశ్వర్ ఖండ్రేలను కలిసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని అటవీ సిబ్బందికి, ఏనుగులను నియంత్రించే కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలని అప్పట్లో కోరారు. సెప్టెంబర్ 27వ తేదీన ఈశ్వర్ ఖండ్రే కూడా విజయవాడలో పవన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏనుగుల అప్పగింతకు సంబంధించి ఈ రెండు రాష్ట్రాల మధ్య అవగాహన ఒప్పందం కుదరింది.

# పవర్ ఉంటేనే ప్రపంచం శాంతి భాష వింటుంది



**న్యూఢిల్లీ,:** భారతదేశం ప్రపంచ సామరస్యానికి, సంక్షేమానికి దృఢంగా కట్టుబడి ఉన్న సమయంలో, ప్రస్తుతం ప్రపంచం భారతదేశ పవర్‌ని చూసిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న వ్యక్తి నుంచి మాత్రమే "ప్రేమ భాష" అర్థమవుతుందని ఆయన అన్నారు. పవర్ ఉంటేనే ప్రపంచం శాంతిని వింటుందని అన్నారు. జైపూర్‌లోని హర్మారాలోని రవినాథ్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌పై ఇటీవల భారత్ నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" గురించి మాట్లాడుతూ.. భారత్ ఎవరిని ద్వేషించదు, కానీ మీకు అధికారం ఉన్నప్పుడు మాత్రమే ప్రపంచ ప్రేమ, సంక్షేమం యొక్క భాషను వింటుంది అమని, ఈ స్వభావాన్ని మార్చలేని అన్నారు. ఇది ప్రపంచ స్వభావము, కాబట్టి ప్రపంచ సంక్షేమం కోసం, మనం శక్తివంతంగా ఉండాలి, ప్రపంచం మన బలాన్ని చూసింది అని అన్నారు. "ప్రపంచ సంక్షేమమే మన మతం. ఇది ముఖ్యంగా హిందూ మతం యొక్క దృఢమైన విధి" అని భగవత్ అన్నారు. భారతదేశ పాత్ర అన్నయ్య పాత్ర అని, ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం పనిచేస్తుందని చెప్పారు. శ్రీలంక, నేపాల్, మాల్దీవులు సంక్షోభాన్ని ఎదుర్కుంటున్నప్పుడు భారత్ సహాయం చేసిందని చెప్పారు.

# భారత్, అఫ్ఘాన్ స్నేహ గీతం

**అఫ్ఘాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడిన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్**

**పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు కృతజ్ఞతలు**

**పాకిస్తాన్‌ను ఏకాకిని చేసే దిశగా భారత్ వ్యూహరచన**

**ప్రాంతీయ ప్రయోజనాల కోసం అఫ్ఘాన్‌కు స్నేహహస్తం**

**రెండు దేశాల మధ్య మరింత బలపడనున్న సంబంధాలు**

శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా భారత్, అఫ్ఘానిస్తాన్ దేశాలు స్నేహగీతం పాడుకుంటున్నాయి. శతాబ్దాల క్రితం అఖండ భారత్‌లో భాగమైన రెండు దేశాల మధ్య మళ్లీ సంబంధాలు బలపడే సూచనలు కనిపిస్తున్నాయి. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తాజాగా అఫ్ఘానిస్తాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2021 ఆగస్టులో తాలిబన్లు అఫ్ఘానిస్తాన్‌ను మరోసారి ఆక్రమించిన తర్వాత అక్కడి మంత్రితో అధికారికంగా మాట్లాడడం ఇదే మొదటిసారి కావడం విశేషం. భవిష్యత్తులో రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడడం ఖాయమని చెప్పడానికి ఇదొక నిదర్శనమని నిపుణులు పేర్కొంటున్నారు. అఫ్ఘాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం పట్ల భారత్ ఇటీవల సానుకూల వైఖరి ప్రదర్శిస్తోంది. ఇది మున్ముందు పూర్తిస్థాయి వ్యూహాత్మక ద్వైపాక్షిక బంధంగా మారిన ఆశ్చర్యం లేదు. 1999లో ఉగ్రవాదులు భారత విమానాన్ని హైజాక్ చేసి, అఫ్ఘానిస్తాన్‌లోని కాందహార్‌లో దించిన సంగతి తెలిసిందే. ప్రయాణికులను రక్షించడానికి సైనిక ఆపరేషన్ చేపట్టేందుకు భారత్ సిద్ధపడగా, అప్పటి తాలిబన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. దాంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు చాలావరకు తెగిపోయాయి. తదనంతర పరిణామాల నేపథ్యంలో రెండు దేశాలు మళ్లీ ఒక్కటవుతున్నాయి.

తాలిబన్ల రాకతో దెబ్బతిన్న సంబంధాలు

శతాబ్దాల పాటు అఖండ భారత్‌లో అంతర్భాగంగా కొనసాగిన అఫ్గనిస్తాన్ 18వ శతాబ్దంలో ప్రత్యేక దేశంగా విడిపోయిందని చరిత్రకారులు చెబుతుంటారు. అమెరికా, రష్యా మధ్య ఆధిపత్య పోరుకు అఫ్ఘాన్ ఒక వేదికగా మారింది. చాలా ఏళ్లపాటు ఈ పోరాటం కొనసాగింది. 1973లో అఫ్గాన్ రిపబ్లిక్ దేశంగా అవతరించింది. అఫ్ఘాన్‌ను భారత్ అధికారికంగా గుర్తించింది. తమ మిత్రదేశంగా ప్రకటించింది. 1996 దాకా ఇరుదేశాల మధ్య ఎలాంటి విభేదాలు తలెత్తలేదు. సాధ్యమైనంత వరకు పరస్పరం సహకరించుకున్నాయి. 1996లో తాలిబన్ల ప్రాబల్యం మొదలైంది. పాకిస్తాన్ అండతో తాలిబన్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అఫ్ఘాన్‌లో తాలిబన్ సర్కార్‌ను గుర్తించేందుకు భారత్ నిరాకరించింది. విమానం హైజాక్ ఘటన తర్వాత పరిస్థితి దిగజారింది. భారత్-అఫ్ఘాన్ సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి. ఆ తర్వాత అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రంపై అల్‌ఖైదా ఉగ్రవాదుల దాడి, అఫ్ఘాన్‌పై



అమెరికా యుద్ధం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమెరికా మద్దతుతో అఫ్ఘాన్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. 2021లో అమెరికా తన సేనలను అఫ్ఘాన్ నుంచి ఉపసంహరించుకోవడంతో తాలిబన్లు గద్దెనెక్కారు.

## ఇన్నాళ్లూ రహస్యంగా చర్చలు!

మళ్లీ అధికారంలోకి వచ్చిన తాలిబన్లతో భారత ప్రభుత్వం తొలుత అంటీముట్టనట్లుగానే వ్యవహరించింది. వేచి చూసే ధోరణి అవలంబించింది. భారత్%-%అఫ్ఘాన్ మధ్య సంబంధాలు మానవతా సాయం, సాంస్కృతిక, క్రీడల రంగానికే పరిమితం అయ్యాయి. అఫ్ఘాన్ క్రికెటర్లు ఇండియాలో పోటీల్లో పాల్గొన్నారు. ఇరుదేశాల మధ్య చాలాసార్లు రహస్యంగా చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. కానీ, భారత్ వాటిని ఖండించింది. మరోవైపు సంబంధాలు మెరుగవుతున్న సూచనలు స్పష్టంగా కనిపించాయి. ఈ ఏడాది జనవరి 8వ తేదీన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ అఫ్గాన్ విదేశాంగ మంత్రితో సమావేశమయ్యారు. పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సైతం అఫ్గాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. ప్రాంతీయ ప్రయోజనాల కోణంలో అఫ్ఘాన్‌ను సన్నిహిత దేశంగా మార్చుకోవాలని భారత్ భావిస్తున్నట్లు సమాచారం.

పాకిస్తాన్‌కు ఇక ముసళ్ల పండుగే

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గత నెల 22వ తేదీన ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను పొట్టనపెట్టుకున్నారు. ఈ దాడికి పాకిస్తాన్ నుంచే కుట్ర జరిగినట్లు భారత్ గుర్తించింది. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను అంతం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను, వైమానిక స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్రవాదం పీడను శాశ్వతంగా వదిలించుకోవడంతోపాటు దక్షిణాసియాలో తనకు తలనొప్పిగా మారిన పాకిస్తాన్‌ను ఏకాకిని చేసే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగానే అఫ్ఘానిస్తాన్‌కు స్నేహహస్తం అందిస్తోంది. రాబోయే రోజుల్లో భారత్, అఫ్ఘాన్ మరింత సన్నిహితంగా మారితే పాకిస్తాన్‌కు ఇక్కట్లు తప్పవని నిపుణులు అంటున్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలని భారత్, అఫ్గాన్ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## పాక్-అఫ్ఘాన్ మధ్య రగులుతున్న విభేదాలు

తాలిబన్లకు తండ్రి లాంటి పాకిస్తాన్, తాలిబన్ల పాలనలో ఉన్న అఫ్ఘానిస్తాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలు రగులుతున్నాయి. ఇరుదేశాల మధ్య సరిహద్దు గొడవలు ముదురుతున్నాయి. తాలిబన్లు తమ చెప్పుచేతల్లో ఉండకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తుండడం పాకిస్తాన్ జీర్ణించుకోలేకపోతోంది. ఇస్లామాబాద్, కాబూల్ నడుమ సంబంధాలు వేగంగా పతనమవుతున్నాయి. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్(టీటీపీ) అనే సంస్థ పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూంక్వా, బలూచిస్తాన్ ప్రావిన్స్‌ల్లో ఇటీవల దాడులకు పాల్పడింది. టీటీపీకి తాలిబన్ సర్కారు అండదండలు ఉన్నాయని పాక్ ఆరోపిస్తోంది. అఫ్గాన్ గడ్డపైనుంచే టీటీపీ కార్యకలాపాలు సాగిస్తోందని మండిపడుతోంది. టీటీపీ దాడులకు ప్రతీకారంగా గత ఏడాది డిసెంబర్‌లో పాక్ సైన్యం అఫ్ఘాన్‌లోని పాక్తీకా ప్రావిన్స్‌లో వైమానిక దాడులు నిర్వహించింది. ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పాక్ ప్రకటించింది. ఈ దాడుల పట్ల తాలిబన్లు తీవ్రంగా స్పందించారు. పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మరోవైపు సరిహ ద్దుల్లో కంచె వేసేందుకు పాక్ ప్రయత్నిస్తుండగా, తాలిబన్లు అడ్డుకుంటున్నారు. బ్రిటిష్ పాలకులు నిర్ధారించిన డురాండ్ లైన్‌ను సరిహద్దు రేఖగా ఇస్లామాబాద్ గుర్తిస్తుండగా, అఫ్గాన్ అందుకు ఒప్పుకోవడం లేదు. మరోవైపు 2023లో వేలాది మంది అఫ్గాన్ శరణార్థులను పాక్ ప్రభుత్వం బలవంతంగా బ యటకు వెళ్లగొట్టింది. ఈ వ్యవహారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# ట్రంప్ మరో పిడుగు.. 5 శాతం రెమిటెన్స్ పన్ను

**గ్రీన్‌కార్డుదారులకు కూడా వర్తింపు**

**జూలై 4 నుంచి అమలయ్యే అవకాశం**

**ఏటా రూ.3 లక్షల కోట్లు పంపే ఎన్నారైలు**

**వాటిపై ఆధారపడే కుటుంబాలకు కష్టకాలమే**

**యూఎస్‌కు మాత్రం రూ.15 వేల కోట్ల ఆదాయం**

మీరు అమెరికాలో ఉంటున్నారా? భారత్‌లోని మీ కుటుంబానికి ప్రతి నెలా డబ్బులు పంపుతున్నారా? అయితే ఇకపై మరో పన్ను బాదుడుకు సిద్ధంగా ఉండండి. అలా పంపే ప్రతి లక్ష రూపాయలకూ రూ.5 వేల చొప్పున ట్రంప్ ముక్కు పిండి మరీ వసూలు చేయనున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భారత అమెరికన్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న అధ్యక్షుడు ఈ మేరకు ప్రతిపాదనను తాజాగా తెరపైకి తెచ్చారు. దాని ప్రకారం అమెరికాలోని వలసదారులు తమ మాతృదేశాలకు పంపే మొత్తాలపై 5 శాతం పన్ను విధించనున్నారు. అమెరికా పౌరులు కానివారందరికీ ఇది వర్తిస్తుంది. గ్రీన్‌కార్డుదారులతో పాటు హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 తదితర వీసాలపై అక్కడ ఉంటున్న భారతీయులంతా ఈ నిర్ణయంతో తీవ్రంగా ప్రభావితులవుతారు. ట్రంప్ దీనికి 'వన్ బిగ్, బ్యూటిఫుల్ బిల్' అని పేరు పెట్టుకుని మురిసిపోతున్నారు. ఈ బిల్లుకు అధికార రిపబ్లికన్లు మద్దతిస్తుండగా ఎన్నారైల మద్దుతుదారుగా పేరున్న విపక్ష డెమొక్రటిక్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బిల్లు ప్రస్తుతం ప్రతినిధుల సభ పరిశీలనలో ఉంది. అక్కడ, అనంతరం సెనేట్‌లో ఆమోదముద్ర పడితే జూలై 4 నుంచి అమల్లోకి వస్తుంది.

## మనోళ్లకు పెద్ద దెబ్బ

అమెరికాలో ఉంటున్న భారతీయుల సంఖ్య 45 లక్షల పై చిలుకే. వారిలో చాలామంది ఉన్నత స్థాయి ఉద్యోగులు, వ్యాపారవేత్తలు తదితరులే. వాళ్లు భారత్‌కు ఏటా భారీ మొత్తాలు పంపుతుంటారు.



మామూలు ఉద్యోగులు చేసేవాళ్లు కూడా భారత్‌లోని తమ కుటుంబాల పోషణ, తల్లిదండ్రుల వైద్య ఖర్చులు తదితరాల నిమిత్తం ప్రతి నెలా టంచనుగా డబ్బులు పంపుతుంటారు. ఇక్కడ రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెడుతుంటారు. రెమిటెన్స్ పన్ను దెబ్బకు ఇకపై మనవాళ్లు పంపే మొత్తాలు భారీగా తగ్గడం ఖాయమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా మన విదేశీ మారకద్రవ్య నిల్వలపైనా ప్రతికూల ప్రభావం పడవచ్చంటున్నారు. "భారత్ తిరిగొచ్చి ఇక్కడే స్థిరపడాలని భావించే అమెరికా ఎన్నారైలు సంపాదించే ప్రతి డాలర్‌పైనా 5 శాతం కోత పడ్డట్టే లెక్క. భారీ మొత్తాలు పంపే ఆలోచనలో ఉన్నవాళ్లు జూలైకి ముందే ముగించుకోవడం మేలు" అని సూచిస్తున్నారు.

## జీవనాధారంపై దెబ్బ

రెమిటెన్సుల పన్ను వర్తింపు విషయమై ప్రతిపాదనలో ఎలాంటి మినహాయింపులూ ప్రతిపాదించలేదు. కనుక ఎంత తక్కువ మొత్తం పంపినా బాదుడు ఖాయమే. దాంతో వాటిపైనే ఆధారపడే ఎన్నో భారత కుటుంబాలను ఇది తీవ్రంగా ప్రభావితం చేయనుంది. "పిల్లల్ని అమెరికా పంపిన తల్లిదండ్రుల్లో చాలామంది వారిపైనే ఆధారపడి ఉంటారు. ఇంటి అద్దె, లేదా ఈఎంఐలు మొదలుకుని వైద్య ఖర్చుల దాకా పిల్లలు నెల నెలా పంపే డబ్బులే ఆధారం. రెమిటెన్సులంటే కేవలం ఆర్థిక కార్యకలాపాలు కావు. లక్షలాది మందికి జీవనాధారాలు. దీన్ని ఆ మానవీయ కోణం నుంచి చూడాలి. కానీ ట్రంప్ పక్కా వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారు" అంటూ ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నారై రెమిటెన్సులపై బాగా ఆధారపడే మన రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ తదితర రంగాలపై ప్రతికూల ప్రభావం ఖాయమని చెబుతున్నారు.

రెమిటెన్సుల్లో భారతే టాప్

ప్రపంచం మొత్తంలో విదేశాల నుంచి అత్యధికంగా రెమిటెన్సులు వచ్చేది భారత్‌కే. 2024లో వాటి మొత్తం ఏకంగా 130 బిలియన్ డాలర్లు! అంటే దాదాపు రూ.10.7 లక్షల కోట్లు. అందులో 28 శాతం, అంటే రూ.3 లక్షల కోట్ల (32 బిలియన్ డాలర్ల) మేరకు వాటా భారత అమెరికన్లదే. ఆ లెక్కన 5 శాతం రెమిటెన్సు పన్ను రూపేణా అమెరికాకు ఏటా ఒక్క ఎన్నారైల మీదే అప్పనంగా రూ.15 వేల కోట్ల ఆదాయం సమకూరనుంది!

## అక్రమ పన్నే!

రెమిటెన్స్ పన్ను విధింపు చట్టారీత్యా చూసినా సరికాదన్నది ఆర్థిక నిపుణుల వాదన. "ఇది చాలా అన్యాయమైన ప్రతిపాదన. వేలాది మైళ్లు వలస వెళ్లి అనేక కష్టాలకోర్చి తమవారికి అండగా నిలుస్తున్నందుకు, స్వదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నందుకు శిక్షిస్తున్నట్టుగా ఉంది. పైగా అమెరికాకు అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర పన్నులు చెల్లించిన మీదట మిగుల్చుకున్న మొత్తంపై దీన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఇది కచ్చితంగా అక్రమమే. ఇందులో రాజకీయ ఉద్దేశాలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి" అని వారంటున్నారు. ఈ ప్రతిపాదనపై డెమొక్రాట్ సభ్యులు కాంగ్రెస్‌లో తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చారు. వలస సమాజాలను, ముఖ్యంగా అల్పాదాయ కుటుంబాలను ఈ పన్ను అన్యాయంగా పీల్చి పిప్పి చేస్తుందని వాదించారు. మితవాద రిపబ్లికన్లు కూడా వారితో గొంతు కలుపుతున్నారు.

# ఏటీఎంలకు డిజిటల్ గ్రహణం!

దేశంలో డిజిటల్ లావాదేవీల విప్లవం ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్ (ఏటీఎం)లకు గండి కొడుతోంది. ఒకపక్క బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు చెలామణీ అంతకంతకూ ఎగబాకుతూ ఆల్‌టైమ్ గరిష్టాల్లో కొనసాగుతోంది. మరోపక్క ఏటీఎంలు మాత్రం తగ్గుముఖం పడుతున్నాయి. బ్యాంకులు కొత్తగా తెరుస్తున్న ఏటీఎంల కంటే మూసేస్తున్నవే ఎక్కువ కావడం విశేషం! కొత్తిమీర కట్ట నుంచి బైకులో పెట్రోలు దాకా దేనికైనా డిజిటల్ చెల్లింపులే నడుస్తున్నాయిప్పుడు! మన దైనందిన ఆర్థిక లావాదేవీల్లో యూపీఐ పేమెంట్స్ అంతలా పెనవేసుకుపోయాయి మరి. దీంతో ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రాలు కూడా తగ్గుతున్నాయి. ఇదిలా ఉంటే, ఒకప్పుడు మెయిన్ రోడ్లపైనే కాకుండా సందుల్లో కూడా ఎడాపెడా ఏటీఎంలను తెరిచిన బ్యాంకులు.. ఇప్పుడు చడీచప్పుడు లేకుండా వాటికి తాళాలేస్తున్నాయి. ఆర్‌బీఐ నిబంధనల మేరకు ఏటీఎం ఉచిత లావాదేవీలపై పరిమితులు విధించడం, ఏటీఎం ఇంటర్-ఆపరబిలిటీ, వేరే బ్యాంకుల కస్టమర్లు ఏటీఎంలను ఉపయోగించుకునేటప్పుడు విధించే ఇంటర్‌చేంజ్ ఫీజు పెరుగుదల పెద్దగా లేకపోవడంతో బ్యాంకులు ఏటీఎంల నిర్వహణ బిజినెస్ పట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కొత్త ఏటీఎంల ఏర్పాటుకు ముఖం చాటేస్తున్నాయి. బ్యాంకింగ్ రంగంలో దేశవ్యాప్తంగా 2023 డిసెంబర్ నాటికి 2,19,882 ఏటీఎంలు ఉండగా, 2024 డిసెంబర్ నాటికి వీటి సంఖ్య 2,14,398కి తగ్గిపోయింది. అంటే దాదాపు ఏడాది వ్యవధిలో 5,484 ఏటీఎంలను ఎత్తేశాయన్నమాట! ముఖ్యంగా ఆఫ్‌సైట్ (బ్యాంకు బ్రాంచ్‌లలో కాకుండా ఇతర లొకేషన్లలో ఉన్నవి) ఏటీఎంల విషయంలో ఈ కోత భారీగా ఉంది. 2022 సెప్టెంబర్లో గరిష్టంగా 97,072 ఆఫ్‌సైట్ ఏటీఎంలు ఉండగా.. 2024 డిసెంబర్ నాటికి ఇవి 85,913కి తగ్గిపోవడం గమనార్హం.

డిజిటల్ రయ్...

బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు చెలామణీ ప్రస్తుతం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిలో రూ.34.7 లక్షల కోట్లకు పైగానే ఉంది. పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) నుంచి చూస్తే రెట్టింపైంది. మన స్థూల దేశీయోత్పత్తి



(జీడీపీ)లో ఇది 12 శాతం కింద లెక్క. ఇంతలా నగదు వ్యవస్థలో ఉన్నప్పటికీ, ఏటీఎంల సంఖ్య పెరక్కపోగా.. అంతకంతకూ తగ్గుతుండటం విశేషం. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం ప్రస్తుతం దేశంలో ప్రతి లక్ష మంది జనాభాకు 15 ఏటీఎంలు మాత్రమే ఉన్నాయి. కాగా, 2024 పూర్తి ఏడాదికి చూస్తే, 17,200 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. 2023తో పోలిస్తే (11,760 కోట్లు) 46 శాతం దూసుకెళ్లాయి. మరోపక్క, ఆర్‌బీఐ అనుమతితో ఈ నెల 1 నుంచి ఏటీఎం చార్జీలను బ్యాంకులు పెంచేశాయి. దీంతో ఉచిత లావాదేవీల పరిమితి దాటితే, ప్రతి లావాదేవీకి ఇప్పు డున్న రూ.21 చార్జీ రూ.23కు పెరిగింది. నెలకు సొంత బ్యాంకుల ఏటీఎంలలో 5, ఇతర బ్యాంకుల ఏటీఎంల విషయాని కొస్తే మెట్రోల్లో అయితే 3, నాన్ మెట్రోల్లో 5 లావాదేవీలు ఉచితం. క్యాష్ విత్‌డ్రాతో పాటు బ్యాలెన్స్ ఎంక్వయిరీ వంటివన్నీ లావాదేవీగానే పరిగణిస్తున్నారు.

ఎనీటైమ్ సమస్యలు...!

కొన్ని బ్యాంకులు బ్రాంచ్‌ల వద్ద ఏటీఎంలను బాగానే నిర్వహిస్తున్నప్పటికీ,ఆఫ్‌సైట్‌ఏటీఎంల విషయంలో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పుడు చూసినా సాంకేతిక సమస్యలు, లేదంటే క్యాష్ లేకపోవడం వంటివి కస్టమర్లకు నిత్యకృత్యంగా మారుతున్నాయి. దీంతో అత్యవసరంగా క్యాష్ విత్‌డ్రా చేసుకోవాలంటే రెండు మూడు ఏటీఎంలకు తిరగాల్సి వస్తోందనేది అధిక శాతం మంది ఖాతాదారుల ఫిర్యాదు. 'దేశంలో ప్రస్తుత ఏటీఎంల ట్రెండ్‌ను పరిశీలిస్తే, బ్యాంకింగ్ రంగంలో టెక్నాలజీ, ముఖ్యంగా డిజిటల్ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోపక్క, బ్యాంకింగ్ సేవలు తక్కువగా ఉన్న మారుమూల ప్రాంతాలపై బ్యాంకులు దృష్టి పెట్టడం కూడా మొత్తంమీద ఏటీఎంలు తగ్గుముఖం పట్టడానికి కారణం' అని ఆన్‌లైన్ పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ ఏజీఎస్ ట్రాన్సాక్ట్ టెక్నాలజీస్ చైర్మన్ రవి బి. గోయల్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాల నేపథ్యంలో నెట్‌వర్క్ స్థిరీకరణ జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

34.7 లక్షల కోట్లు: బ్యాంకింగ్ వ్యవస్థలో చెలామణీలో ఉన్న నగదు (జీడీపీలో ఇది 12 శాతం). 2,14,398: 2024 డిసెంబర్ నాటికి దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల మొత్తం ఏటీఎంల సంఖ్య (స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్ బ్యాంకులు సహా). ఇందులో 1,28,485 ఆన్‌సైట్, 85,913 ఆఫ్‌సైట్ ఏటీఎంలు ఉన్నాయి. 36,000: దేశంలో వైట్ లేబుల్ ఏటీఎంల సంఖ్య దాదాపుగా. ప్రస్తుతం ఈపీఎస్, ఇండియా1 పేమెంట్స్, హిటాచి పేమెంట్ సర్వీసెస్, టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్ సొల్యూషన్స్, వక్రంగీ.. ఈ ఐదు ప్రైవేటు కంపెనీలు వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లుగా ఉన్నాయి. 17,200 కోట్లు : 2024లో యూపీఐ లావాదేవీల సంఖ్య (రోజువారీగా సగటు విలువ రూ. 74,990 కోట్లు)

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సంపాదకీయం

# ముక్కలు కానున్న పాకిస్థాన్!

## (విశ్లేషణ)

భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో బెంబేలెత్తిపోతున్న పాకిస్తాన్‌కు నైరుతి ప్రాంతంలో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) నుంచి కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. గత కొన్నేళ్లుగా స్వయంపాలన కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు అదను చూసి మరీ పాక్ సైన్యంపై దాడులను ఉధృతం చేస్తున్నారు. తాడోపేడో తేల్చుకోవడానికి ఇదే తగిన సమయమని భావించినవారు మరో అడుగు ముందుకువేసి తమ ప్రాంతాన్ని బలూచిస్థాన్ రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నారు. పోరాటయోధుడు మిర్ యార్ బలూచ్ నేతృత్వంలో బలూచిస్థాన్ నేతలు ఈ నెల 9న పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. అంతేకాకుండా పాక్‌పై భారత్ చేస్తున్న దాడులకు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పాటుగా ఆ పోరాటానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. మరో వైపు బలూచిస్థాన్ రిపబ్లిక్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని, తమ దేశాల్లో బలూచిస్థాన్ దౌత్య కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని ఐక్యరాజ్యసమితితో పాటుగా అన్ని ప్రపంచ దేశాలకు వారు విజ్ఞప్తి చేశారు కూడా. చూడడానికి ఇది ఓ మామూలు ప్రకటనగా కనిపిస్తున్నప్పటికీ దీని ప్రభావం పాకిస్తాన్ సుస్థిరతపైనా, అలాగే దక్షిణాసియా భౌగోళిక పరిస్థితులపైనా తీవ్ర ప్రభావం చూపించనుంది. ఎందుకంటే భౌగోళికంగా పాకిస్తాన్‌లో అతిపెద్ద ప్రావియన్స్ అయిన బలూచిస్థాన్ గత కొన్ని దశాబ్దాలుగా అశాంతికి నిలయంగా కొనసాగుతోంది. పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వం తమ వనరులను దోచుకుంటూ తమ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, ఇక్కడి ప్రజలను నిరుపేదలుగా మారుస్తోందని స్థానికులు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అందుకే తమకు స్వయం పాలనాధికారం కావాలంటూ అక్కడి వారు పోరాటం చేస్తున్నారు. అంతేకాదు ఆ ప్రాంతంలో బలవంతపు కిడ్నాప్‌లు, చట్ట వ్యతిరేక హత్యలు లాంటివి ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో పెచ్చుమీరిపోయాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాల నివేదికలు చెబుతున్నాయి. వీటన్నిటినీ భరించలేని తిరుగుబాటుదారులు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) పేరిట గత కొంత కాలంగా పాకిస్తాన్ సైన్యమే లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా పెద్ద సంఖ్యలో పాక్ సైనికులను మట్టుబెడుతూ పాక్ ఫెడరల్ ప్రభుత్వానికి పక్కలో బల్లెంలా తయారయ్యారు. గత మార్చిలో క్వెట్టానుంచి పెషావర్‌కు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న రైలును బిఎల్ఎ తిరుగుబాటుదారులు హైజాక్ చేయడం వారి ఉద్యమంలో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. ప్రయాణికులను విడిపించడానికి పాక్ సైన్యం బ్రహ్మప్రయత్నమే చేయాల్సి వచ్చింది. పాక్ ప్రభుత్వం నిషేధిత ఉగ్రవాద సంస్థగా ముద్రవేసిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్‌లోని బలూచీ గిరిజన జాతుల విమోచన కోసం పోరాడుతోంది. పాకిస్తాన్‌లోని సింధీలు, పంజాబీలు నివసించే ప్రాంతాలు కొంత మేరకు అభివృద్ధి చెందినప్పటికీ వైశాల్యపరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన బలూచీస్థాన్ మాత్రం ఇప్పటికీ అత్యంత వెనుకబడిన ప్రాంతంగానే ఉంది. రాష్ట్రంలో అపారంగాఉన్న అరుదైన ఖనిజాలు, చమురు, సహజ వాయు నిక్షేపాలు లాంటి వాటిని తరలించుకుపోతున్న ఇస్లామాబాద్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదనే అసంతృప్తి స్థానిక ప్రజల్లో చాలా కాలంగా గూడుకట్టుకుని ఉంది. దీంతో ఈ ప్రాంతంలో చాలా కాలంగా తిరుగుబాటు ఉద్యమాలు బలపడ్డాయి. 2007లో బాలాచ్ మర్రి నాయకత్వంలో ఏర్పడిన బలూచీస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇటీవలి కాలంలో బలమైన సంస్థగా ఎదిగింది. ఇటీవలి కాలంలో బిఎల్ఎ 70కి పైగా ప్రధాన దాడులు జరిపినట్లు అంచనా. తాజాగా ఓ వైపు ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు కొనసాగిస్తున్న తరుణంలో పలు తిరుగుబాటు గ్రూపులు మూకుమ్మడిగా పాక్ సైన్యంపై పెద్ద ఎత్తున దాడి చేసి 16 మంది సైనికులను హతమార్చాయి. బలూచిస్థాన్‌లోని ప్రధాన నగరమైన క్వెట్టా ఇప్పుడు తిరుగుబాటుదారుల అధీనంలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బిఎల్ఎ పాకిస్థాన్ నుంచి విడిపోయి కొత్త దేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా ఆ సంస్థ కోరడం భారత ప్రభుత్వానికి కొంత సంకట పరిస్థితిని తెచ్చిపెట్టిందనే చెప్పాలి. ప్రత్యేక బలూచిస్థాన్ ఏర్పాటు డిమాండ్‌ను సమర్థించినట్లయితే దౌత్యపరంగా అది పాక్‌ను మరింతగా బలహీనపరిచినట్లవుతుంది. కానీ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిపోవడానికి కారణమవుతుంది. అందుకే ఈ విషయంలో భారత్ మౌనంగా ఉండడం మంచి వ్యూహమేనని చెప్పాలి. మరో వైపు చైనా వేల కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడుతున్న గ్వాడార్ పోర్టు, చైనాపాక్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) బలూచిస్థాన్ ప్రాంతంలోనే ఉన్నాయి. అయితే స్వతంత్ర బలూచిస్థాన్‌ను ఏర్పాటు చేసుకుంటున్నట్లుగా తిరుగుబాటుదారులు చేసిన ప్రకటనకు ప్రపంచ దేశాల నుంచి ప్రస్తుతానికి ఎలాంటి మద్దతూ లభించకపోయినప్పటికీ తమ ఉద్యమం ఆగిపోదని, మరింత బలపడుతుందనే సందేశాన్ని మాత్రం అది ఇచ్చింది. ఒకవేళ భారతదేశం డిమాండ్ చేస్తున్నట్లుగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి అప్పగించడంతోపాటుగా అటు బలూచిస్థాన్‌ను కూడా కోల్పోవలసి వచ్చినట్లయితే పాక్ ముక్కలయినట్లేనని చెప్పాలి. తమ హక్కులకోసం బలూచీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదే అయినప్పటికీ వారు ఎంచుకున్న మార్గం అంత సులువైనది, ఇప్పటికిప్పుడు నెరవేరేది మాత్రం కాదనేది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం. ఒకవేళ తిరుగుబాటుదారులు తమ పోరాటంలో విజయం సాధించడమే జరిగితే దక్షిణాసియా భౌగోళిక స్వరూపమే మారిపోవడం ఖాయం.

# పాక్ బండారం బయటపెట్టేందుకు కేంద్రం ప్లాన్.. ప్రతినిధుల బృందంలో అసద్, శశిథరూర్‌కు చోటు!




భారత్- పాక్ ఉద్రిక్తతల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సమర్థంగా వ్యవహరించారంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యులు శశిథరూర్ ప్రశంసించారు. ఉగ్రవాదం విషయంలో దాయాది దేశానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. సొంత పార్టీలోనే శశిథరూర్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తమైంది. శశిథరూర్ లక్ష్మణ రేఖ దాటారని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. గత కొన్నేళ్లుగా శశిథరూర్‌కు, కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి మధ్య దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేరళ కాంగ్రెస్ నేతలు సమర్థించారు. యూరప్, మధ్యప్రాచ్యంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదానికి పాకిస్తాన్ కొనసాగుతున్న మద్దతును బహిర్గతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో పార్టీ సీనియర్ నాయకుడు శశి థరూర్ భాగం కానున్నారనే వార్తలను కేరళ కాంగ్రెస్ శుక్రవారం స్వాగతించింది. ఈ పరిణామాలపై స్పందిస్తూ, కేరళ కాంగ్రెస్ %శ% లో పోస్ట్ చేసింది. దేశానికి ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ ప్రతినిధి అవసరమని పేర్కొంది. "ప్రధానమంత్రి మోదీ, ఆయన విదేశాంగ మంత్రి అంతర్జాతీయంగా విశ్వసనీయతను కోల్పోయిన సమయంలో, దేశానికి గౌరవం ఇచ్చే స్వరం అవసరం. అందుకే బీజేపీలోని ప్రతిభ శూన్యతను గుర్తించి, దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి కాంగ్రెస్ నాయకుడిని ఎంచుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము" అని పోస్ట్ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత , ఉగ్రవాదంలో పాకిస్తాన్ పాత్రను ఎత్తిచూపడానికి ప్రభుత్వం ఒక ప్రధాన దౌత్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ప్రపంచ దేశాలకు దుష్ట పాకిస్థాన్ ద్వంద నీతి ఎండ కట్టేందుకు భారత్ ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా భారత్ తరుపున ప్రతినిధుల బృందాన్ని అయా దేశాలకు పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రణాళికలో భాగంగా దాదాపు 40 మంది ఎంపీలు పాల్గొంటారు. వారిని ఏడు ప్రాంతీయ గ్రూపులుగా విభజించనున్నారు. ప్రతి గ్రూపులో 7%-%8 మంది సభ్యులు ఉంటారు. మే 22%-%23 తేదీల నుండి ప్రారంభమయ్యే 10 రోజుల వ్యవధిలో నాలుగు నుండి ఐదు దేశాలను సందర్శిస్తారని భావిస్తున్నారు. ఒక భారత విదేశాంగ వ్యవహారాల శాఖ అధికారి కూడా ప్రతినిధులతో కలిసి ప్రయాణించనున్నారు. ఈ బృందంలో కాంగ్రెస్ ఎంపీలు శశి థరూర్, మనీష్ తివారీ, సల్మాన్ ఖుర్షీద్, అమర్ సింగ్‌లను సంప్రదించామని, వారు పాల్గొంటారని పిటిఐ పేర్కొంది. ప్రతినిధి బృందంలోని ఇతర సభ్యులలో బీజేపీ, టీఎంసీ, డీఎంకే, ఎన్‌సీపీ (ఎస్పీ), జేడీయూ, బీజేడీ, సీపీఐ (ఎం), ఏఐఎంఐఎం నాయకులు కూడా ఉన్నారు. బీజేపీ నుంచి అనురాగ్ ఠాకూర్, అపరాజిత సారంగి చేరాలని భావిస్తున్నారు. సుదీప్ బంద్యోపాధ్యాయ (టీఎంసీ), సంజయ్ ఝా (జేడీయూ), సస్మిత్ పాత్ర (బిజెడి), సుప్రియా సూలే (ఎన్‌సిపి-ఎస్‌పి), కనిమొళి (డిఎంకె), జాన్ బ్రిట్టాస్ (సిపిఐ-ఎం), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం) వంటి ఇతర ఎంపీలను పరిశీలిస్తున్నారు. సంప్రదించిన పార్టీలలో ఒకదానికి చెందిన ఒక నాయకుడు పిటిఐకి మాట్లాడుతూ, మే 22 నాటికి విదేశీ మిషన్‌కు సిద్ధంగా ఉండాలని వారికి సూచించినట్లు సమాచారం. ప్రయాణ ప్రణాళికలతో సహా తుది వివరాలను %వీజూా% త్వరలో పంచుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పార్టీ నాయకత్వంతో ఈ ప్రణాళిక గురించి చర్చించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ పిటిఐతో చెప్పారు. పాకిస్తాన్‌పై వచ్చిన ఆరోపణలకు మద్దతుగా విదేశాంగ మంత్రిత్వ శాఖ, హోం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో సమన్వయంతో ప్రస్తుతం వాస్తవ పత్రాలు, కేసు ఆధారాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు. విదేశాలకు 7 ఆల్ పార్టీ ఎంపీల బృందాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మే 22, 23 తేదీల్లో ప్రపంచ దేశాలకు వేర్వేరు బృందాలు వెళ్లనున్నాయి. ఇదులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో బృందం అమెరికాకు వెళ్లనుంది. అలాగే తూర్పు ఐరోపా దేశాలకు బైజయంత్ పాండా నేతృత్వంలోని బృందం పర్యటించనుంది. డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని బృందం రష్యాకు, ఆగ్నేయాసియాకు వెళ్లే బృందానికి సంజయ్ ఝా నేతృత్వం వహించనున్నారు. ఇక, మిడిల్ ఈస్ట్ దేశాలకు రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో బృందాలు వెళ్తాయి. పశ్చిమాసియా దేశాలకు సుప్రియా సూలే నాయకత్వం వహించనున్నారు. ఆఫ్రికన్ దేశాలకు శ్రీకాంత్ షిండే నేతృత్వం వహిస్తారని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పాక్ ఉగ్రవాదం, దుశ్చర్యలను ఎండగట్టనున్నాయి భారత్ బృందాలు.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం.. సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!





మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! NRIలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న %ఎ%-1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, NRI లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే NRI లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, %ఖూ% వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. ఇది %చీ=×%లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది %ఎ-1దీ% లేదా %ూ%-1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.

# భారత్-పాక్ వివాదంలో దూరాలని చూస్తున్న ట్రంప్‌నకు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్!





మొన్నటిదాకా భారత్-పాక్ గొడవతో తమకేమీ సంబంధం లేదన్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, కాల్పుల విరమణ కాగానే, మాటమార్చారు. ఇదంతా తనవల్లే అంటున్నారు. ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించినా, ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. క్రెడిట్ కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇటీవల సౌదీలోని రియాద్‌లో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లోనూ ట్రంప్ ఇలాగే మాట్లాడారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ట్రంప్ ప్రతిచోటా దాని క్రెడిట్ తీసుకుంటున్నారు. తన సౌదీ పర్యటన సమయంలో తన ప్రసంగంలో తనను తాను ప్రశంసించుకున్నాడు. భారత్-పాకిస్తాన్ శాంతికి ఘనతను తీసుకున్నాడు. అంతే కాదు, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని కూడా ట్రంప్ అన్నారు. ఆ తరువాత అతనికి భారత ప్రభుత్వం నుండి తగిన సమాధానం వచ్చింది. అయితే తాజాగా ట్రంప్ తీరుపై అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రుడు ఇజ్రాయెల్ తిరస్కరిస్తోంది. ట్రంప్ శాంతికర్తగా ఉండటానికి ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, హౌతీలు-సిరియా, భారత్-పాకిస్తాన్‌లో శాంతి కోసం అనేక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తీసుకురావడానికి ఆయన హమాస్‌తో ప్రత్యక్ష చర్చలు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీరుపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా నిరంతర ప్రయత్నాల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని ఆపడానికి "ఎటువంటి మార్గం" లేదని అన్నారు. బందీలను విడుదల చేయడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, హమాస్ అంతమయ్యే వరకు తన ప్రచారం కొనసాగుతుందని ఆయన అన్నారు.ట్రంప్ మధ్యప్రాచ్యానికి వచ్చిన రోజున గాజాలోని రెండు ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందులో కనీసం ఎనిమిది మంది మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు. నెతన్యాహు వ్యాఖ్యలు కాల్పుల విరమణ చర్చలను క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హమాస్ చేసిన సంజ్ఞ ద్వారా ఈ చర్చలు పునరుద్ధరించారు. హమాస్ అమెరికన్ బందీలను విడుదల చేసినప్పుడు మాత్రమే ముందడుగు పడనుంది. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలో ఉన్నారు. తన పేరుకు మరో కాల్పుల విరమణను క్రెడిట్ తీసుకోవాలని ఆశిస్తున్నారు. అదే సమయంలో, నెతన్యాహు వైఖరి ఆయనకు, ట్రంప్ కు మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలను చూస్తుంటే, అమెరికా-ఇజ్రాయెల్‌కు ఈ విధంగా సహాయం చేస్తూనే ఉంటుందా లేదా దానిలో కోత విధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.



## గ్యాడ్జెట్స్?:

## ఫుట్ మసాజర్.. దీంతో కండరాలు.. మెడ నొప్పులు ఇట్టే తగ్గుతాయి..




రెగ్యులర్?గా వాకింగ్? చేసేవాళ్లకు అప్పుడప్పుడు పాదాల్లో నొప్పి వస్తుంటుంది. అలాంటప్పుడు దీనిపై కాసేపు నిలబడితే చాలు.. నిమిషాల్లో ఉపశమనం కలుగుతుంది. మిక్సెన్? అనే కంపెనీ ఈ ఆటోమెటిక్? ఎలక్ట్రిక్ ఫుట్ మసాజర్?ని మార్కెట్?లోకి తీసుకొచ్చింది. ఇది వైబ్రేట్‌అవుతూ పాదాలకు వేడిని ఇస్తుంది. దానివల్ల నొప్పి తగ్గడంతోపాటు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. వైబ్రేషన్? లెవల్?ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. పాదాలు చిన్నగా ఉన్నా, పెద్దగా ఉన్నా సౌకర్యవంతంగానే ఉంటుంది. ఈ మసాజర్?లో ఈఎంఎస్? టెక్నాలజీ వాడారు. అది కండరాల నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఇది పోర్టబుల్? సైజులో ఉండడమే కాకుండా ఫోల్డబుల్? డిజైన్?తో వస్తుంది. మడతపెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ధర : రూ. 1,999

### మెడ నొప్పికి..

ఈ మధ్య కాలంలో డెస్క్ జాబ్? చేసే చాలామంది నడుము, వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. గంటల తరబడి ఆఫీసుల్లో కూర్చోవడం వల్ల మెడ నొప్పి కూడా కామన్? అయిపోయింది. అలాంటి వాళ్లు ఈ మసాజర్?ని వాడితే నొప్పి నుంచి కాస్త ఉపశమనం పొందొచ్చు. ఫ్లిక్సీపై అనే కంపెనీ ఈ మసాజర్?ని తీసుకొచ్చింది. దీంతో నడుము, భుజాలు, మెడ భాగంలో మసాజ్? చేసుకోవచ్చు. దీనికి ఆరు మసాజ్ హెడ్స్? ఉంటాయి.

మసాజ్? చేసుకునే పార్ట్‌ని బట్టి మోడ్స్? మార్చుకోవాలి. మెడ నొప్పిని తగ్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫెషనల్ మసాజర్ ఇది. ఇందులో హీట్ ఫంక్షన్ కూడా ఉంది. రెండు హీట్ కంప్రెస్ సెట్టింగ్స్? ఉన్నాయి. దీన్ని ఆన్? చేసిన 10 నిమిషాల్లో మసాజ్? పూర్తి చేసి ఆటోమెటిక్?గా ఆఫ్? అవుతుంది. ఇది రీచార్జబుల్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేస్తుంది. కాబట్టి ఉపయోగించిన ప్రతిసారి కరెంట్‌కి ప్లగ్ చేయాల్సిన అవసరం లేదు. ఒకే చార్జ్‌పై 70-80 నిమిషాల వరకు మసాజ్ చేస్తుంది. ధర : రూ. 1,499



## చిట్టి పొట్టి స్వీట్స్.. పిల్లలైనా.. పెద్దలైనా సరదాగా హ్యాపీగా తినేవి ఇవే..

సమ్మర్? హాలిడేస్? కొనసాగు తున్నాయి. అమ్మా.. ఏదన్నా తింటానికి పెట్టు.. అంటూ పిల్లలు మారాం చేస్తుంటారు. కొందరైతే బయట పదార్థాలు తీసుకొచ్చి పెడతారు. అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని తెలిసినా .. పిల్లల గోల భరించలేక బయట దొరికే చిరుతిండ్లు తప్పడం లేదు. అలా కాకుండా ఇంట్లోనే వెరైటీగా చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను తయారు చేసుకోవచ్చు. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం .. . ఎంత వద్దన్నా... చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను పిల్లలు తినకమానరు. మరి అలాంటప్పుడు, బయట మార్కెట్లో దొరికే వాటికన్నా, ఇంట్లో తయారు చేసినవి మేలు కదా. అలా ఇంట్లోనే తయారు చేస్తే పిల్లలకే కాదు... తల్లులకు కూడా థ్రిల్? గా ఉంటుంది. చేయాలని ఉన్నా... ఎలా చేయాలో తెలియకే చాలామంది ఆగిపోతారు. అలాంటివాళ్ల కోసమే ఈ రెసిపీలు. మరికెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.



### చాకొలెట్? తయారీకి కావాల్సినవి

కొకొవా పొడి : రెండు కప్పులు
మైదా పిండి : పావుటీ స్పూన్
బట్టర్ (వెన్న) : ముప్పావు కప్పు
నీళ్లు : ఒక కప్పు
పాలు : ముప్పావు కప్పు
చక్కెర పొడి: పావు కప్పు

తయారీ విధానం: కొకొవా పొడిని బట్టర్ తో కలిపి మిక్సీలో గ్రైండ్ చేయాలి స్టవ్ వెలిగించి పెద్ద గిన్నెలో నీళ్లు వేడి చేయాలి. అందులో మరో చిన్నగిన్నె పెట్టి కొకోవా మిశ్రమాన్ని వేయాలి. రెండు, మూడు నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. అందులో గోరువెచ్చని పాలు, చక్కెర పొడి, పిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చాకొలెట్ మౌల్డ్స్? లేదా ఫ్రిజ్ ఐస్? ట్రేలో వేయాలి. రెండు గంటల తర్వాత చాకొలెట్లను బయటికి తీసి, పిల్లలకు ఇవ్వండి సంతోషంగా తింటారు.

### గమ్మీ క్యాండీ తయారీకి కావాల్సినవి

జిలటిన్? షీట్స్? (మార్కెట్లో దొరుకుతాయి): ఆరు
నీళ్లు : అర కప్పు
చక్కెర : అర కప్పు
తా జా నిమ్మరసం : ఒక టేబుల్ స్పూన్
పండ్ల రసం (ఇష్టాన్ని బట్టి పండును ఎంచుకోవచ్చు): అరకప్పు

తయారీ విధానం: జెలటిన్ షీట్లను ఐదు నిమిషాల పాటు చల్లటి నీళ్లలో నానబెట్టాలి మరోవైపు స్టవ్ వెలిగించి పాన్ పెట్టాలి. అందులో మీకు నచ్చిన పండ్ల రసం... నీళ్లు, నిమ్మరసం వేసి కలపాలి. చక్కెర కూడా వేసి మరిగించాలి. మంటను తగ్గించి, చల్లటి నీళ్లల్లోంచి.. జిలటిన్ షీట్లను తీసి అందులో వేయాలి. రెండు నిమిషాల తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. మిశ్రమాన్ని ఏదైనా గిన్నెలోకి తీసుకుని ఐదారు గంటల పాటు ఫ్రిజ్ లో పెట్టాలి. ఆ పెద్దసైజు క్యాండీని నచ్చిన ఆకారం, సైజులో కట్? చేసుకోవాలి. కావాలనుకుంటే వాటిపై పల్చగా నూనె రాసి చక్కెర పొడి దొర్లించవచ్చు.



### టూటీ ఫ్రూటీ తయారీకి కావాల్సినవి

పచ్చి బొప్పాయి: అర కిలో
నీళ్లు :ఏడు కప్పులు
చక్కెర: రెండు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ : ఒక టీ స్పూన్
ఫుడ్ కలర్ (ఎరుపు, ఆరు పచ్చ, పసుపు రంగు): ఒక్కోటి నాలుగు చుక్కలు

తయారీ తయారీ విధానం: పచ్చి బొప్పాయి తొక్క తీసి ముక్కలుగా తరుగాలి. తరిగిన ముక్కల్ని నాలుగు కప్పుల నీళ్లలో అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. బొప్పాయి ముక్కలు మెత్తగా కాకుండా కొద్దిగా ఉడికితే చాలు ... స్టవ్ వెలిగించి పాన్? పెట్టి మిగిలిన మూడు కప్పుల నీళ్లు పోయాలి. అందులో చక్కెర వేసి కలపాలి. లేత పాకం అయ్యేవరకు... అంటే దాదాపు పదిహేను నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత దాంట్లో వెనిల్లా ఎసెన్స్, సగం ఉడికిన బొప్పాయి ముక్కలు వేయాలి. కొద్ది సేప య్యాక ముక్కలను మూడు విడివిడి గిన్నెలో తీసుకొని, ఒక్కోదాంట్లో ఒక్కో ఫుడ్ కలర్ వేయాలి. వాటిని పన్నెండు గంటలు అరబెట్టాలి. పిల్లలు, పెద్దలు.. ఎంతగానో ఇష్టపడే టూటీ ఫ్రేట్? రెడీ...

### లాలీపాప్? తయారీకి కావాల్సినవి

చక్కెర :ఒక కప్పు
కార్న్ సిరప్? (మార్కెట్లో దొరుకుతుంది) -:అర కప్పు,
నీళ్లు :పావు కప్పు
వెనిల్లా వెసిన్స్ : ఒకటీ స్పూన్
ఫుడ్ కలర్ (నచ్చినది) : తగినంత
పుల్లలు: సరిపడ

తయారీ విధానం: ఒక గిన్నెలో చక్కెర, కార్న్ సిరప్? నీళ్లు పోసి కలపాలి. స్టవ్ వెలిగించి ఆ గిన్నెను సన్నని మంటపై పెట్టాలి. మిశ్రమం చిక్కగయ్యే వరకు కలుపుతూనే ఉండాలి. అది మరుగుతున్నప్పుడు వెనిల్లా ఎసెన్స్, ఫుడ్ కలర్ వేసి బాగా కలిపి దింపేయాలి. ఆ మిశ్రమాన్ని లాలీపాప్ మౌల్డ్స్?, లేదా కాటన్ క్లాత్ మీద వేసి, పుల్లను మధ్యలో పెట్టి కొద్దిసేపు ఫ్రిజ్? లో పెట్టాలి. నోరూరించే రంగురంగుల లాలీపాప్ ను ఎవరైనా ఇష్టపడతారు.

## గెలాక్సీ ఎస్-25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించిన సామ్‌సంగ్




భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు తమ విభాగాన్ని -నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించింది. శైలి మరియు బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది, ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది, సౌకర్యవంతంగా పోర్టబుల్ పరికరంలో సృజనాత్మకత యొక్క కొత్త రంగాన్ని ఆవిష్కరిస్తుంది.

అసాధారణమైన రీతిలో సొగసైన మరియు బలమైన డిజైన్

సన్నని 5.8ఎంఎం చాసిస్‌తో, స్మార్ట్‌ఫోన్ డిజైన్‌లోని దాదాపు ప్రతి అంశాన్ని పునరావిష్కరించే ఇంజనీరింగ్ యొక్క అద్భుతమైన ప్రదర్శన , గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ . దీని మెరుగైన ఫ్రేమ్ బ్రిడ్జెస్ కేవలం 163 గ్రాముల వద్ద రూపుదిద్దుకోవటంతో పాటుగా పనిచేస్తాయి, గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఏకీకృత డిజైన్‌కు అనుగుణంగా ఉంటూనే సన్నటి స్మార్ట్‌ఫోన్‌లను తదుపరి స్థాయికి తీసుకువెళతాయి. దాని స్ట్రీమ్‌లైన్డ్ సిల్హౌట్, అసాధారణమైన స్థిరత్వం వస్తుంది. మెరుగ్గా వంగిన అంచులు మరియు దృఢమైన టైటానియం ఫ్రేమ్ రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత రక్షణను అందిస్తాయి. ఇంజనీరింగ్ స్థిరత్వంను అందించే కొత్త గ్లాస్ సిరామిక్ ఆఫరింగ్ అయిన తాజా కార్నింగ్_ గొరిల్లా_ గ్లాస్ సిరామిక్ 2, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో ముందు డిస్‌ప్లే కోసం ఉపయోగించబడుతుంది.

### పాకెట్ చేయగల 200ఎంపి కెమెరాతో శక్తివంతమైన సృజనాత్మకత

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క సన్నటి మరియు తేలికపాటి డిజైన్ వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా చిరస్మరణీయ క్షణాలను ఒడిసిపట్టటానికి మరియు తమ సృజనాత్మకతను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. 200ఎంపి వైడ్ లెన్స్ గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఐకానిక్ కెమెరా అనుభవాన్ని మెరుగు పరుస్తుంది, నైటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. దాని అల్ట్రా-హై రిజల్యూషన్ దీనికి తోడ్పడుతుంది, వినియోగదారులు పెద్ద పిక్సెల్ పరిమాణంతో స్పష్టమైన షాట్‌లను తీయగలుగుతూనే చక్కటి ఫోటోలను పొందుతారు. తక్కువ-కాంతి వాతావరణంలో 40% కంటే ఎక్కువ మెరుగైన ప్రకాశంతో చిత్రాలను ఇది సంగ్రహిస్తుంది. 12ఎంపి అల్ట్రా-వైడ్ సెన్సార్ ఆటోఫోకస్‌ను కలిగి ఉంది, ఇది మరింత సృజనాత్మక సౌలభ్యం కోసం స్ఫుటమైన, వివరణాత్మక మాక్రో ఫోటోగ్రఫీకి శక్తినిస్తుంది. దుస్తులు లేదా మొక్కల కోసం పదునైన



వివరాలను నిర్ధారించడం మరియు పోర్ట్రెయిట్‌లలో సహజమైన, నిజమైన స్కిన్ టోన్ వంటి ప్రో-గ్రేడ్ మెరుగుదలలతో గెలాక్సీ ఎస్ 25 కోసం మెరుగుపరచబడిన అదే ప్రోవిజువల్ ఇంజిన్ నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రయోజనం పొందుతుంది. ఆడియో ఎరేజర్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ వంటి అభిమానుల-ఇష్టమైన వాటితో సహా గెలాక్సీ ఏఐ -ఆధారిత ఎడిటింగ్ ఫీచర్‌లు అన్నీ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ నుండి తీసుకురాబడ్డాయి.

### అల్ట్రా-స్లిమ్ స్మార్ట్ ఫోన్ లో గరిష్ట పనితీరు నైపుణ్యంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ అనేది గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో ప్రారంభించి ప్రీమియం పనితీరును అందించడానికి నిర్మించబడింది. క్వాల్ కామ్ టెక్నాలజీస్ , ఇంక్. ద్వారా అనుకూలీకరించబడిన, చిప్‌సెట్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క ఆన్-డివైస్ ఏఐ ప్రాసెసింగ్ సామర్థ్యాలకు శక్తినిస్తుంది మరియు రోజంతా విశ్వసనీయంగా వేగవంతమైన పనితీరును అందిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ నిరంతర ఉపయోగంలో కూడా చల్లగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇప్పుడు రి కాన్ఫిగర్ చేయబడిన వాపర్ ఛాంబర్ కలిగి ఉంటుంది, అయితే స్థిరమైన రీతిలో వేడి వెదజల్లడానికి వెడల్పుగా ఉంటుంది. గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రోస్కేలర్‌తో అధునాతనమైన మరియు సమర్థవంతమైన ఏఐ ఇమేజ్ ప్రాసెసింగ్‌ను కలిగి ఉంది, ఇది డిస్ప్లే ఇమేజ్ స్కేలింగ్ నాణ్యతలో 40% మెరుగుదలను అందిస్తుంది, అదే సమయంలో సామ్‌సంగ్ యొక్క అనుకూలీకరించిన మొబైల్ డిజిటల్ నేచురల్ ఇమేజ్ ఇంజిన్ ను కలుపుతుంది.

### గెలాక్సీ ఏఐతో విశ్వసనీయ సహచరుడు

దాదాపు ప్రతి టచ్‌పాయింట్‌లో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మా అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారులు తమ వ్యక్తిగత డేటా ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటుందని మనశ్శాంతితో వ్యక్తిగతీకరించిన, మల్టీమోడల్ ఏఐ సామర్థ్యాలను పొందుతారు.

విస్తృత గెలాక్సీ ఎస్25 సిరీస్‌ను ప్రతిబింబిస్తూ, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ బహుళ యాప్‌లలో సజావుగా పనిచేసే ఏఐ ఏజెంట్‌లను ఏకీకృతం చేస్తుంది, పనులను మరింత సులభంగా పూర్తి చేయడానికి నిజమైన ఏఐ సహచరుడిగా సహాయపడుతుంది. గెలాక్సీ ఏఐ రోజువారీ దినచర్యలతో అను సంధానించడంలో కూడా మెరుగ్గా ఉంటుంది.

నౌ బ్రీఫ్ మరియు నౌ బార్ లో ఎక్కువ సౌలభ్యం కోసం , రోజువారీ ప్రయాణం, భోజనం మరియు మరిన్నింటి సమయంలో సహాయకరమైన రిమైండర్‌ల కోసం మూడవ పక్ష యాప్ ఇంటిగ్రేషన్‌లు ఉన్నాయి. గూగుల్‌తో గెలాక్సీ యొక్క లోతైన అనుసంధానం కారణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ జెమిని యొక్క తాజా పురోగతులను మరింత మంది వినియోగదారులకు తీసుకువస్తుంది. ఉదాహరణకు, జెమిని లైవ్ యొక్క కొత్త కెమెరా , స్క్రీన్ షేరింగ్ సామర్థ్యాలతో, వినియోగదారులు తమ స్క్రీన్‌పై లేదా తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో చూసే వాటిని జెమిని లైవ్‌కు చూపించవచ్చు, అదే సమయంలో లైవ్ సంభాషణలో దానితో సంభాషించవచ్చు.

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో గెలాక్సీ ఏఐ ద్వారా అందించబడే అనుభవాలు కేవలం అనుకూలమైనవి మాత్రమే కాదు, అవి గోప్యతతో రూపొందించబడ్డాయి.

పరికరంలోని ఏఐ ప్రాసెసింగ్ సామ్‌సంగ్ నాక్స్ ద్వారా డేటాను సురక్షితంగా ఉంచుతుందని నిర్ధారిస్తుంది, హైపర్-వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలు గోప్యతను ఎప్పుడూ త్యాగం చేయవని నిర్ధారించుకోవడానికి సామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తుంది.

### ధర, లభ్యత మరియు ప్రీ-ఆర్డర్ ఆఫర్లు

అన్ని ప్రముఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లలో నేటి నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్‌లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్‌గ్రేడ్‌ను అందుకుంటారు. కస్టమర్‌లు పరికరంపై 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ని కూడా పొందవచ్చు. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది - టైటానియం సిల్వర్ మరియు టైటానియం జెట్‌బ్లాక్. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మరియు గెలాక్సీ ఎస్25 సిరీస్ గురించి మరింత సమాచారం కోసం ,దయచేసి Samsung.comని సంద ర్శించండి.

## ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



: శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లు.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల మార్కెట్లో





డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది. అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తో పరిష్కారం చేసుకోవచ్చు. అందువల్ల ఇది మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.



## రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మద్యలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మద్యలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికారమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తూ ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

# నా రక్తం పతనం కోరుకుంటే.. ప్రభాస్ మాత్రం..



మంచు విష్ణు నటిస్తున్న 'కన్నప్ప' సినిమా జూన్ 27 విడుదల కానున్న విషయం తెలిసిందే. మహేశ్వరుడి భక్తుడు కన్నప్ప జీవిత ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా విష్ణు కెరీర్ లోనే బిగ్గెస్ట్ మూవీ. 100 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా క్రేజ్ కు తగ్గట్టుగా సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇక సినిమాకు పాజిటివ్ హైప్ వచ్చేలా ప్రస్తుతం విష్ణు అమెరికాలో ఉంటూ, అభిమానులతో సమావేశాలు, ఇంటర్వ్యూల ద్వారా సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ప్రధానంగా స్టార్ క్యాస్ట్ హైప్ క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నందీశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్ కాస్ట్ కీలక పాత్రల్లో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్‌లో 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, AVA ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమా రూపొందుతోంది.విష్ణు కోసం గతంలో ప్రభాస్‌తో 'దేనికైనా రెడీ' సినిమాలో సర్ ప్రైజ్ ఇచ్చాడు. ఒక ఫోన్ కాల్ సీన్ కోసం డబ్బింగ్ చెప్పాడు. ఇక తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో విష్ణు, ప్రభాస్‌తో తన సన్నిహిత సంబంధం గురించి మరింత ఎమోషనల్ గా వివరణ ఇచ్చారు. విష్ణు మాట్లాడుతూ.. ప్రభాస్‌తో నాకు చాలా మంచి స్నేహ బంధం ఉంది, స్నేహపూర్వకంగా ఆయన్ని తిడతాను కూడా. ప్రభాస్ తను ఎంత పెద్ద స్టారో గుర్తించడు, ఎవరి గురించి పట్టించుకోడు, తన ప్రపంచంలో సంతోషంగా ఉంటాడు. కెరీర్ మొదటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదు" అని విష్ణు అన్నాడు. అలాగే ప్రభాస్ సింప్లిసిటీ గురించి విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ప్రభాస్‌కు నీవు ఎప్పటికీ మారకూడదని చెప్పాను, దానికి ఆయన నవ్వుతూ 'మారడానికి ఏం ఉంది, నేను ఎప్పుడూ ఇలాగే ఉంటాను కదా' అని అన్నాడు. అతనిలా జీవించడం చాలా అరుదు" అని విష్ణు పేర్కొన్నాడు. ప్రభాస్ ఆసియాలోనే అతిపెద్ద స్టార్లలో ఒకడిగా ఎదిగినప్పటికీ, అతని సింప్లిసిటీ అభిమానులను ఆకర్షిస్తుందని విష్ణు చెప్పాడు. తన కుటుంబంలో ఎదురవుతున్న సమస్యల గురించి కూడా విష్ణు భావోద్వేగంగా మాట్లాడాడు. "రక్తం పంచుకొని పుట్టిన వారే నా పతనం కోరుకుంటే.. ప్రభాస్ మాత్రం నేను సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాడు. మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి కలిస్తే, మన స్నేహం ఎప్పటికీ ఉంటుందని, మనం భిన్నమైన జీవన శైలి నుంచి వచ్చామని ఆయన అన్నాడు" అని విష్ణు తన వివరణను వ్యక్తం చేశాడు. ఇక 'కన్నప్ప' సినిమా శివ భక్తుడైన కన్నప్ప కథ ఆధారంగా రూపొందుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ నంది పాత్రలో, అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతిగా కనిపించనున్నారు. మోహన్‌లాల్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

# Cinema

# చార్మీ.. చాలా రోజుల తరువాత ఇలా..



టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కని పించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభి మానుల నుంచి శుభా కాంక్షలు వెల్లు వెత్తు తు న్నాయి. అను కోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటు న్నారు. చార్మీ చివరిసారిగా 2015లో 'మంత్ర 2' సినిమాతో నటిగా కనిపించింది. ఆ తర్వాత నటనకు పూర్తిగా దూరమై, నిర్మాణంపై దృష్టి సారించింది. అయితే, ఆమెకు ఇప్పటికీ నటనకు సంబంధించిన అవకాశాలు వస్తున్నాయని, కానీ ఆమె వాటిని సున్నితంగా తిరస్కరిస్తోందని సమాచారం. నిర్మాతగా ఆమె బిజీ షెడ్యూల్, కొత్త కథలపై ఫోకస్ ఆమెను నటనకు దూరంగా ఉంచుతున్నాయని టాక్. ఈ సందర్భంగా చార్మీ పుట్టినరోజు ఫోటో అభిమా నులకు సర్‌ప్రైజ్‌గా నిలిచింది. ఆమె ఈ ఫోటో లో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో అద్భుతంగా కనిపించింది, ఆమె అందం, స్టైల్ అందరినీ ఆకట్టు కుంది. "చార్మీ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది, మళ్లీ నటించాలని కోరు కుంటున్నాం" అని అభిమానులు కామెంట్స్ చేసు న్నారు. ఈ ఫోటో ఆమె పుట్టినరోజు సంద ర్భంగా అభిమానులకు ఓ చిన్న ట్రీట్‌గా నిలిచింది. చార్మీ నిర్మాతగా తన దృష్టిని కొన సాగిస్తు న్నప్పటికీ, ఆమె నటనకు తిరిగి రావాలని అభిమానులు కోరుకు ంటున్నారు. ఆమె ఎనర్జి టిక్ పర్ఫామెన్స్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ ఇప్పటికీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. ఆమె త్వరలో నటనలోకి రీఎంట్రీ ఇస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక నెక్స్ట్ నిర్మాతగా ఆమె విజయ్ సేతుపతి పూరి కాంబినేషన్ కోసం సిద్ధం అవుతున్నారు.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు ప్రశాంత్ నీల్ బ్యాడ్ న్యూస్!



స్టార్ హీరో పుట్టిన రోజు వస్తోందంటే అభిమానులు చేసే హడావిడి, నిర్మాణ సంస్థలు చేసే హంగామా అంతా ఇంతా కాదు. చేస్తున్న సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ లేదా గ్లింప్స్, టీజర్ లాంటివి విడుదల చేస్తూ అభిమానుల్ని సంతోషపరుస్తుంటారు. సినిమాకు వాళ్లలో ఉన్న హైప్‌ని మరింతగా పెంచి క్రేజ్‌ని తారా స్థాయికి తీసుకెళుతుంటారు. ఇదే తరహాలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా అప్ డేట్స్ కోసం అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఈ నెల 20న భారీ స్థాయిలో జరగనున్నవిషయం తెలిసిందే. ఇదే ఏడాది ఎన్టీఆర్ భారీ పాన్ ఇండియా మూవీ %-%వార్ 2%-%తో బాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. యష్‌రాజ్ ఫిలింస్ పస్పై యూనివర్స్‌లో భాగంగా అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే బారీ అంచనాలు ఏర్పడ్డాయి. హృతిక్ రోషన్, కియారా అద్వానీ కీలక పాత్రల్లో నటిస్తుండగా ఎన్టీఆర్ ఇందులో రా ఏజెంట్‌గా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్టుగా తెలుస్తోంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ లేదా గ్లింప్స్ టీజర్‌లు ఎప్పుడెప్పుడు విడుదలవుతాయా అని అభిమానులు, సినీ లవర్స్ గత కొన్ని రోజులుగా ఆశగా ఎదురు చూస్తున్నారు. వారి ఎదురుచూపులకు తెరదించుతూ - వార్ 2 - టీమ్ ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా టీజర్‌ని రిలీజ్ చేయబోతోంది. ఇప్పటికే హృతిక్ రోషన్ ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్‌పై హింట్ ఇస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్‌ని షేర్ చేయడం, దానికి ఎన్టీఆర్ అంతే చమత్కారంగా రిప్లై ఇవ్వడం తెలిసిందే. శనివారం - వార్ 2 - మేకర్స్ కూడా - ఈ పుట్టిన రోజును %-%వార్ 2 - తో సెలబ్రేట్ చేసుకోండి%-% అంటూ ఎన్టీఆర్ అభిమానులకు క్లారిటీ ఇచ్చేసింది. అయితే ప్రశాంత్ నీల్ మాత్రం ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ చెప్పేశాడు. ఈ మూవీతో పాటు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న %-%డ్రాగన్%-%లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. సెట్‌లోకి ఎన్టీఆర్ కూడా ఎంటరయ్యాడు. అయితే ఎన్టీఆర్ పుట్టిన రోజున ఈ సినిమా నుంచి కూడా సర్ ప్రైజింగ్ అప్ డేట్ వస్తుందని, గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తారని అంతా ఆశపడ్డారు. కానీ ఆ ఆశలపై నీళ్లు చల్లిన ప్రశాంత్ నీల్ టీమ్ తాజాగా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ చెప్పింది. గ్లింప్స్‌ను ఇప్పుడు రిలీజ్ చేయడం లేదని, మరో తేదీకి వాయిదా వేశామని వెల్లడించింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు ఫీలవుతున్నారు. ఆశ పెట్టి ప్రశాంత్ నీల్ ఇలా బాంబ్ పేల్చాడేంటని వాపోతున్నారు.

# పవన్ కెరీర్ లో ఈ గ్యాప్ మచ్చలా మిగలదుగా!



# అనసూయ.. నడముతో వయ్యారాల సెగ



అనసూయ భరద్వాజ్.. ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా తనదైన గ్లామర్ తో సరికొత్తగా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో నాన్ స్టాప్ గా వైరల్ అవుతున్నాయి. పింక్ కలర్, మల్టీ కలర్ లెహంగా-చోళీ ధరించి అనసూయ చేసిన ఈ ఫోటో షూట్ ఫ్యాన్స్‌ని పూర్తిగా ఆకట్టు కుంటోంది. బోల్డ్ అటిట్యూడ్, క్యూట్ ఫేస్ ఎక్స్‌ప్రెషన్స్ అంతా కలసి ఈ ఫోటోలు స్పెషల్ గా నిలు స్తున్నాయి. రంగురంగుల దుస్తులు, పర్ఫెక్ట్ స్టైలింగ్ తో అనసూయ ఈ సారి మరీ అందంగా కనిపిస్తోంది. ఈ ఫోటోల్లో అనసూయ వేసిన మల్టీ కలర్ లెహంగా దుస్తులు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. పైన వేసిన చోళీ పైన చిన్న చిన్న అద్దాలు, కట్టు వేస్తూ డిజైన్ చేసిన పద్ధతి, చీరని ఎగుర వేసిన ఫోటో పాజ్ అంతా చూసేవారికి ఒక కళాత్మక దృశ్యం లా కనిపిస్తోంది. ఈ లుక్‌లో అనసూయ స్టైల్, కాన్ఫిడెన్స్ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ ఫోటోలు చూసి కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. 'అనసూయ గారూ.. మీరు వెన్నెలకంటే అందంగా ఉన్నారు', 'ఒక్క చూపుతో గుండెల్లో తుఫాను' అంటూ ఫ్యాన్స్ రియాక్షన్లు వెల్లువెత్తుతున్నాయి. అనసూయ ఈ మధ్యకాలంలో తన లుక్‌లతో, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో ఎక్కువగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, యాంకరింగ్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు తెచ్చుకుంది. 'జబర్దస్త్' షోతో స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ, ఆ తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' వంటి బిగ్ స్క్రీన్ ప్రాజెక్ట్‌లలో తన నటనతో కితాబు అందుకుంది. పుష్ప సినిమాలోని దాక్షాయణి పాత్ర అయితే ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. తాజాగా అనసూయ వెబ్ సిరీస్‌లలోనూ బిజీ అవుతోంది. అలాగే అనసూయ మరికొన్ని ప్రాజెక్ట్స్‌లో నటిస్తోంది. అలాగే ఒక నటిగా మాత్రమే కాకుండా యాంకర్, మోడల్, వెబ్ సిరీస్ ఆర్టిస్ట్ ఇలా విభిన్న వేదికల్లో తనదైన ముద్ర వేసుకుంటూ వెళ్తోంది.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499